PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
# ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 276 | విజయవాడ, శుక్రవారం 9 మే 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 9 May 2025 | Rs

ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్‌గా రాష్ట్రం
- శ్రీసిటీలో ఎల్‌జి యూనిట్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ

3


సమావేశానికి హాజరైన అఖిలపక్ష నేతలు

# వందమంది ఉగ్రవాదులు హతం

## అఖిలపక్షానికి వివరించిన రాజ్‌నాథ్ సింగ్
## హాజరుకాని ప్రధాని

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'లో వంద మంది ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్షానికి తెలిపారు. పార్లమెంట్ లైబ్రరీ భవన్‌లో గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన 'ఆపరేషన్ సిందూర్' జరిగిన తీరును వివరించారు. పిఒకె, పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. కనీసం వందమంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం ఉందని, మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని చెప్పారు. అయితే ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం భారత్‌కు లేదని, కానీ పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం వెనక్కి తగ్గేదే లేదని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి గైర్హాజరైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, తాజా సమావేశానికి కూడా హాజరు కాలేదు. అయితే, అఖిల పక్ష పార్టీల నేతల నుద్దేశించి ఒక సందేశాన్ని ఆయన పంపారు. ఆ సందేశాన్ని రక్షణమంత్రి చదివి వినిపించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలుస్తాయనిచెప్పారు. ప్రజలకు మంచి సందేశం ఇవ్వడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి ప్రధాని మోడీ హాజరుకాకపోవడం పట్ల నిరాశ చెందానని రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే అన్నారు. ధైర్యసాహసాలు ప్రదర్శించిన జవాన్లకు తాము సెల్యూట్ చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రత అంశాన్ని కూడా రాజకీయ మిగతా 2లో

### పార్లమెంట్ ప్రత్యేక సమావేశం : సిపిఎం డిమాండ్

తాజా పరిణామాల నేపథ్యంలో పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సిపిఎం రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. సిపిఎం తరపున అఖిలపక్షానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కీలకమైన అఖిల పక్ష సమావేశానికి వరుసగా రెండోసారి కూడా ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని కూడా పాల్గొనేలా అఖిల పక్షాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆపరేషన్ ఉద్దేశిత లక్ష్యాలు సాధించామని' ప్రభుత్వం చెబుతున్న విషయాన్ని ప్రస్తావించిన ఆయన గతంలో వున్న అనుభవాలను బట్టి చూసినట్లైతే, ఇలాంటి మిలటరీ చర్యలతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడం సాధ్యమవుతుందా అన్నది సందేహమేనని అన్నారు. ఒకపక్క దౌత్య చర్యలను కొనసాగిస్తూనే మరోపక్క పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోవడానికి అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచాలని ఆయన నొక్కి చెప్పారు. పరిస్థితులు మరింత తీవ్రం కాకుండా చూడాలని సూచించారు. 'సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలి.. ఈ పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్న వారికి అవసరమైన సాయాన్ని అందించాలి. అన్ని వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అన్ని రకాల తప్పుడు సమాచార వ్యాప్తిని తిప్పికొట్టాలి' అని చెప్పారు.

విద్వేషం వ్యాప్తి చెందకుండా అణచివేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి మతం లేదన్నారు. ఉగ్రవాదాన్ని ఖండించడం ద్వారా పహల్గాం, కాశ్మీర్ ప్రజలు యావత్ దేశానికి దారి చూపించారని ఆయన ప్రశంసించారు. ఇబ్బందులు పడుతున్న కాశ్మీర్ ప్రజలకు బాసటగా నిలిచేందుకు సరైన సమయంలో కాశ్మీర్‌కు ప్రభుత్వ నేతృత్వంలో అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆయన డిమాండ్ చేశారు.

పాక్ గగనతలంపై డ్రోన్లతో భారత్ దాడులు


అమృత్‌సర్‌లో ఓ గ్రామంలో పడిన పాకిస్తాన్‌కు చెందిన మిస్సైల్ శకలం

# ఆగని సిందూర్

- పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడిన భారత సైన్యం
- లాహోర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- అంతకుముందు డ్రోన్లు, క్షిపణులతో దాడికి పాక్ యత్నం
- ఎల్‌ఒసి పొడవునా కాల్పులు - 16 మంది పౌరులు మృతి
- దేశవ్యాప్తంగా 24 ఎయిర్‌పోర్టుల మూసివేత

**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ ఆగలేదు. పాకిస్తాన్ గగనతల రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం గురువారం విరుచుకుపడింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లతో భారత సైన్యం దాడులు చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే, లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థపై చేసిన దాడిని మాత్రం భారత సైన్యం ధ్రువీకరించింది. ఆ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు ప్రకటించింది. అంతకుముందు డ్రోన్లు, క్షిపణులతో భారత్‌లోని వివిధ ప్రాంతాల్లో దాడులు చేయడానికి పాకిస్తాన్ ప్రయత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి తదితర ప్రాంతాల్లో సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ క్షిపణుల దాడులకు ప్రయత్నించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడులను భారత సైన్యం సమర్ధవంతంగా తిప్పికొట్టింది. ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యుఎఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్ దాడులను అడ్డుకున్నట్లు సైన్యం ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఉత్తరభారతంలో 24 ఎయిర్‌పోర్టులను మూసివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పలు రైళ్లను కూడా రద్దు చేసింది.మరోవైపు గురువారం ఉదయం నుండి నియంత్రణ రేఖ పొడవునా మోర్టర్లు, భారీ ఫిరంగులతో పాకిస్తాన్ దాడులు చేసింది. పాకిస్తాన్ జరిపిన ఈ దాడుల్లో 16 మంది పౌరులు మరణించారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అఖిలపక్ష సమావేశంలో ఈ విషయం మిగతా 2లో

### జనావాసాలపై పాక్ దాడులు..తిప్పికొట్టిన భారత్
#### కరాచి పోర్టుపై దాడి - పాక్ ఫైటర్ జెట్ల కూల్చివేత- ఢిల్లీలో జనసంచారంపై నిషేధం

ఉరి సెక్టార్‌లో జనావాసాలపై దాడులకు పాకిస్తాన్ ప్రయత్నించింది. రాత్రి 12 గంటల ప్రాంతంలో షెల్లింగ్‌లతో చేసిన ఈ దాడిని సైన్యం తిప్పికొట్టింది. అంతకుముందు జమ్మూ, పఠాన్‌కట్, ఉధమ్‌పూర్, పోఖ్రాన్ సైనిక్ స్థావరాలు లక్ష్యంగా పాకిస్తాన్ దాడులకు దిగింది. ఈ అన్ని పయ్రత్నాలను తిప్పి కొట్టామని, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని భారత సైన్యం ప్రకటించింది.మరోవైపు ఈ దాడులకు ప్రతిగా కరాచి పోర్టుతో పాటు, పాకిస్తాన్‌లోని పలు నగరాలపై భారత్ దాడులు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి డ్రోన్లు, క్షిపణులతో చేసిన దాడిలో కరాచి పోర్టులో 10 కార్గో నౌకలు దెబ్బతిన్నట్లు కొన్ని వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే, రాత్రి 1.30 గంటల వరకు సైన్యం ఈ వార్తలను ధృవీకరించలేదు జమ్మూ కాశ్మీర్‌తో పాటు, రాజస్థాన్, పంజాబ్‌లలో పూర్తిస్థాయి బ్లాక్‌అవుట్‌ను అమలు చేస్తున్నారు. పాకిస్తాన్‌కు చెందిన ఎఫ్16, యుద్ధ విమానంతో పాటు, మరో ఫైటర్‌జెట్‌ను సైన్యం కూల్చివేసినట్లు వార్తలు వస్తున్నాయి. 10 పాకిస్తాన్ క్షిపణులను కూడా భారత్ నేలకూల్చింది. దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో జనసంచారాన్ని ప్రభుత్వం నిషేధించింది.

# నయా ఫాసిస్టు ధోరణులపై ఐక్యంగా ప్రతిఘటన

అభివాదం చేస్తున్న నేతలు

- 'ఫాసిజంపై ప్రజాసైన్యం విజయ స్ఫూర్తి' సభలో ఎంఎ బేబీ
- కార్పొరేట్లకు ఇచ్చిన భూములపై శ్వేతపత్రం : వి. శ్రీనివాసరావు డిమాండ్

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

దేశంలో పెచ్చరిల్లుతున్న నయా ఫాసిస్టు ధోరణులను ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి పిలుపునిచ్చారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో జరిగిన 'ఫాసిజంపై ప్రజాసైన్యం విజయ స్ఫూర్తి'తో బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సభకు ముందు ఆర్‌టిసి సెంట్రల్ బస్టాండ్ సమీపంలోని ఎంఎస్ సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అగ్రభాగాన మార్క్సిస్టు మహనీయుల చిత్రపటాలతో ప్రదర్శన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎంఎ బేబి మాట్లాడుతూ నయా ఫాసిస్టు ధోరణులను ఎదుర్కొనేందుకు విశాల ఐక్యవేదికగా ప్రజలందరినీ కలుపుకుపోవాలని చెప్పారు. 'ఎనభై ఏళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన ఫాసిజాన్ని ప్రాణాలకు సైతం తెగించి ఎర్రసైన్యం ఎదుర్కొంది. అదే స్ఫూర్తితో నయా ఫాసిస్టు ధోరణులపై కూడా పోరాడాలి' అని అన్నారు. ఫాసిజంతో హిట్లర్, ముస్సోలిని వంటి కొంతమంది ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేస్తే సోవియట్ రష్యాలో స్టాలిన్ సారథ్యంలో వారిని ఎదుర్కొని ఫాసిజాన్ని కూకటివేళ్లతో నిర్మూలించారని గుర్తు చేశారు. ఫాసిజంపై ఎర్రజెండా మాత్రమే పోరాడిందని, 2.60 కోట్ల మంది ఎర్రసైనికులు తమ ప్రాణాలను అర్పించి దుష్టపాలనను అంతమొందించారని చెప్పారు. పెహల్గాం ఘటన సందర్భంగా ఒక మతానికి వ్యతిరేకంగా దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టడం సరైనది కాదన్నారు.ఏప్రిల్ 22న పెహల్గాం ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, దీన్ని తాము ఖండిస్తున్నామన్నారు. దేశ సమైక్యత కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడాలంటూ సిపిఎం 24వ మహాసభ చేసిన తీర్మానాన్ని ఆయన ప్రస్తావించారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు మాట్లాడుతూ... పెట్టుబడిదారులు తమ లాభాల కోపం పాసిస్టు శక్తులను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులను, మైనార్టీలను, దళితులను, వికలాంగులను నాశనం చేయడమే ఈ శక్తుల లక్ష్యమని అన్నారు.

రాష్ట్రంలోనూ ఫాసిస్టు శక్తులకు మద్దతిచ్చేలా అధికారకూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, ఫలితంగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. పంటను అన్నదాత అమ్ముకోలేని స్థితికి తీసుకువచ్చారని, కౌలు రైతులకు నష్ట పరిహారం లేదని, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల దాడి నుంచి రక్షణ లేదని, ప్రజారక్షకుడని చెప్పుకుంటున్న పవన్‌కల్యాణ్‌కు ఇవి పట్టవా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కార్పొరేట్లకు ఇచ్చిన భూములు, ఏర్పడిన పరిశ్రమలు, వచ్చిన ఉద్యోగాలు, బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన కార్పొరేట్ సంస్థల వివరాలతో శ్వేతపత్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానాలకు భిన్నంగా సిపిఎం ఒకటే రాజకీయ ప్రత్యామ్నాయమని చెప్పారు. . కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ.. ఉగ్రదాడిలో తమను కాపాడిన ముస్లిములను బాధితులు కొనియాడితే వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా దూషించడం సరైనది కాదన్నారు. కులంతర వివాహం చేసుకుందని తిరుపతి జిల్లాలో ఓ తల్లి తన కూతుర్ని చంపారని, జిల్లా వాసైన సిఎం చంద్రబాబు కనీసం ఖండించకపోవడం దారుణ మన్నారు. జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య, జనార్ధన్, టి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

**ఎంఎ బేబీకి ఘన స్వాగతం**

న్యూఢిల్లీ నుంచి తిరుపతి విమానాశ్రయం చేరుకున్న ఎంఎ బేబీకి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నేతలు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, కెఎస్ఎస్ ప్రసాదరావు, హరినాథ్; ఈశ్వరి తదితరులు స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరువాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే మొదటి సారి.

మహాయోధుల చిత్రాలతో ర్యాలీ

# అమరావతి పేరు చేర్చండి

- విభజన చట్టాన్ని సవరించండి
- కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి
- క్యాబినెట్‌లో తీర్మానం
- ఆపరేషన్ సిందూర్‌కు సంఘీభావం

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

విభజన చట్టంలో రాష్ట్ర రాజధానిగా అమరావతి పేరును చేర్చాలని కేంద్ర ప్రభుత్వాని రాష్ట్ర మంత్రిమండలి కోరింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ మేరకు తీర్మానం చేసింది. రాష్ట్ర విభజనచట్టం (ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్)లో పేర్కొన్న 'విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని' స్థానంలో అమరావతిని చేర్చాలని ఈ తీర్మానంలో కేంద్రాన్ని రాష్ట్ర మంత్రిమండలి కోరింది. ఈ తీర్మాన ప్రతిని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపనుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూర్‌కు మంత్రిమండలి సంఘీభావాన్ని ప్రకటించింది. క్యాబినెట్ నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి మీడియాకు వివరించారు. రాష్ట్రవిభజన అనంతరం పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతోందని, అనంతరం అది తెలంగాణ రాజధానిగాఉంటుందని విభజన చట్టంలో పొందుపరిచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే 'విభజిత ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఉంటుంది' అని మాత్రమే చట్టంలో పేర్కొన్నారని తెలిపారు. నూతన రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చేలా రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్-5, సబ్ సెక్షన్-2లను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మంత్రిమండలి తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించారు.

**కేంద్ర కార్మిక చట్టాల కోసం...**

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక చట్టాలకు అనుగుణంగా ఉండేలా రాష్ట్రంలోని చట్టాలను రూపొందించనున్నట్లు మంత్రి చెప్పారు. దీనిలో భాగంగా రాష్ట్రపతి ఆమోదం కోసం 2019లో రాష్ట్రప్రభుత్వం పంపిన పారిశ్రామిక వివాదాల( ఆంధ్రప్రదేశ్ సవరణ)బిల్లును, కేంద్రహోం మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం పంపిన కార్మిక చట్టాలు (ఆంధ్రప్రదేశ్ నేరాల సమ్మేళనం సవరణ) బిల్లు,ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు-2019లను ఉపసంహరిచుకుం టున్నట్లు తెలిపారు. ఈ మేరకు చేసిన ప్రతిపాదనను కూడా మంత్రి మండలి ఆమోదించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక చట్టాలకు అనుగుణంగా వీటిని రూపొందించి మరలా కేంద్రానికి పంపుతామని తెలిపారు.

సిఆర్‌డిఎ కమిషనర్‌కు రూ.1732.306 కోట్లు విలువగల నాలుగు పనుల కోసం స్వల్పధరలను ఆమోదించినట్లు తెలిపారు. ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో అమరావతి నగర అభివృద్ధి కార్యక్రమం కింద డిబివో మిగతా 2లో

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

## ఎనిమిది మంది మావోయిస్టులు మృతి

**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహదుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, మావోయిస్టు ఎస్‌జెడ్‌సీఎం బండి ప్రకాశ్ ఉన్నట్టు సమాచారం. చంద్రన్నపై రూ.కోటి రివార్డు ఉంది. బీజాపూర్ జిల్లా ఉసూర్ ప్రాంతంలోని లంకపల్లె అడవుల్లో ఎదురు కాల్పుల మోతలతో స్థానిక ప్రజలు బిక్కుబిక్కు మంటూ బతుకుతున్నారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా దళాలు ఇటీవల గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఎన్‌కౌం టర్లు చోటు చేసుకుంటున్నాయి. అలాగే, రెండేళ్లలో దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే.

**మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతి**

తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వాజేడు మండలం, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా.. మవోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతి చెందగా ఆర్ఎస్ఐ తీవ్రంగా గాయపడ్డారు. 15 రోజులుగా కర్రెగుట్టల్లో జరుగుతున్న 'కగార్' ఆపరేషన్‌తో మావోయిస్టులు రాష్ట్రంలోకి చొరబడకుండా సరిహద్దు జిల్లాల్లో పెద్ద ఎత్తున పోలీసు ఉన్నతాధికారులు కూంబింగ్ జరుపుతున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు అమర్చిన వందలాది మందుపాతరలను పోలీసులు నిర్వీర్యం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో గురువారం మందుపాతర పేలడంతో ముగ్గురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు మరణించారు. చనిపోయిన జవాన్లను శ్రీధర్, పవన్ కల్యాణ్, సందీప్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఆర్ఎస్ఐ రణధీర్‌ను హైదరాబాద్ ఎఐజి ఆస్పత్రికి తరలించారు.



# నూతన పోప్‌గా రాబర్ట్ ప్రెవోస్ట్

**వాటికన్ సిటీ :** రోమన్ కాథలిక్ చర్చి నూతన పోప్, నాయకుడిగా అమెరికన్ కార్డినల్ రాబర్ట్ ప్రెవోస్ట్ గురువారం ఎన్నికయ్యారు. పోప్‌గా ఎన్నికగానే పోల్ లియో-14గా తన పేరును మార్చుకున్నారు. పోప్ ఎన్నిక కోసం వాటికన్ సిటీలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 133 మంది కార్డినల్స్ రెండు రోజుల పాటు సమావేశ మయ్యారు. వీరిలో కనీసం 89 మంది ఓట్లతో కొత్త పోప్‌ను ఎన్నుకున్నారు. పోప్‌గా ఓ అమెరికన్ ఎన్నికవడం చరిత్రలో ఇదే తొలిసారి. సమావేశం రెండోరోజు పోప్ ఎన్నిక పూర్తికాగానే సంప్రదా యబద్ధంగా సిస్టీన్ చాపెల్ చిమ్నీ నుంచి తెల్లటి పొగ వెలువడింది. సెయింట్ పీటర్స్ బసిలికా గంటలు మోగాయి. దీంతో సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లోని జనసమూహం హర్షధ్వానాలతో హోరెత్తింది. కొత్త పోప్ ఎవరో తెలుసుకోవడానికి ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన దాదాపు పదివేల మంది సెయింట్ పీటర్స్ వద్ద రోజులతరబడి వేచి ఉన్నారు.

# 15 నుంచి వాట్సాప్‌లో రేషన్ కార్డుల సేవలు

- డేటాలో లేని 79,173 మంది వివరాల పరిశీలన
- రేషన్ బియ్యం రీసైక్లింగ్ లేకుండా చర్యలు
- సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**ప్రజాశక్తి–అమరావతి బ్యూరో**

రేషన్ కార్డులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్‌లో సేవలు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రేషన్ సరుకుల పంపిణీ, దీపం-2, ధాన్యం సేకరణలో లోటుపాట్లు లేకుండా, అవకతవకలు జరగకుండా పునర్ వ్యవస్థీకరించాలన్నారు. సచివాలయంలో పౌరసరఫరాల శాఖపై గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ బియ్యం ఎక్కడా రీ సైక్లింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ కార్డుల్లో పేర్లున్నప్పటికీ, జిఎస్‌డబ్ల్యుఎస్ డేటాలో లేని 79,173 మంది వివరాలపై వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 1,46,21,223 రైస్ కార్డులు ఉండగా, అందులో 4,24,59,028 మంది సభ్యులు ఉన్నారని, వీరిలో ఇప్పటికే 3.94 కోట్ల మంది ఇకెవైసి చేయించుకున్నట్లు చెప్పారు. ఐదేళ్లలోపు చిన్నారులు, 80 ఏళ్లకు పైబడిన వారికి ఇకెవైసి నుంచి మినహాయింపు ఇచ్చామని, వచ్చే నెల 30 నాటికి రాష్ట్రంలో అందరికీ ఇకెవైసి పూర్తి చేయాలని కేంద్రం నిర్దేశించిందని స్పష్టం చేశారు. ఈ నెల 7 నుంచి కొత్త రైస్ కార్డులు దరకాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. కార్డుల విభజన, సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామా మార్పు, వెనక్కి ఇవ్వడం వంటి ఏడు సర్వీసులను అందుబాటులోకి తెచ్చామన్నారు. గడచిన ఖరీఫ్ సీజన్‌లో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు, రబీ సీజన్‌లో 14.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించామని అధికారులు సిఎంకు వివరించారు. రైతులకు ఖరీఫ్‌లో రూ.8,278 కోట్లు, రబీలో రూ.3,076 కోట్లు ధాన్యం సేకరణ కోసం చెల్లించినట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రహదారుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి**

రాష్ట్రంలో రహదారులను అత్యుత్తమ నాణ్యత - నిర్వహణ కలిగి ఉండేటా తీర్చిదిద్దాలని, చేపట్టిన రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖపై గురువారం ఆయన సమీక్షించారు. ప్రతి రహదారి పనులకు డెడ్‌లైన్ నిర్దేశించి, అనుకున్న సమయానికి నిర్మాణం పూర్తి చేసేలా చూడాలని సిఎం అన్నారు. వర్షాకాలం రాకముందే రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. 8,744 కిలోమీటర్ల వరకూ రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు జాతీయ స్థాయిలోనే అత్యుత్తమంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పూర్తిగా పాడైన 2,683 కిలోమీటర్ల రహదారులను కూడా అభివృద్ధి చేయాలన్నారు. ఆర్ అండ్ బిలో 304 ఖాళీ ఏఇ పోస్టుల్లో గ్రామ వార్డు సచివాలయాల శాఖలోని సివిల్ ఇంజనీర్ల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రూ.860 కోట్లతో 20,060 కిలోమీటర్ల పొడవునా గుంతలు లేకుండా చేపట్టిన మరమ్మతు పనులు 97 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని అధికారులు సిఎంకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్ఎఐ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖకు సంబంధించి రూ.78,295 కోట్లతో 3,510 కిలోమీటర్ల పొడవైన 146 పనులు జరుగుతున్నాయని తెలిపారు. వీటిలో రూ.11,682 కోట్లతో చేపట్టిన 546 కిలోమీటర్ల మేర 22 పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది మరో 46 పనులు పూర్తవుతాయన్నారు.

## హెచ్ఎన్ఎస్ఎస్ పనులు వేగవంతం

- నేడు పరిశీలించనున్న సిఎం

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

హంద్రీనీవా సుజల స్రవంతి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో ప్రాజెక్టు పనులను శుక్రవారం పరిశీలించనున్నారు. మెయిన్‌కాలువ, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్, వెడల్పు పనులకు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అనుమతులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జూన్ నాటికి ఫేజ్-1 పనులు పూర్తయ్యేలా ముఖ్యమంత్రి అధికారులకు ఇప్పటికే లక్ష్యాన్ని నిర్దేశించి, పుంగనూరు బ్రాంచ్‌కెనాల్‌ను విస్తరించారు. ఫేజ్-2 పుంగూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు వేగంగా సాగుతున్నాయి. పాడెర, మడకశిర, కుప్పం ప్రాంతాలకు దీని ద్వారా నీరు చేరనుంది. ప్రాజెక్టులో ఫేజ్-1, 2 కింద 554 కిలోమీటర్ల మేర కాలువల లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ పనులను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించనున్నారు.

## నారాయణరెడ్డి హత్య కేసులో 11 మందికి జీవిత ఖైదు

**ప్రజాశక్తి - కర్నూలు లీగల్**

వైసిపి నాయకులు చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో 11 మంది ముద్దాయిలకు జీవిత ఖైదు విధిస్తూ కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది గురువారం తీర్పు వెల్లడించారు. 2017 మే 21న చెరుకులపాడు నారాయణరెడ్డిని హత్యచేశారు. ఈ హత్య కేసులో రామాంజనేయులు, బోయ రామనాయుడు, కురువ రామకృష్ణ, బోయ బాలుడు, బోయ చిన్న ఎలప్ప, బోయ పెద్దఎల్లప్ప, బోయ వెంకటరాముడు, బోయ గంటల శ్రీను, రామాంజనేయులు,పెద్దభీసన్న రామాంజనేయులుకు జీవిత ఖైదీలుగా శిక్ష పడింది. ఒక్కొక్కరికి రూ 1,000 చొప్పున జరిమానా విధించారు. మొత్తం 19 మందిపై కేసు నమోదు కాగా విచారణ సమయంలో ముగ్గురు చనిపోయారు. ఐదుగురిని నిర్దోషులుగా తేల్చారు.

## పాడి పరిశ్రమ ద్వారా ఆదాయం

- ఎడ్ల పందేల ముగింపు సభలో హోం మంత్రి అనిత

**ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి**

రైతులు తగిన మెళుకువలు పాటిస్తే వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలో కూడా రైతులు అద్భుతాలు సృష్టించవచ్చని హోం మంత్రి వి.అనిత తెలిపారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద గత వారం రోజులుగా జరుగుతున్న ఒంగోలు జాతి ఎడ్ల పందేలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో హోం మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం ద్వారానే కాకుండా పాడి పరిశ్రమ ద్వారా ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై కూడా దృష్టి సారించాలన్నారు. ఒంగోలు జాతి పశు సంపదను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ఒంగోలు జాతి గిత్తలకు ఒక ప్రత్యేకత ఉందన్నారు.

ఒంగోలు జాతి ఎద్దులు కూడా బ్రెజిల్‌లో ఉన్నాయని, ఈ తరహా బ్రీడ్ ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుందని తెలిపారు. ఎడ్ల పందేల పోటీల ద్వారా మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. మాజీ మంత్రి దూళిపాళ్ల వీరయ్య చౌదరి స్ఫూర్తితో దూళిపాళ్ల నరేంద్ర సంగం డెయిరీని అభివృద్ధి చేయడంతోపాటు పాడిపశువులను ఎంతో ఆదరిస్తూ లక్షలాది మంది రైతులకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శాసన పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర, మండలి మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసులతో వేధిస్తున్న వారిని విడిచిపెట్టం

- మాజీ సిఎం వైఎస్ జగన్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

వైసిపి నాయకుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి దారుణంగా ఉందని, పార్టీ నాయకులు, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తోందని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య, చిత్తూరు, సత్యసాయి జిల్లాల స్థానిక సంస్థల వైసిపి ప్రజాప్రతినిధులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అదే స్ఫూర్తితో మూడేళ్లు పనిచేయాలని తెలిపారు. చంద్రబాబునాయుడు విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారని, అధికారం కోసం అనైతిక వ్యవహారాలు, అంతులేని అరాచకాలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, వ్యవసాయం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు. పిల్లలు చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. వైద్యం కోసం పేదలు ఆస్తులు అమ్ముకుంటున్నారని, పెట్టుబడిసాయం లేక రైతులు విలవిల్లాడుతున్నారని అన్నారు. వైసిసి నాయకులను వేధిస్తున్న, ఇబ్బంది పెడుతున్న పోలీసుల అధికారుల పేర్లు రాసుకోవాలని, అధికారం వచ్చాక వారిని విడిచిపెట్టబోమని, చట్టం ముందు నిలబెడతామని అన్నారు. మద్యాన్ని ఊరూరా బెల్టుషాపులు పెట్టి డోర్ డెలివరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**లేని స్కాములు ఉన్నట్లు చూపిస్తున్నారు : పుత్తా**

రాష్ట్రంలో జరగని స్కాములు జరిగినట్లు చూపిస్తున్నారని, దాని పేరుతో జగన్‌కు అనుకూలంగా ఉన్న వారి ఇళ్లలో తనిఖీల పేరుతో పోలీసులు వేధింపులకు దిగుతున్నారని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అక్రమాలకు బయటపెడుతున్న పత్రికల సంపాదకుల ఇళ్లపైనా దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు.

## స్పెషల్ డిఎస్‌సి సిఎం దృష్టికి

- గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి నాయక్
- ఏజెన్సీ డిఎస్‌సి సాధన కమిటీతో చర్చలు
- మెగా డిఎస్‌సిలోనే రిజర్వేషన్ కల్పించాలని కమిటీ డిమాండ్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రత్యేక డిఎస్‌సి అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ తెలిపారు. ఈ అంశంపై ఏజెన్సీ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులతో సచివాలయంలో గురువారం చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో జరగాల్సిన ఈ చర్చలు నాయక్ ఆధ్వర్యాన జరిగాయి. ప్రత్యేక డిఎస్‌సిపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని నాయక్ కమిటీ నాయకులతో చెప్పారు. త్వరలో నూరుశాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు రెగ్యులేషన్ ఇస్తామని చెప్పారు. ఈ మెగా డిఎస్‌సిలో సాధ్యమవుతుందా? లేదో ప్రభుత్వానికి చెబుతామని చెప్పారు. మెగా డిఎస్‌సిలో స్థానిక ఆదివాసీలకు ఉపాధ్యాయ పోస్టులు కేటాయించకపోవడం అన్యాయమని సాధన కమిటీ నాయకులు విమర్శించారు. నూరుశాతం రిజర్వేషన్‌ను పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రులు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ డిఎస్‌సిలో స్థానిక ఆదివాసీలకు ఉపాధ్యాయ పోస్టులను కేటాయించాలని, నూరుశాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు చట్టం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన ఆర్డినెన్సు జారీ చేసి మెగా డిఎస్‌సిలో స్థానిక ఆదివాసీలకు టీచర్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను కాలరాయొద్దని తెలిపారు. ఆదివాసీల ఆందోళనకు ప్రభుత్వ వైఖరే కారణమని విమర్శించారు. ఇప్పటికైనా గిరిజన సలహా మండలి(టిఎసి)ని నియమించి నూరుశాతం రిజర్వేషన్ పునరుద్ధరణపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తెలపాలని కోరారు. ఆదివాసీలకు ఉపాధి లేదని, పరిశ్రమలు లేకపోవడంతో యువతకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి అప్పలనర్స, కె సురేందర్, ఎస్ మాణిక్యం, ఆర్ జగన్‌మోహన్‌రావు, కె రాధాకృష్ణ, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిందూర తరహాలో... రాష్ట్ర పథకాలకు కొత్త పేర్లు

- మంత్రులకు ప్రోటోకాల్ పాటించాలి
- నదుల అనుసంధానంతో బనకచర్ల
- మంత్రివర్గంలో కీలక చర్చలు

**ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి**

పాకిస్తాన్‌పై జరిగిన పోరులో ఆపరేషన్‌కు సింధూర పేరుపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఈ పేరు ఎంతో ఔన్నత్యంగా ఉందన్న భావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గ సహచరులు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో అమలు చేసే పథకాలకు కూడా ఇటువంటి పేర్లను పెడితే బాగుంటుందని కూడా వారు గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో భావించినట్లు సమాచారం. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి కూడా సిందూర తరహా పేర్లను వివిధ పథకాలకు సూచించాలని పేర్కొన్నట్లు తెలిసింది. యువత, మహిళలకు, వృద్ధులకు, ఇతర రంగాలకు అమలు చేసే పథకాలకు వాటికి సరిపడేలా పేర్లను సూచించాలని పేర్కొన్నట్లు తెలిసింది. రాష్ట్ర మంత్రుల విషయంలో అనుసరించే ప్రోటోకాల్‌పై సరైన విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవల ప్రధాని రాష్ట్రానికి వచ్చిన సమయంలో నెలకొన్న కొన్ని ప్రోటోకాల్ అపశృతులను ప్రస్తావించినట్లు తెలిసింది. సభా వేదికపై కేంద్ర మంత్రులకు ఒకవైపు, రాష్ట్ర మంత్రులకు ఒకవైపు కుర్చీలను ఏర్పాటుచేయాల్సి ఉంటుందని, అయితే ఈ సభలో అటువంటిది చోటుచేసుకోలేదని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కల్యాణ్‌కు ఒక మూల స్థానాన్ని కల్పించడం సరికాదన్న భావాన్ని కూడా చంద్రబాబు వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇకపై ఇటువంటి విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**నదుల అనుసంధానం నిధులతో...**

బనకచర్ల పథకాన్ని వేగంగా ముందుకు తీసుకువెళ్లేందుకు, దాని నిర్మాణంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. కేంద్రం అమలు చేస్తున్న నదుల అనుసంధానం పథకం కింద బనకచర్లకు ఎక్కువ నిధులు రాబట్టేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించినట్లు సమాచారం.

నదుల అనుసంధానం పథకంలో బనకచర్లను చేర్చేందుకు కేంద్రంతో చర్చలు సాగించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల రాష్ట్రం భరించాల్సిన నిధుల్లో కొంత ఉపశమనం లభిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

కర్నూలు కలెక్టరేట్ వద్ద ఎపి రైతు సంఘం నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

## కర్నూలు కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

- పొగాకు రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం ధర్నా
- అడ్డుకున్న పోలీసులు

**ప్రజాశక్తి–కర్నూలు కలెక్టరేట్**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట పొగాకు రైతులు చేపట్టిన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. ఎపి రైతు సంఘం తీసుకువచ్చిన బ్యానర్‌ను, పొగాకు బేళ్లను బలవంతంగా లాక్కున్నారు. పోలీసులు దౌర్జంగా వ్యవహరించడంతో సంఘం నేతలు, రైతులు ఆందోళనకు దిగారు. ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయటానికి పోలీసులు ప్రయత్నించగా ప్రతిఘటించారు. దీంతో సంఘం నాయకులు మధుసూదన్‌తోపాలు పలువురు నేతలను బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను అడ్డుకోవడం ఏమిటని రైతు సంఘం నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పొగాకు రైతులను ఆదుకోవాలని నిరసన తెలుపుతున్న రైతులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీంతో అరెస్టు చేసిన వారిని పోలీసులు విడుదల చేశారు. రైతు సంఘం బ్యానర్ తిరిగి ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ.. రైతులను మోసం చేసి పొగాకు కొనకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, రైతుల నుంచి పొగాకును పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకోవాలని వచ్చిన రైతులను, రైతు సంఘం నేతలను దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు.

## ఆగని 'సిందూర్'

మొదటి పేజీ తరువాయి

ప్రస్తావనకు వచ్చింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం తెల్లవారుజామున చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను ఈ సమావేశంలో వివరించారు. 'ఆ దాడులతోనే ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది.' అని చెప్పారు. ఆ తరువాత కాసేపటికే భారతసైన్యం లాహోర్, కరాచిలతోపాటు మరికొన్ని పాకిస్తాన్ నగరాల్లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు వార్తలు వచ్చాయి. పాకిస్తాన్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న రాడార్ రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అనంతరం విడుదల చేసిన ప్రకటనలో 'భారత్ ప్రయోగించిన డ్రోన్లను పాక్ రక్షణ వ్యవస్థ గుర్తించడంలో విఫలమైంది.. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశాం' అని భారత సైన్యం ప్రకటించింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి నేతృత్వంలో ఆ దేశ మంత్రివర్గ సమావేశం జరుగుతున్న సమయంలోనే ఈ దాడి జరిగినట్లు వార్తలు వచ్చాయి.

## విద్యుత్ సంస్థల్లో పలువురు డైరెక్టర్ల బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి–అమరావతి బ్యూరో**

విద్యుత్ సంస్థల్లో పలువురు డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని విద్యుత్ సౌదలో జెన్‌కో డైరెక్టర్ (హెచ్‌ఆర్‌అండ్‌ఐఆర్)గా వేములపల్లి ఉష, థర్మల్ డైరెక్టర్‌గా పి అశోక్‌కుమార్ రెడ్డి, హైడల్ డైరెక్టర్‌గా ఎం సుజయ్‌కుమార్, ట్రాన్స్‌కో టెక్నికల్ డైరెక్టర్‌గా జె వెంకటేశ్వరరావు విడివిడిగా వారి కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ ఉద్యోగుల సర్వీస్, ఫిర్యాదుల పరిష్కారం, ఉద్యోగుల్లో నైపుణ్య అభివృద్ధి పెంపుదల, ఉద్యోగుల అభ్యున్నతికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎపిఎస్‌ఈబి, జెన్‌కోలో 40 ఏళ్లకుపైగా పనిచేయడం వల్ల మానవ వనరుల వినియోగం గురించి అవగాహన ఉందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల విభజనకు సంబంధించిన ఉన్నత స్థాయి కమిటీలో సభ్యురాలిగా సేవలందించానని చెప్పారు. అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో సామర్థ్యం పెంపు, పాత యూనిట్ల ఆధునీకరణ, పర్యావరణ నియమాలు, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎం సుజయ్ కుమార్ మాట్లాడుతూ జల విద్యుత్ ఉత్పత్తి మెరుగుదల, సంస్థ బలోపేతం అంశాలు లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. జె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ప్రసార వ్యవస్థను మరింత సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా చేయడమే లక్ష్యమని తెలిపారు.

**సిపిడిసిఎల్ సిఎండిగా పుల్లారెడ్డి బాధ్యతలు**

ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిసిపిడిసిఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సిఎండి)గా పి పుల్లారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని సిపిడిసిఎల్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. సిపిడిసిఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా టివిఎస్ఎన్ మూర్తి సిపిడిసిఎల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## వందమంది ఉగ్రవాదులు హతం

మొదటి పేజీ తరువాయి

పార్టీలు లేవనెత్తాయని అన్నారు. డిఎంకె ఎంపి టిఆర్ బాలు మాట్లాడుతూ అన్ని పార్టీలు ప్రభుత్వంతో కలిసి నిలబడతాయని ఏకగ్రీవంగా చెప్పామని అన్నారు. శివసేన ఎంపి సంజయ్ రౌత్ మాట్లాడుతూ ఈ సంక్షోభ సమయంలో అందరం ఐక్యంగా ఉన్నామని అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)'కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని తాను ప్రభుత్వానికి సలహా ఇచ్చానని అసదుద్దీన్ అన్నారు. సైనిక బలగాలకు, కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.

ధర్నాలో పాల్గొన్న కె.ఎస్ లక్ష్మణరావు

## ఆఫ్‌లైన్‌లోనే డిఎస్‌సి పరీక్ష

- మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు డిమాండ్

**ప్రజాశక్తి–అమరావతి బ్యూరో**

డిఎస్‌సి పరీక్షకు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో గురువారం నిర్వహించిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఒక జిల్లాకు ఒక పేపర్ మాత్రమే ఉండాలన్నారు. అభ్యర్థులు పరీక్షకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వాలని, నోటిఫికేషన్ నాటికి కేవలం 45 రోజుల సమయం ఏ మాత్రం సరిపోదని అన్నారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని కోరారు. డైట్, బిఇడి చేసి టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు డిఎస్‌సికి అవకాశం కల్పించాలన్నారు.

ఓపెన్ విధానంలో విద్యనభ్యసించిన వారికి డిఎస్‌సిలో అవకాశం కల్పించాలన్నారు. పిఇటి పోస్టుల సంఖ్య పెంచాలని కోరారు. అభ్యర్థుల వినతులను పరిగణలోకి తీసుకుని నోటిఫికేషన్‌లో అవసరమైన సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే డిఎస్‌సి అభ్యర్థులు టెక్నికల్ సమస్య వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ.. డిఎస్‌సి నోటిఫికేషన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, అధిక సంఖ్యలో డిఎస్‌సి అభ్యర్థులు పాల్గొన్నారు.

దెయ్యాలమెట్టపై మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని నినదిస్తున్న సిపిఎం నాయకులు, స్థానికులు

## మైనింగ్ పేరిట కొండలు, పర్యావరణ ధ్వంసం తగదు

**ప్రజాశక్తి - ఆనందపురం (విశాఖపట్నం)**

క్వార్ట్జైట్ గనుల వెలికితీత పేరుతో కొండలను, పర్యావరణాన్ని ధ్వంసం చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీలోని ఇచ్ఛాపురం గిరిజన గ్రామం దెయ్యాలమెట్ట కొండను గురువారం సిపిఎం నాయకులు పరిశీలించారు. స్థానిక నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ క్వార్ట్ జైట్ గనుల నిక్షేపాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అగ్నిసముఖ్ ప్రయివేట్ లిమిటెడ్‌కు 15 ఎకరాల కొండ భూములను 20 ఏళ్ల లీజుకు కట్టబెట్టేందుకు సిద్ధపడుతోందని, ఆ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కొండ పరిసర భూముల్లో వరి, కొబ్బరి, మామిడి, జీడి మామిడి, అరటి, మునగ తదితర పంటలను గిరిజనులు సాగు చేస్తున్నారని తెలిపారు. మైనింగ్ వల్ల పశుసంపదకు, వన్య ప్రాణులకు హాని జరుగుతుందని, నీరు, గాలి కాలుష్యమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కొండలను, పర్యావరణాన్ని కాపాడుతామని ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి గెలిచిన తరువాత విస్మరించిందని విమర్శించారు. పార్టీ భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపి శ్రీభరత్ వెంటనే జోక్యం చేసుకొని మైనింగ్ అనుమతులు రద్దు చేయించాలని, ప్రజల పక్షాన నిలవాలని కోరారు. మండలంలోని ప్రజాప్రతినిధులంతా పార్టీలకు అతీతంగా పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నాగరాజు, రాంబాబు, అప్పలరాజు, అనిల్, బుజ్జి, చంటి, స్వామి నాయుడు, మహిళలు పాల్గొన్నారు.

## అమరావతి పేరు చేర్చండి

మొదటి పేజీ తరువాయి

పద్ధతిలో పనులు చేసేందుకు రూ.560.57కోట్లు, నీటి నిర్వహణ వ్యవస్థ, డిజిటల్ ట్విన్, నీటిసరఫరా కోసం రూ.494.86కోట్లు, రోడ్ల నిర్మాణం కోసం మరో రూ.593.03కోట్లు ఆమోదించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పెద్ద, మధ్య, చిన్న నీటిపారుదల వనరులకు సంబంధించి రూ.345.39కోట్లతో 7174 ఆపరేషన్, నిర్వహణ పనులకు ఆమోదించినట్లు చెప్పారు. నీటి వినియోగదారుల సంఘాలు అందుబాటులో లేని 7 రోజుల్లోపు రూ.10.లక్షల విలువ కంటే పైబడిన పనులకు స్వల్పకాలిక టెండర్ నోటీసును ఆహ్వానించడానికి అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనను ఆమోదించామని తెలిపారు. వాణిజ్యేతర ప్రయోజనాల కోసం నీటిపారుదల చెరువుల్లో మట్టితవ్వకం, రవాణాకు రైతులకు అనుమతించినట్లు తెలిపారు. సముద్ర చేపల వేట నిషేధ సమయంలో ఉపశమనంగా అందిస్తున్న సాయానికి 'మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్'గా పేరును పునరుద్ధరించామన్నారు.

**నెల్లూరు భూ సేకరణ పరిహారం పెంపు**

నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక హబ్ నిర్మాణం కోసం జరుపుతున్న భూసేకరణకు పరిహారాన్ని ఎకరాకు రూ.4లక్షలు పెంచామన్నారు. ఓడరేవులకు సమీపంలో ఉన్న భూములను ఎపిమారిటైం బోర్డు సేకరించిన,భవిష్యత్తులో సేకరించబోయే భూములను, ఉప్పు భూములను ఎపి పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(ఎపిఐఐసి)కు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపామని చెప్పారు. నెల్లూరు జిల్లా నెల్లూరు బిట్-2 గ్రామంలోని 36 ఎకరాల భూమిని భగత్‌సింగ్ కాలనీ నివాసితుల కోసం పట్టాలు మంజూరు చేసే సులభతర ప్రక్రియను ఆమోదించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎపిపిడిసిఎల్) సంస్థల ఆస్తులను ఎన్‌పిఎగా ప్రకటించకుండా ఉండేందుకు జెన్‌కో నుంచి రూ.650కోట్లు మధ్యకాలిక రుణం అందించేందుకు అనుమతి ఇచ్చామన్నారు. ఎపి పర్యాటక విధానం-2024-29కి అనుబంధంగా తీసుకొచ్చిన ఉపాధి కల్పన ప్రోత్సాహక విధానినికి ఆమోదించామన్నారు. మెగా పర్యాటక ఈవెంట్‌ల నిర్వహణ కోసం ఎపి పర్యాటక ఆథారిటీకి రూ.78కోట్ల బడ్జెట్‌ను కేటాయించామన్నారు.

**భూములు కేటాయింపు**

- వైఎస్ఆర్ జిల్లా కొండాపూర్ మండలంలోని కె బొమ్మేపల్లిగ్రామంలో 191.64 ఎకరాల భూమిని 1000మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు కోసం అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా నెడ్‌క్యాప్‌కు కౌలు ప్రతిపాదికన ఏడాదికి ఎకరానికి రూ.31వేలు చొప్పున 46 ఏళ్ల పాటు కేటాయించడానికి చేసిన ప్రతిపాదనకు ఆమోదం.
- అంబేద్కర్ కొనసీమ జిల్లా చిర్రయనం గ్రామంలో 1.05 ఎకరాల ప్రభుత్వ భూమిని ఫ్లూటస్ అక్వా ఎల్‌ఎల్‌పికి ఏడాదికి రూ.2.50లక్షల లీజు చొప్పున 15 ఏళ్లపాటు కేటాయింపు.
- కర్నూలు జిల్లా బి తంద్రపాడులో 1.95 ఎకరాల భూమిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు రూ.61,23,516ల చొప్పున భూ బదలాయింపు.
- విశాఖపట్నం జిల్లాలోని అన్నవరం గ్రామంలో 18.70 ప్రభుత్వ భూములను బీచ్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ఎపి టూరిజం అథారిటీకి బదిలీ.
- చిత్తూరు జిల్లా కుప్పం మండలం పాలర్లపల్లె గ్రామంలో 18.70 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం ఎపిఐఐసికి ఉచితంగా బదిలీ.

# ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్‌గా రాష్ట్రం

- శ్రీసిటీలో ఎల్‌జి యూనిట్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ

**ప్రజాశక్తి - సత్యవేడు**

'రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నాం' అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయ స్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ కంపెనీ భూమి పూజను శ్రీసిటిలో గురువారం లోకేష్ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... 'మేం ఈ రోజు ఎల్‌జి యూనిట్‌కు మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. మేడ్ ఇన్ ఆంధ్ర నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం' అని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హంగ్ జు జియోన్, కొరియా రాయబారి లీ సియాంగ్ హూ, ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సిఇఒ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఇఒ జేసంగ్‌ల, సీడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌జి కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్

**జులై నుంచి అర్హులందరికీ పింఛన్లు**

జులై నుంచి అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని, వచ్చే రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం రెండో రోజు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. శత్రువులపై పోరాటానికి ప్రధాని నరేంద్రమోదీ ఏ నిర్ణయం తీసుకున్నా అండగా నిలుస్తామన్నారు. అంతకుముందు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సమావేశం అనంతరం విజయవాడకు చేరుకున్నారు.

## పకడ్బందీగా కుట్టు శిక్షణా కేంద్రాలు

- మంత్రి సవిత

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న లక్ష్యంతో ప్రారంభించిన కుట్టు శిక్షణా కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేశించారు. శిక్షణా కేంద్రాలను కార్యనిర్వాహక సంచాలకులు (ఇడి) తరచూ సందర్శించాలని ఆదేశించారు. వంద శాతం మేర లబ్ధిదారులు శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం నుంచి బిసి సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జునతో కలిసి అన్ని జిల్లాల ఇడిలు, బిసి సంక్షేమ శాఖ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళను పారిశ్రామికవేత్తను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతోపాటు కుట్టు మిషన్‌ను ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా కేంద్రాల నిర్వహణ బాధ్యత ఇడిలదేనన్నారు. ఇడిలు ప్రతిరోజూ ఈ కేంద్రాలను సందర్శించి ఫోటోలను ఎమ్‌డి కార్యాలయ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారుల అభిప్రాయాలతో వీడియో రూపొందించి, సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున అధికారులకు పలు సూచనలు చేశారు.

## తిరుపతిలో వైభవంగా గంగమ్మ జాతర

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మ జాతర వైభవంగా జరుగుతోంది. మూడో రోజు బండ వేషంలో యాత్రికులు భారీగా తరలివచ్చారు. బొగ్గుతో నామాలు, బొట్టు పెట్టుకొని, వేప మండలతో గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఈ నెల 12, 13, 14 తేదీల్లో జాతరను తిలకించేందుకు యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గంగమ్మ ఆలయాన్ని పరిశీలించారు. క్యూలైన్ల నిర్వహణపై ఇఒ జయకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

## తప్పుడు ప్రకటనలపై చర్యకు ఆయుష్ వైద్యులకు అధికారం

- మంత్రి సత్యకుమార్ యాదవ్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ఆయుర్వేద మందుల వినియోగానికి సంబంధించి తప్పుడు ప్రకటనలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అధికారాన్ని ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు అప్పగించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. డ్రగ్స్ అండ్ మేజికల్ రెమెడీస్ చట్టం (1954)లో భాగంగా ఉమ్మడి 13 జిల్లాల్లో తగు చర్యలు తీసుకునేందుకు 13 మంది ఆయుష్ వైద్యులకు ఈ అవకాశం కల్పించినట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అల్లోపతి మందులతోపాటు సాంప్రదాయ మందుల ప్రయోజనాల విషయంలో అసత్య ప్రచారంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయుష్‌కు సంబంధించిన నిఘా విభాగాన్ని పటిష్టం చేస్తున్నామన్నారు. ఆయుష్ మందులకు సంబంధించి అసత్య ప్రచారంపై చర్యలు తీసుకునే విధులను ఇప్పటివరకూ ఒక్క అధికారే నిర్వహించేవారని చెప్పారు. అవసరాల మేరకు ఈ యంత్రాంగాన్ని మరింత విస్తృతం చేయాలని న్యాయస్థానం సూచించిందన్నారు. గర్భధారణ, గర్భస్రావం, రుతుచక్ర లోపాలు, లైంగిక శక్తి తగ్గడం వంటి సమస్యలకు కొన్ని మందులు అద్భుతంగా పని చేస్తాయంటూ చేసే ప్రచారాన్ని చట్టం నిషేధించిందన్నారు. మరికొన్ని వ్యాధులకు, ఇతర వైద్య విధానాలతో వీలు కాని అద్భుత పరిష్కారాలు దొరుకుతాయంటూ చేసే ప్రకటనలపైన చర్యలు చేపట్టేందుకు చట్టం వీలు కల్పించిందన్నారు. తప్పుడు ప్రకటనలు చేసే వారికి చట్టంలో ఆరు నెలల జైలు శిక్ష లేక జరిమానా, రెండింటినీ విధించవచ్చని పేర్కొందన్నారు.

## భగ్గుమన్న బంగారం

**న్యూఢిల్లీ :** బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. వరుసగా ఐదో రోజూ పెరిగాయి. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.600 పెరిగి రూ.99,750కి చేరింది. 22 క్యారెట్లపై రూ.550 పెరిగి రూ.91,450 వద్ద ముగిసింది. దీంతో 10 పసిడి మళ్లీ రూ.లక్షకు చేరువైనట్లయ్యింది. కిలో వెండి ధర యథాతథంగా రూ.99,000గా నమోదయ్యింది.

# వైఎస్‌ఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ముగ్గురు దుర్మరణం

**ప్రజాశక్తి - వేంపల్లె (వైఎస్‌ఆర్ కడప జిల్లా)**

కంటైనర్‌ను ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి అదే వాహన కింద పడి ముగ్గురు మృతి చెందారు. ఈ సంఘటన వైఎస్‌ఆర్ జిల్లా పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేంపల్లె శ్రీరాంనగర్ గుట్టకు చెందిన బాలయ్య (50), అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన మట్లి మల్లికార్జున (30) బంధువులు. వీరి స్నేహితుడైన రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సిద్ద మల్లికార్జున (46)తో కలిసి వ్యక్తిగత పని నిమిత్తం నందిమండలానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. కొత్తూరు గ్రామం వద్దకు రాగానే ముందు వెళ్తున్న కంటైనర్‌ను ఓవర్ టేక్ చేస్తూ అదుపు తప్పి కంటైనర్ వెనుక టైర్ల కింద పడ్డారు. ఈ ప్రమాదంలో సిద్ధ మల్లికార్జున తలపై కంటైనర్ టైర్లు ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బాలయ్య, మట్లి మల్లికార్జునకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో వేంపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వారిద్దరూ మృతిచెందారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదంపై ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పిసిబిలో సభ్యుల నామినేషన్‌కు కమిటీ

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో నాన్ అఫీషియల్ మెంబర్లను నామినేట్ చేసేందుకు ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం ఛైర్మన్‌గా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (అటవీ శాఖ), సభ్యులుగా మత్స్య, పరిశ్రమల, రవాణా శాఖల కమిషనర్లు, మెంబర్ కన్వీనర్‌గా ఎపిపిసిబి మెంబర్ సెక్రటరీ వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎపిపిసిబి మెంబర్ సెక్రటరీ ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పిఆర్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.1,389.49 కోట్లు విడుదల

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.1,389.49 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని నాలుగు త్రైమాసికాలకు సంబంధించి ఈ మొత్తాన్ని విడుదల చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిఆర్ ఇఎన్‌సి ఈ నిధుల వ్యయాన్ని ప్రతి నెలా సమీక్షించడంతోపాటు, ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు.

HDFC BANK
We understand your world

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్**
నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ ఫోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు బహిరంగ నోటీసు.**

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ బప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి **16 మే, 2025**న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోస్ చేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

| క్ర సం. | లోన్ అకౌంట్ నెం. | రుణగ్రహీతల పేరు | 6 మే, 2025 నాటికి బకాయి మొత్తం | విక్రయ నోటీసు తేదీ |
|---|---|---|---|---|
| 1 | XXXX5026 | చింతలపాటి రామకృష్ణమరాజు | 10,80,191.06 | 07-05-2025 |
| 2 | XXXX5087 | పాంచాల వీర రాఘవేంద్రరావు | 29,694.36 | 07-05-2025 |
| 3 | XXXX4597 | నిర్మల హృదయ కోసూరి | 19,76,044.57 | 03-05-2025 |
| 4 | XXXX3359 | కె.వేణు గోపాల్ రాజు | 7,69,735.72 | 07-05-2025 |
| 5 | XXXX2331 | సంజయ్ గుప్తా | 4,13,961.44 | 06-05-2025 |
| 6 | XXXX5727 | విడిబి శర్మ ఓరుగంటి | 3,89,097.00 | 06-05-2025 |
| 7 | XXXX6184 | సి హరి బాబు | 69,930.61 | 06-05-2025 |
| 8 | XXXX9565 | వెంకట సత్యనారాయణరాజు కలిదిండి | 33,307.53 | 06-05-2025 |
| 9 | XXXX4032 | లక్ష్మీ వెంకట రమణ వారణాసి | 29,230.32 | 07-05-2025 |
| 10 | XXXX6129 | విచరపు రమేష్ | 15,668.77 | 06-05-2025 |
| 11 | XXXX6241 | మారెళ్ల సౌజన్య | 9,97,282.00 | 06-05-2025 |
| 12 | XXXX9499 | మృదుల వేముల | 11,151.00 | 06-05-2025 |
| 13 | XXXX5471 | రాజరాజేశ్వరి అనంతపల్లి | 53,525.00 | 07-05-2025 |
| 14 | XXXX1981 | జెట్టి కల్పన | 2,58,896.21 | 06-05-2025 |
| 15 | XXXX7832 | బి కుముదరాణి | 1,05,887.76 | 06-05-2025 |
| 16 | XXXX4528 | రామకృష్ణ మైలపల్లి | 51,441.83 | 06-05-2025 |
| 17 | XXXX9852 | షేక్ గోహర్ | 88,922.09 | 06-05-2025 |
| 18 | XXXX0538 | సందీప్ కుమార్ | 53,447.00 | 06-05-2025 |
| 19 | XXXX1829 | పోతురాజు పున్నయ్య రాజు | 60,396.19 | 06-05-2025 |
| 20 | XXXX3527 | గుండ్లూరు వెంకటరమణ రెడ్డి | 20,17,029.10 | 07-05-2025 |
| 21 | XXXX5620 | సిగడం ప్రసాద్ | 6,38,945.74 | 06-05-2025 |
| 22 | XXXX9570 | ఎమ్.దేవకృప కనికరమ్మ | 2,72,261.64 | 07-05-2025 |
| 23 | XXXX9495 | ముదుండి బాలగంగాధర తిలక్ | 46,709.64 | 06-05-2025 |
| 24 | XXXX3864 | యమ్మనూరు గీతాంజలి | 10,16,169.00 | 06-05-2025 |
| 25 | XXXX2225 | రాజ దండ | 3,23,211.21 | 06-05-2025 |
| 26 | XXXX1397 | నితిన్ విజయ్ సత్వని | 8,40,872.29 | 07-05-2025 |
| 27 | XXXX0376 | ఎమ్ బి రాజేష్ కుమార్ | 38,006.68 | 06-05-2025 |
| 28 | XXXX2452 | కొండూరి సూర్యప్రకాశరావు | 5,11,664.52 | 06-05-2025 |
| 29 | XXXX7003 | రమేష్ గుంటుపల్లి | 20,09,579.95 | 06-05-2025 |
| 30 | XXXX7052 | తల్లాం సాంబశివరావు | 9,47,367.00 | 06-05-2025 |
| 31 | XXXX3445 | కారంపుడి స్వర్ణ గౌరి | 2,97,336.90 | 06-05-2025 |
| 32 | XXXX2617 | సూర్ల సత్యనారాయణ | 4,17,252.00 | 06-05-2025 |
| 33 | XXXX2749 | ధరనాలకోట వీరవెంక హ్యూచక్రధారాయ్ | 1,57,456.39 | 06-05-2025 |
| 34 | XXXX2101 | అలేఖ్య ధరనాల కోట | 71,866.00 | 06-05-2025 |
| 35 | XXXX4752 | రౌతు శ్యామల సుందరి | 2,29,058.00 | 06-05-2025 |
| 36 | XXXX2197 | మంచ నాగ సౌజన్య | 20,13,715.99 | 06-05-2025 |
| 37 | XXXX0163 | సాయి లక్ష్మి జంపురం | 9,62,565.82 | 07-05-2025 |
| 38 | XXXX7993 | అలవాల బ్రహ్మరెడ్డి | 81,984.00 | 06-05-2025 |
| 39 | XXXX8216 | నారాయణం కీర్తి ప్రియ | 26,249.56 | 06-05-2025 |
| 40 | XXXX2984 | గునపల్లి వెంకట సత్యాదేవి | 11,92,028.13 | 06-05-2025 |
| 41 | XXXX2826 | కోడె నగర్వాన్మ | 5,12,810.99 | 06-05-2025 |
| 42 | XXXX2953 | అనీష్ కృష్ణ గరిమెళ్ల | 17,26,323.15 | 06-05-2025 |
| 43 | XXXX5479 | మల్లేడి కనకలక్ష్మి | 9,84,687.17 | 06-05-2025 |
| 44 | XXXX4370 | పూజారి తరుణ్ | 1,65,113.00 | 07-05-2025 |
| 45 | XXXX8470 | హరిప్రసాద్ కమతం | 1,80,497.34 | 07-05-2025 |
| 46 | XXXX9621 | ముదద్ల కృష్ణ మూర్తి | 70,604.00 | 06-05-2025 |
| 47 | XXXX9675 | రాజ శేఖర్ కొండూరు | 34,068.19 | 03-05-2025 |
| 48 | XXXX1445 | రాజశేఖర్ నూకల | 1,89,714.82 | 06-05-2025 |
| 49 | XXXX8997 | సయ్యద్ ఖాజాపీర్ | 1,05,165.52 | 06-05-2025 |
| 50 | XXXX0736 | మమ్మిడివర్పు కమలేష్ | 6,41,440.00 | 07-05-2025 |
| 51 | XXXX6663 | లోకేష్ కుమార్ కొంజేటి | 4,84,372.82 | 06-05-2025 |
| 52 | XXXX2701 | వెలువర్తి సత్యనారాయణ మూర్తి | 3,04,263.06 | 06-05-2025 |
| 53 | XXXX3155 | గాజులపల్లి బ్రంహయ్య ఆచారి | 41,630.82 | 06-05-2025 |
| 54 | XXXX2403 | బంకుపల్లి శివ సాయి రామకృష్ణ | 1,03,316.97 | 06-05-2025 |
| 55 | XXXX1615 | సబిత ఎన్. | 1,40,132.82 | 06-05-2025 |
| 56 | XXXX3472 | సుధారాణి పువ్వాడ | 10,25,934.82 | 03-05-2025 |
| 57 | XXXX3061 | ముళ్లపుడి శివాని | 14,18,396.00 | 07-05-2025 |
| 58 | XXXX2905 | అవుల మేఘనా రెడ్డి | 37,316.00 | 07-05-2025 |
| 59 | XXXX9630 | నక్క భాను ప్రియ | 6,92,302.00 | 07-05-2025 |
| 60 | XXXX2494 | నక్క వెంకటేశ్వరరావు | 5,80,456.82 | 07-05-2025 |
| 61 | XXXX2863 | నక్క పద్మావతి | 8,81,491.82 | 07-05-2025 |
| 62 | XXXX9343 | దుర్గా ప్రసాద్ నక్క | 6,12,697.82 | 07-05-2025 |

తేది : 09.05.2025 సం/-
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

Cohance

**తేది: మే 1, 2025 నుండి వర్తిస్తూ సువెన్ ఫార్మాసీటికల్స్ లిమిటెడ్‌లోకి విలీనమైన కోహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ మరియు తేది మే 7, 2025 నుండి వర్తిస్తూ సువెన్ ఫార్మాసీటికల్స్ లిమిటెడ్ పేరు కోహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్‌గా మార్పుచెందింది.**

ఇందుమూలంగా సంబంధితులందరికీ తెలియజేయబడుచున్నది ఏమనగా, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారిచేత జారీచేయబడిన మార్చి 27, 2025 నాటి ఉత్తర్వు అనుసరించి, కోహన్స్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ అనునది స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ ("స్కీమ్") యొక్క నియమాలలో మే 1, 2025 నుండి వర్తిస్తూ సువెన్ ఫార్మాసీటికల్స్ లిమిటెడ్‌తో విలీనమైనది.
తదుపరి, సదరు స్కీమ్ అనుసరించి, **"సువెన్ ఫార్మాసీటికల్స్ లిమిటెడ్"** పేరు మే 7, 2025 నుండి వర్తిస్తూ **"కోహన్స్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్"గా మార్పుచెందినట్లుగా**, భారత ప్రభుత్వం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుండి నియమాలననుసరించి ఆమోదం పొందింది.

**కోహన్స్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్** తరపున
(గతంలో సువెన్ ఫార్మాసీటికల్స్ లిమిటెడ్)
సం/-
**కుందన్ కుమార్ ఝా**
కంపెనీ సెక్రటరీ, కాంప్లైన్స్ ఆఫీసర్& హెడ్-లీగల్.

**ప్రదేశం: హైదరాబాద్,**
**తేది: మే 8, 2025**

**కార్పొరేట్ ఆఫీసు:** 202, ఏ-వింగ్, గ్యాలక్షి టవర్స్, ప్లాట్ నం.1, హైదరాబాద్, నాలెడ్జి సిటీ, టిఎస్ఐఐసి, రాయిదుర్గ్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా. టెలి: 91 40 2354 9414 / 3311.
**రిజిస్టర్డు ఆఫీసు:** 215, ఆట్రియమ్, సి వింగ్, 8వ అంతస్తు, 819-821, అంధేరీ కుర్ల రోడ్, చాకల, అంధేరీ ఈస్ట్, చాకల మిడ్స్, ముంబయి-400093, మహారాష్ట్ర, ఇండియా, టెలి: 91 22 6153999.

LAURUS Labs
Chemistry for Better Living
**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్**
**CIN: L24239AP2005PLC047518**
**నమోదిత కార్యాలయం:** లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీస్ 01, E.బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా-531021, ఆంధ్రప్రదేశ్
**కార్పొరేట్ కార్యాలయం:** 2వ అంతస్తు, సెరీన్ ఛాంబర్స్, రోడ్ నెం.7, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
**టెలిఫోన్:** +91 40 3980 4333; **ఫ్యాక్స్:** +91 040 3980 4320,
**ఇ-మెయిల్:** secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

**ప్రకటన**

**ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్) అథారిటీకు ఈక్విటీ వాటాల బదిలీ**

ఇందుమూలంగా వాటాదారులకు తెలియజేయునది ఏమనగా సవరించిన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016 ("నియమాల")తో చదవబడే కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124(6)లోని నిబంధనలకు అనుగుణంగా 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన తుది డివిడెండ్, ఏడేళ్ల పాటు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయినవి ఐఇపిఎఫ్ కి బదిలీ చేయబడాలి. డివిడెండ్‌లను వరుసగా ఏడు సంవత్సరాలు క్లెయిమ్ చేయని వాటాదారుల సంబంధిత షేర్లు కూడా నిబంధనలలో పేర్కొన్న విధానం ప్రకారం బదిలీ చేయబడతాయి.
నిబంధనలలో పేర్కొన్న వివిధ అవసరాలకు కట్టుబడి, కంపెనీ వారికి క్లెయిమ్ చేయని డివిడెండ్‌ను క్లెయిమ్ చేయడానికి దరఖాస్తు చేసుకోవాలని సలహా ఇస్తూ ఐఇపిఎఫ్ అథారిటీకి బదిలీ చేయబడే బాధ్యత ఉన్న సంబంధిత వాటాదారులకు వ్యక్తిగత నోటీసుల ద్వారా కంపెనీ తెలియజేసింది.
కంపెనీ తన వెబ్‌సైట్: www.lauruslabs.com లో ఐఇపిఎఫ్ అథారిటీకి బదిలీ చేయడానికి బాధ్యత వహించే వారి డిపిఐడి- క్లయింట్ ఐడితో పాటు సంబంధిత వాటాదారుల పూర్తి వివరాలను అప్‌లోడ్ చేసింది. ఐఇపిఎఫ్ అథారిటీకి బదిలీ చేయబడే బాధ్యత కలిగిన వాటాల వివరాలను ధృవీకరించవలసిందిగా వాటాదారును అభ్యర్థించారు.
సంబంధిత వాటాదారులు దానిని క్లెయిమ్ చేయడంలో విఫలమైతే, వారి ఈక్విటీ షేర్లు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ఐఇపిఎఫ్ అథారిటీకి బదిలీ చేయబడతాయని గమనించవచ్చు, సదరు బదిలీపై క్లెయిమ్‌చేయని డివిడెండ్ మొత్తానికి సంబంధించి కంపెనీపై ఎటువంటి దావా ఉండదు. క్లెయిమ్ చేయని డివిడెండ్ మరియు ఐఇపిఎఫ్ డీమ్యాట్ ఖాతాకు బదిలీ చేయబడిన షేర్లు రెండింటిని సదరు వాటాలపై సంభవించే అన్ని ప్రయోజనాలతో సహా, ఏదైనా ఉంటే, నిబంధనల ప్రకారం నిర్దేశించిన విధానాన్ని అనుసరించిన తర్వాత ఐఇపిఎఫ్ అథారిటి నుండి వారు తిరిగి క్లెయిమ్ చేయవచ్చు. సదరు ప్రక్రియ మరియు వివరాలు www.iepf.gov.inలో అందుబాటులో ఉన్నాయి.
పై విషయానికి సంబంధించి ఏవైనా సందేహాల కోసం, వాటాదారులు మెసర్స్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, రిజిస్ట్రార్ &ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్, సెలీనియం బిల్డింగ్, టవర్-బి, ప్లాట్ నెం.31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500032 వారిని సంప్రదించవచ్చు. టెలి:+91 40 67162222, ఇ-మెయిల్: einward.ris @kfintech. com లేదా పైన పేర్కొన్న చిరునామా/ ఇమెయిల్/ టెలిఫోన్ నెంబర్‌లో కంపెనీ వారిని సంప్రదించవచ్చు.

**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్** కోసం
**జి. వెంకటేశ్వర రెడ్డి**
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 08 మే, 2025

LAURUS Labs
Chemistry for Better Living
**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్**
**CIN: L24239AP2005PLC047518**
**నమోదిత కార్యాలయం:** లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీస్ 01, E.బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531021
**కార్పొరేట్ కార్యాలయం:** 2వ అంతస్తు, సెరీన్ ఛాంబర్స్, రోడ్ నెం.7, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
**టెలిఫోన్:** +91 40 3980 4333; **ఫ్యాక్స్:** +91 040 3980 4320,
**ఇ-మెయిల్:** secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

**ప్రకటన**

కంపెనీచే తేది.01 మే, 2025నాటి 'నోటీసు ఆఫ్ రికార్డు డేట్'కు తదుపరిగా, తేది.09 మే,2025 రికార్డు తేదీతో ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు రూ.2/- చొప్పున ముఖ విలువగల వాటాకు రూ.0.80 పైసలు చొప్పున 2వ మధ్యంతర డివిడెండ్ ప్రకటనను అనుసరించి, వాటాదారులకు ఇందుమూలముగా తెలియజేయబడినది ఏమనగా ఆర్థిక చట్టం, 2020 ద్వారా సవరించబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 (చట్టం) ప్రకారం 01 ఏప్రిల్, 2025 తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10,000/- లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో కంపెనీ చెల్లించిన లేదా పంపిణీ చేసిన డివిడెండ్ వాటాదారుల చేతుల్లో పన్ను విధించబడుతుంది చట్టంలోని నిబంధనల ప్రకారం వాటాదారులకు కంపెనీ చెల్లించే డివిడెండ్ నుండి మూలం వద్ద పన్ను (టిడిఎస్) తీసివేయవలసి ఉంటుంది.
వివిధ వర్గాలకు టిడిఎస్ యొక్క నిర్దేశిత రేట్లు మరియు డిక్లరేషన్ల ప్రక్రియ క్రింది విధంగా ఉన్నాయి:

**1) రెసిడెంట్ షేర్‌హోల్డర్**

| వివరములు | టిడిఎస్ రేటు |
|---|---|
| పాన్ తో | 10% లేదా భారత ప్రభుత్వం ద్వారా గుర్తించినట్లుగా |
| పాన్ లేకుండా / చెల్లని పాన్ | 20% లేదా భారత ప్రభుత్వం ద్వారా గుర్తించినట్లుగా |
| ఫారమ్ 15జి లేదా ఫారమ్ 15హెచ్ లో డిక్లరేషన్ సమర్పణ | NIL |

పై ప్రయోజనం కోసం, వాటాదారులు తక్కువ టిడిఎస్ రేటు ప్రయోజనం పొందుటకు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద వారి పాన్ అప్‌డేట్ చేసుకోవాలి మరియు వాటాదారులకు టిడిఎస్ సర్టిఫికెట్లను అందించడానికి కంపెనీకి వీలవుతుంది.

**2) నాన్-రెసిడెంట్ షేర్‌హోల్డర్**

టిడిఎస్ రేటు @20% మరియు వర్తించే సర్‌చార్జ్ మరియు సెస్ లేదా భారతదేశం మరియు వారి నివాస దేశం మధ్య ద్వంద్వ పన్ను ఎగవేత ఒప్పందం (డిటిఏఏ) కింద వర్తించే పన్ను ఒప్పంద రేటు (ఏది తక్కువ అయితే అది) క్రింది అవసరాలు నెరవేర్చుటకు లోబడి ఉంటుంది:

మే 11, 2025లోపు లేదా అంతకు ముందు secretarial@lauruslabs.com కి ఇమెయిల్ పంపడం ద్వారా పన్ను ఒప్పంద ప్రయోజనాలను పొందేందుకు ఈ క్రింది పత్రాలను అందించాల్సిందిగా నాన్-రెసిడెంట్ వాటాదారులను అభ్యర్థించడం జరిగింది.

- **భారతదేశంలో "నో పర్మినెంట్ ఎస్టాబ్లిష్మెంట్" కోసం డిక్లరేషన్;**
- **ప్రయోజనకరమైన యాజమాన్య ప్రకటన;**
- **2023 సంవత్సరానికి ట్యాక్స్ రెసిడెన్సీ సర్టిఫికెట్ (టిఆర్‌సి);**
- **ఫారం 10 ఎఫ్ మరియు**
- **భారతీయ పాన్ యొక్క కాపీ (అందుబాటులో ఉంటే).**

తదుపరిగా, డివిడెండ్ మొత్తం స్వీకరించుటకు వాటాదారులు వారి ఇమెయిల్ ఐడిలు మరియు/లేదా బ్యాంకు ఖాతా వివరాలను, వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో నమోదుచేయనిచో వారిని ఇందుమూలంగా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ ఐడిలు మరియు బ్యాంకు ఖాతా వివరాలను నమోదు/అప్‌డేట్ చేసుకోవాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

ఇంకాను, ఈ నోటీసు కంపెన యొక్క వెబ్‌సైట్: www.lauruslabs.com లో కూడా అందుబాటులో ఉంది.

**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్** కోసం
సం/-
**జి. వెంకటేశ్వర రెడ్డి**
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 08 మే, 2025

సంపాదకీయం

# వికృత సంతతి!

ప్రకృతి వనరులను అడ్డగోలుగా చెరబట్టి, ఇష్టానుసారం విక్రయించి, కోట్లాది రూపాయల అక్రమార్జనకు, ఆ క్రమంలో అనేక అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ గాలి జనార్ధనరెడ్డికి, అతడి సహ నిందితులకు ఎట్టకేలకు జైలుశిక్ష ఖరారు కావడం ముదావహం. ఇరవై ఏళ్ల క్రితమే జరిగిన గనుల స్వాహాయణంలో ఇన్నేళ్ళ తరువాతనైనా నేరాన్ని రుజువు చేయడం, శిక్ష విధించటం ఆహ్వానించదగ్గది. నయా ఉదార విధానాలు సమాజంలోకి చొప్పించిన నీచమైన ఆర్థిక సంస్కృతికి, విలువల పతనానికి గాలి జనార్ధనరెడ్డి ఉదంతం ఒక ఉదాహరణ. తమ వ్యాపార వ్యవహారాలకు అధికారాన్ని వెన్నుదన్నుగానే వాడుకుంటున్న స్వార్థ సంతతే నేడు పాలకవర్గ పార్టీల్లో అధికంగా కనిపిస్తోంది. అత్యంత వేగంగా, అమానవీయంగా దోచుకోవటమే గొప్పగా ప్రాచుర్యం పొందుతున్న ఉదారవాద ఆర్థిక విధానాల పర్యవసానం ఇది!

ఎన్ని దొంగదారులు తొక్కయినా ఆర్థికంగా ఎదగటమే పరమావధిగా పెట్టుకున్న నీతిరహిత ప్రస్థానానికి ప్రతినిధి గాలి జనార్ధనరెడ్డి. ప్రజల నుంచి డిపాజిట్ల సేకరణ మొదలు చిట్‌ఫండ్ నిర్వహణ వరకూ; మైనింగ్ రంగంలోకి దిగటం మొదలు అడ్డగోలుగా తవ్వకాలు సాగించటం వరకూ ఎక్కడా నియమ నిబంధనలు పాటించలేదు. డబ్బుతో ఎవరినైనా కొనొచ్చు ఏదైనా చేయొచ్చు అన్న దుర్నీతిని పాటించి, అంతకంతకూ ఎదిగిపోయాడు. బంగారపు కుర్చీలు, కంచాలూ గ్లాసులూ; సొంతంగా హెలికాప్టర్లు తదితర అంతులేని సంపద ప్రదర్శనతో ధగధగలాడిపోయాడు. తాను బొక్కిన దానిలో కొంత దేవుళ్లకు బంగారు కిరీటాలూ, భూరి విరాళాలుగా సమర్పించాడు. కర్ణాటకలో బిజెపికి, ఆంధ్రప్రదేశ్‌లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డికి సన్నిహితుడిగా మారిపోయి, ఓబుళాపురం ఇనుప ఖనిజ గనుల్లో పాగా వేశాడు. పేరుకు 69 హెక్టార్ల విస్తీర్ణాన్ని లీజుకు తీసుకొని, అంతకు మూడింతల విస్తీర్ణంలో ఇష్టానుసారం తవ్వకాలు సాగించాడు. అడ్డొచ్చిన ఆలయాన్ని తవ్వి పారేసి, ఆంధ్రా - కర్నాటక సరిహద్దులను సైతం చెరిపేశారు. అధికారులు చూస్తుండగానే, ప్రభుత్వం గమనిస్తుండగానే నిరాటంకంగా ఈ పర్యావరణ విధ్వంసం, ఖనిజ కైంకర్యం సాగిపోయింది! లీజుకు తీసుకున్న గనుల్లో 40,367 టన్నుల ఖనిజాన్ని మాత్రమే తవ్విన మైనింగ్ కంపెనీ - 1.97 లక్షల టన్నుల మేర ఎగుమతి చేసిందని దర్యాప్తు సంస్థ సిబిఐ లెక్క తేల్చింది! అక్రమ తవ్వకాల పరిధి, ఖనిజ నిధి ఎంతో దీనినిబట్టే అర్థం చేసుకోవొచ్చు.

అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు వారి తైనాతీల కోసం ఎంతటి అక్రమానికి తెగించినా - అధికారులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ఒత్తిళ్ళకు, ముఖస్తుతులకు, ప్రలోభాలకు గురైతే ఏమవుతుందో ఈ కేసులో చిక్కుకున్న రాజగోపాల్, శ్రీలక్ష్మి వంటి ఉన్నతాధికారులే సాక్ష్యం. అవినీతిపరులకు, అక్రమార్కులకు అధికారం ఇచ్చినా, లోబడినా మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తారనటానికి ఈ కేసులో అనేక ఉదాహరణలు కనిపిస్తాయి. గాలి జనార్ధనరెడ్డికి బెయిలు కోసం జడ్జికి కోట్లాది రూపాయలు ఇచ్చేందుకు మంతనాలు జరిపారు. రాజకీయ దన్ను కోసం బిజెపి అధిష్టానానికి జనార్ధనరెడ్డి కోట్ల రూపాయలు ముట్టజెప్పి, ఆ పార్టీలో చేరినట్టు ప్రచారంలో ఉంది. తానొక శుద్ధపూసనని చెప్పుకునే బిజెపి అవినీతిపరులకు ఆశ్రయం ఇవ్వటం చాలా రాష్ట్రాల్లో జరుగుతున్న తంతే! అవినీతి - రాజకీయం, మతోన్మాదం - కార్పొరేట్లు చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్న వర్తమాన దృశ్యం దేశ భవిష్యత్తుకు అన్ని విధాలా ప్రమాదకరం!

తాము చేసే మోసాలు, అక్రమాల నుంచి రక్షణ పొందటానికి కొందరు రాజకీయాలను ఒక కవచంగా వాడుకోవడం మనం చూస్తున్నాం. అత్యధికమంది నేరస్థులు ఆశ్రయం పొందుతున్న పార్టీ బిజెపి అని గత సార్వత్రిక ఎన్నికల వేళ అభ్యర్థుల అఫిడవిట్ల ఆధారంగా ఒక స్వచ్ఛందసంస్థ బయటపెట్టింది. రాజకీయ ప్రభావాలకు అతీతంగా అవినీతి వ్యవహారాలపై వెంటనే తేల్చగలిగితే - ఆర్థిక నేరాలు తగ్గుతాయి. ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం పెంపొందుతుంది. ఏ రాజకీయ నాయకుడి మీదనైనా ఆర్థిక నేరాలు నమోదైనప్పుడు - ఎలాంటి ఆటంకమూ లేకుండా త్వరితగతిన దర్యాప్తూ, విచారణ సాగాలి. దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికంగా, స్వతంత్రంగా వ్యవహరించాలి. కార్పొరేట్ల ప్రయోజనాలే ప్రధాన విధానంగా నడుస్తున్న ప్రస్తుత వ్యవస్థను సమూలంగా మార్చితేనే - ఇలాంటి ఆచరణ సాధ్యమవుతుంది!

మంచి మాట



ప్రపంచాన్నే కాదు, మనల్ని గురించి కూడా అర్థం చేసుకోనీకుండా అడ్డగించే సంకుచిత మత దృక్పథం నుంచి, లోకాతీత పారలౌకిక భ్రమల్లో నుంచి మనం బయటపడాలి. వర్తమానంతో, ఈ జీవితంతో, ఈ ప్రపంచంతో, మన చుట్టూ ఆవరించి ఉన్న ఈ ప్రకృతితో పోరాడాలి.

**- జవహర్‌లాల్ నెహ్రూ**
భారత తొలి ప్రధాని.

# అమరావతి-విశ్వశ్రేణి కార్పొరేట్ రాజధాని!

విశ్లేషణ



డా॥బి. గంగారావు

మే రెండవ తేదీన అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభం పేర రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులను మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ ప్రచార ఆర్భాటంతో ఈసారైనా రాజధాని నిర్మాణానికి మోడీ నిధులు ప్రకటిస్తారని ప్రజలు భావించారు. కానీ మాటలతోటే సరిపెట్టారు. వాస్తవంగా ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం అమరావతి రాజధాని నిర్మాణానికి ముఖ్యంగా శాసనసభ, సచివాలయం, హైకోర్టు, వివిధ విభాగాల కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు, గృహ కల్పన సదుపాయాలు మొదలగు వాటికి అవసరమైన నిధులు కేంద్రం ఇవ్వాలి. కానీ ఈ పదకొండేళ్ల కాలంలో రాజధాని నిర్మాణానికి కేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చింది. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. కేవలం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, హడ్కో ద్వారా రూ. 31 వేల కోట్లు రుణం ఇప్పించి చేతులు దులుపుకుంది.

ప్రధాని రాజధాని పనులు పున:ప్రారంభం ఎలా ఉన్నా అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధులివ్వక పోవటాన్ని నయా ఉదారవాద విధానాల అమలులో భాగంగా మనం చూడాలి. ఈ విధానాలకు నమూనాగా అమరావతి రాజధాని నిర్మాణం రూపుదిద్దుకోబోతున్నదనేది అర్థం చేసుకోవాలి. ఇప్పటికే భారత దేశంలో అక్కడక్కడా ఈ విధానాల్లో భాగంగా కొన్ని చిన్న చిన్న నగరాలు నూతనంగా నిర్మాణం కాబడ్డాయి. లావాస, ధోలేరా, గిఫ్ట్ వంటివి ముఖ్యమైన చిన్న నగరాలు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కార్పొరేట్ పెట్టుబడితో నిర్మించబడ్డ ప్రైవేట్ నగరాలివి. ప్రభుత్వం కేవలం కొన్ని నామమాత్ర పరిపాలనా కార్యక్రమాల్లో మాత్రమే వీటిలో భాగం పంచుకుంటుంది. ఇక పెద్ద పెద్ద గేటెడ్ కమ్యూనిటీలను పెద్ద పెద్ద నగరాల్లో మనం చూస్తున్నాం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక కేంద్రాలు, కారిడార్లకు అనుసంధానంగా సమీకృత టౌన్‌షిప్‌ల నిర్మాణానికి కూడా ప్రయత్నం చేస్తున్నది. ఇవన్నీ ప్రైవేట్ పెట్టుబడితో నిర్మాణం జరుగుచున్నవే. భూమి దగ్గర నుండి అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం బాధ్యతగా వీటికి కల్పిస్తుంది. పరిపాలనా వ్యవస్థ మొత్తం ప్రైవేట్ వారి ఆధీనంలోనే ఉంటుంది.

> **అమరావతి పూర్తిగా మార్కెట్ ఆర్థిక నమూనాతో నిర్మాణం అవుతున్న కార్పొరేట్ రాజధాని. ఆర్థిక వృద్ధిని పెంచాలనే నయా ఉదారవాద దృక్పథం నుండి ఇది రూపుదిద్దుకొంటున్నది. అందువల్ల రాజధాని నిర్మాణానికి ... కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ల నుండి నిధులు కేటాయించే దానికన్నా అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల నుండి రుణ రూపంలో నిధులు సేకరించాలనేదే వ్యూహంగా వున్నది. దాంతో రాష్ట్ర విభజన చట్టం హామీలో పేర్కొన్న రాష్ట్ర రాజధాని నిర్మాణ వ్యయ బాధ్యత నుండి కేంద్రం తప్పకున్నది.**

భారత దేశంలో గత రెండు దశాబ్దాల నుండి పట్టణ సంస్కరణల పేర ఇప్పటికే ఉన్న అన్ని పౌర సేవలు, మౌలిక సదుపాయాలలోకి ప్రైవేట్ పెట్టుబడులను అనుమతించే విధానాల అమలుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే దేశంలో ఇప్పటివరకు ఎక్కడా ఒక రాష్ట్ర నూతన రాజధాని నిర్మాణం పూర్తిగా నయా ఉదారవాద విధానాల మార్గదర్శకత్వంలో జరగలేదు. ఇప్పుడు అమరావతి రాజధానే దేశంలో తొలి కార్పొరేట్ రాజధాని కాబోతున్నది.

అమరావతి రాజధాని నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పద్ధతే ఈ విధానం ప్రారంభానికి తొలి పక్రియగా పేర్కొనవచ్చు. దీనికి ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఏ.పి సి.ఆర్.డి.ఎ), అమరావతి కార్పొరేషన్ సంస్థ (ఎ.డి.సి)లను ఏర్పాటు చేశారు. మొత్తం ల్యాండ్ పూలింగ్ ద్వారా 34,390 ఎకరాలను సుమారు 28,740 మంది రైతుల నుండి సేకరించిన విషయం తెలిసిందే. ఇదికాక చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 53 వేల ఎకరాల భూమిని మొదటి దశలో సమీకరించారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రీడా మైదానాలు ఇలా మరికొన్ని ప్రాజక్టుల పేర రెండో దశలో మరో 44 వేల ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. రాజధాని నిర్మాణంలో భూసేకరణకు అంతం ఉండదు. ప్రైవేట్ పెట్టుబడుల ప్రయోజనాల కోసం నిరంతరం విస్తరించుకుంటూ పోతారు.

రాజధాని నిర్మాణంలో భూమి మొత్తం ఒక వ్యాపార సరుకుగా మార్చబడుతుంది. దీనికి అనుగుణంగానే రాజధాని 12 జోన్లుగా విభజించబడింది. పరిపాలన, నివాస, న్యాయ, వ్యాపార, ఎలక్ట్రానిక్స్, నాలెడ్జ్, ఆరోగ్య, క్రీడా, పర్యాటక ఇలా నవనగరాల పేర్లతో భూమి ప్రైవేట్ పెట్టుబడులకు కేటాయించబడుతున్నది. ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన రాజధాని పరిధి 217 చ.కి మీటర్లలో ముఖ్యమైన సీడ్ క్యాపిటల్ కేవలం 17 చ.కి మీటర్లు మాత్రమే. రెండో దశలో సేకరించాలనుకుంటున్న భూమిని కూడా పరిగణనలోకి తీసుకుంటే రాజధాని పరిధి రెట్టింపు అవుతుంది. దీనిని బట్టి రాజధాని భూమి ఏ స్థాయిలో మార్కెట్ సరుకుగా మారిందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు సి.ఆర్.డి.ఎ పరిధిని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలలో సుమారు 8,352 చ.కి మీటర్లకు విస్తరించారు.

కనుక అమరావతి పూర్తిగా మార్కెట్ ఆర్థిక నమూనాతో నిర్మాణం అవుతున్న కార్పొరేట్ రాజధాని. ఆర్థిక వృద్ధిని పెంచాలనే నయా ఉదారవాద దృక్పథం నుండి ఇది రూపుదిద్దుకొంటున్నది. అందువల్ల రాజధాని నిర్మాణానికి... కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ల నుండి నిధులు కేటాయించే దానికన్నా అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల నుండి రుణ రూపంలో నిధులు సేకరించాలనేదే వ్యూహంగా వున్నది. దాంతో రాష్ట్ర విభజన చట్టం హామీలో పేర్కొన్న రాష్ట్ర రాజధాని నిర్మాణ వ్యయ బాధ్యత నుండి కేంద్రం తప్పుకున్నది. నిర్మాణ ప్రారంభమైన తొలి దశ (2018) లోనే అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అమరావతి బాండ్స్ పేర రూ.2 వేల కోట్లు 10.32 శాతం వడ్డీతో సమీకరించిన విషయం తెలిసిందే. ఇలా అనేక రూపాల్లో ఈ అప్పుల సేకరణ కొనసాగుతుంది. అలాగే భూముల అమ్మకం ద్వారా పెద్ద ఎత్తున నిధులు సేకరించి నిర్మాణానికి వినియోగించడం మరో ముఖ్యమైనది. అయితే తీసుకొచ్చే రుణాలు తీర్చడం మాత్రం రాష్ట్ర ఖజానా బాధ్యతగా ఉంటుంది. అంటే ప్రజలు దీనికి మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.

ఇప్పుడు అమరావతి రాజధాని భూ కేటాయింపులు మొత్తం ప్రైవేట్ పెట్టుబడుల చుట్టూ వారి ప్రయోజనాలకు అనుగుణంగా కేటాయింపులు జరుగుచున్నాయి. వీటికి అనేక కొత్తకొత్త పేర్లు, సిటీలు సృష్టిస్తున్నారు. కోట్ల రూపాయల భూ రాయితీలు ఇస్తున్నారు. భూ చట్టాలను సరళతరం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు జరుగుతున్న పట్టణ ప్రణాళికకు నేడు రాజధాని ప్రాంతంలో అమలు చేస్తున్న దానికి ఏమాత్రం సంబంధం లేదు. దీనిని పూర్తిగా ప్రైవేటు పెట్టుబడుల ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాల విస్తరణ కేంద్రంగా అమలు చేస్తున్నారు. నగర జోనింగ్ నిబంధనలను రాజధాని నిర్మాణ విషయంలో మార్చేశారు. ఈ జోనింగ్ విధానం వ్యాపార వాణిజ్య పారిశ్రామిక కార్యకలాపాలను నియంత్రించదు. వీటి విచ్చలవిడి అరాచక చర్యలలో జోక్యం చేసుకోకుండా అచేతనంగా ఉంటుంది. అంతేకాకుండా పౌరుల జీవన కోణం, పర్యావరణం వంటి వాటికి ఈ జోనింగ్ వ్యవస్థలో ప్రాధాన్యత లేదు. కేవలం పెట్టుబడి ప్రయోజనాలతో పాటు ధనిక, ఉన్నత మధ్య తరగతి, వారి అవసరాలు, ప్రయోజనాల చుట్టూ పట్టణ ప్రణాళిక, జోనింగ్ విధానం మారింది. ప్రతి ప్రాజెక్టును ఈ విధానంతోనే రూపొందిస్తున్నారు. అమలులోకి తీసు కొస్తున్నారు.

> **నయా ఉదారవాద భావజాలంలో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతున్నది. ఇది ఎన్నటికీ ప్రజా రాజధాని కాదు. కాబోదు. అతి కొద్ది మంది సంపన్నులు, మధ్యతరగతి ప్రజలకు మాత్రమే ఇక్కడ జీవించే అవకాశం ఉంటుంది. వీరంతా ఖరీదైన వినియోగదారులు. సామాన్యులు, పేదలు, కింది సామాజిక తరగతులు అమరావతిలో జీవించడం కష్టం. ఇది ప్రభుత్వ కనుసన్నల్లో ఆధునిక పెట్టుబడి విధించే ఒక విధమైన సాంఘిక బహిష్కరణగా భావించవచ్చు.**

ప్రభుత్వ పాత్ర, దాని స్వభావం కూడా పూర్తిగా మారిపోతున్నది. మార్కెట్ సూత్రాలను అమలులోకి తీసుకు రావడం, వాటిని ప్రోత్సహించడం, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు, వాటితో పెనవేసుకొని అక్రమ బంధం కొనసాగించేందుకు చాలా చురుగ్గా పనిచేస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రైవేట్ పెట్టుబడికి పూర్తిగా రక్షకుడిగా మారిపోతున్నది.

అమరావతి నమూనాలోనూ, ప్రభుత్వ పాత్రలోనూ ప్రజల జీవనోపాధి, సామాన్యుల గృహ వసతి, సామాజిక అభివృద్ధి, సమ న్యాయం, ఆర్థిక అసమానతల నిర్మూలన వంటి వాటికి ప్రాధాన్యత లేదు. అటువంటి వాటికి అక్కడ స్థానమే ఉండదు. పేదవాడికి నివాస హక్కు ఉండదు సరికదా పౌరుల హక్కులు నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం శత్రుపూరిత వైఖరి తీసుకొని తలపడుతుంది. ప్రైవేట్ పెట్టుబడులకు శ్రామిక వర్గాల నుండి ఎలాంటి ఆటంకాలు ఎదురైనా సహించదు. అలాంటివి రాకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపడుతూ, అడుగడుగునా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నది.

వినియోగ ఆధారిత అభివృద్ధిగా సంపన్నులకు, ఉన్నతి మధ్యతరగతి వర్గాలకు అత్యంత విలాసవంతమైన ఆకాశహర్మ్యాలు నిర్మించబడుతున్నాయి. వీరికి అవసరమైన విధంగా అన్ని రకాల సౌకర్యాలు, పార్కులు, క్రీడా, రిక్రియేషన్ వంటివి చేపడుతున్నారు. ఇవన్నీ వ్యాపార సరుకులుగా నడపబడతాయి. మోడీ పున:ప్రారంభ సభలో ముఖ్యమంత్రి ఈ భావనతోనే అమరావతి స్వయంచాలక రాజధానిగా ఉంటుందని ప్రకటించారు.

అలాగే మంచి నీరు, పారిశుధ్యం, రవాణా, విద్యుత్, పౌర సేవలు, మౌలిక సదుపాయాలు వంటివి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పట్టణాల్లో వలే ఉండవు. ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించబడవు. ఇవి పూర్తిగా ప్రైవేటు శక్తుల అధీనంలో నిర్వహించబడతాయి. కొద్దిమంది గుత్తాధిపత్యంలోకి మారతాయి. వీటికి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పి.పి.పి), జాయింట్ వెంచర్, ప్రత్యేక ఉద్దేశ సంస్థ (స్పెషల్ పర్పస్ వెహికల్) ఇలా అనేక పేర్లతో ముసుగులు తొడుగుతారు. ఇప్పటికే ప్రారంభం అయ్యాయి.

అయితే అమరావతిలో మున్సిపల్ స్థానిక పరిపాలనా వ్యవస్థ ఎలా ఉంటుందనే ప్రశ్న కూడా ఉదయిస్తుంది. అమరావతి రాజధాని అనేది విశాఖపట్నం, విజయవాడ లేదా హైదరాబాద్ వలె అమరావతి మున్సిపల్ కార్పొరేషన్‌గా అమలులోకి తీసుకొస్తారా? లేదా? అనేది ప్రభుత్వం చెప్పటం లేదు. ఒకవేళ మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చినా ఇది ఆచరణలో నామమాత్రంగానే ఉంటుంది. పరిమితమైన అధికారాలు మాత్రమే కలిగి కేవలం పన్ను వసూళ్లకే పరిమితం కావొచ్చు. ఎందుకంటే భూమిపై అమరావతి కార్పొరేషన్‌కి ఎలాంటి అధికారం ఉండదు. ఈ భూమి మొత్తం ఇప్పుడు సి.ఆర్.డి.ఎ ఆధీనంలో ఉంది. నివాసాలన్నీ స్వయం పాలనతో భారీ గేటెడ్ కమ్యూనిటీలుగా రూపొందుతున్నాయి. ఇక మిగిలినవి గ్రామాలు. ఈ గ్రామాలు భవిష్యత్తులో ఇలానే కొనసాగుతాయని చెప్పలేం. ఈ నేపథ్యంలో మున్సిపల్ వ్యవస్థ ఏర్పడితే అది కేవలం ప్రైవేట్ పెట్టుబడికి రక్షకుడుగా ఉంటుంది.

కనుక నయా ఉదారవాద భావజాలంలో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతున్నది. ఇది ఎన్నటికీ ప్రజా రాజధాని కాదు. కాబోదు. అతి కొద్ది మంది సంపన్నులు, మధ్యతరగతి ప్రజలకు మాత్రమే ఇక్కడ జీవించే అవకాశం ఉంటుంది. వీరంతా ఖరీదైన వినియోగదారులు. సామాన్యులు, పేదలు, కింది సామాజిక తరగతులు అమరావతిలో జీవించడం కష్టం. ఇది ప్రభుత్వ కనుసన్నల్లో ఆధునిక పెట్టుబడి విధించే ఒక విధమైన సాంఘిక బహిష్కరణగా భావించవచ్చు. వేగంగా ప్రజా ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు, ఉమ్మడి ఆస్తులు, పౌర సేవలు అన్నీ ప్రైవేట్ శక్తుల అధీనంలోకి బదిలీ చేయబడతాయి. పట్టణ పరిపాలనా వ్యవస్థ, ప్రభుత్వ పాత్ర పూర్తిగా ప్రైవేటు పెట్టుబడికి అనుకూలంగా మారిపోతుంది.

ఇప్పుడు మరోసారి ప్రధాని మోడీని అమరావతికి తీసుకురావడం, ఈ పున:ప్రారంభ కార్యక్రమం చేపట్టడం...ప్రైవేట్ పెట్టుబడుల కేంద్రంగా అమరావతి నిర్మాణం అనే సంకేతాన్ని మరోసారి జాతీయ, అంతర్జాతీయ బడా పెట్టుబడులకు పరిచయం చేయడమే. దీనిని మోడీ-బాబు ఉమ్మడి పెట్టుబడిదారీ వ్యూహంగా చూడాలి.

**/ వ్యాసకర్త సెల్ : 9490098792 /**

# సామాన్యుడు శాస్త్రజ్ఞుడైన వేళ

**ప్రొ॥ యశ్‌పాల్**

అతడో పల్లెటూరి రైతు. అతనికి వున్నదల్లా ఓ పంపుసెట్టు. అదే అతని ప్రాణం, జీవనాధారం. దాని అంగాంగమూ అతనికి తెలుసు. దాని ప్రతి కదలికా అతని కనుసన్నల్లోనే జరుగుతుంది. అప్పుడప్పుడూ అది మొరాయిస్తుంది. అయితేనేం? దాన్ని బుజ్జగించి (మరమ్మతు చేసి) దారిలో పెట్టుకోవడం అతనికి చిటికెలో పని! ఆ రైతు కొడుక్కి పదేళ్లు. వాడికి ఈ పంపుసెట్టు పని అంటే మహా సరదా.

**జుగాడ్ ఇలా పుట్టింది...**

ఒకరోజు మన రైతు మెదడులో మెరుపులా ఓ ఆలోచన మెరిసింది. 'ఈ డీజిల్ పంపు సెట్టుని బండి చక్రాలకు జత చేస్తే ఎలా ఉంటుంది?' ఇదీ అతని ఆలోచన. వడ్రంగి దగ్గరికి వెళ్లి ఓ బండి చేయించాడు. చక్రాలకు టైర్లు తొడిగించాడు. పంజాబులో చెడిపోయిన సైనిక జీపులు కావలసినన్ని దొరుకుతాయి. వాటి నుంచి కొంత సామగ్రి సంపాదించాడు. ఇంకేం మన బండికి స్ప్రింగు, షాక్ అబ్జార్బర్లు, గేరు బాక్స్, క్లచ్, స్టీరింగ్ అన్నీ సమకూరాయి. ఇప్పుడు బండి చక్రాలకు పంపు సెట్టును ఓ బెల్టుతో మన రైతు అనుసంధానించాడు. అంతా కలిపి రూ.40 వేలు ఖర్చయింది. పదిమంది దీంట్లో ఎక్కవచ్చు. గంటకు 40 కిలోమీటర్లు పోతుంది. దీనికి 'మారుత' అనే పేరు పెట్టి మన రైతు గారు సకుటుంబంగా ఎక్కి 'చల్ చల్ బండి' అంటూ షికార్లు కొట్టసాగాడు.

ఇంకేముంది చూస్తుండగానే ఇది 'రైతు మోటారు'గా మారిపోయింది. రైతులందరూ ఇదే దారి పట్టారు. కొందరైతే ఈ వాహన నిర్మాణ కళాకౌశలం కరతలామలకం చేసుకొని నిపుణులైపోయారు! వాడుకలో దీనిపేరు జుగాడ్'గా స్థిరపడింది. పంజాబ్ నుండి హర్యానాకు, అక్కడి నుండి రాజస్థాన్‌కు పాకి పోయింది.

క్రమంగా ఈ 'పల్లెటూరు టాక్సీ' ధర కూడా తగ్గిపోయింది. సొంతదారులే రిపేర్లు చెయ్యడం నేర్చుకోవడంతో పోషణా పాలనా మరింత సులువై కంపెనీ వాహనాలకు కష్టకాలం వచ్చేసింది!

> **నేడు ఆయుర్వేద ఔషధాలు ఏ మహానుభావుల పేర్లతోనైనా చలామణి కావచ్చు. కానీ వాటిని వెతికి పట్టుకున్నదీ, పరీక్షించిందీ మన 'అనాగరిక ఆటవికులే' కదా! చెకుముకి నుంచి నిప్పు రాజేసిన వాడు, కొయ్య దుంగల నుంచి చక్రాన్ని దొర్లించిన వాడు సగటు మనిషి గాక మరెవడని గదా మనం గుర్తించాల్సింది? సమిష్టి జీవన పోరాటం నుంచి గాక ఇవన్నీ ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయి అని గదా మనం తర్కించాల్సింది.**

**తేనెటీగలతో మ్యాజిక్కు**

పాటియాలాలో మరో రైతు. అక్కడో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం వుంది. దాని సాయంతో అక్కడి రైతులు సంవత్సరానికి నాలుగు పంటలు పండిస్తున్నారు. అయినా 'సరిపోక' మన రైతు ఒకరోజు ఆ కేంద్రానికి వెళ్లి 'నేను మధ్యంతర పంటగా పొద్దు తిరుగుడు వేశాను' అని అక్కడి శాస్త్రజ్ఞులకు సెలవిచ్చాడు. వాళ్ళకి చిర్రెత్తుకొచ్చింది.

'ఆశపోతు అమాయక శిఖామణి' అనుకొని 'పొద్దుతిరుగుడు కూడా వేస్తే పక్షులు ఎక్కువై అసలు పంటకే మోసం వస్తుంది తెలుసుకో' అని మందలించారు. అందుకా రైతు 'ఇన్నాళ్ళ నుంచి వ్యవసాయం చేస్తున్నా. ఆ మాత్రం తెలీదా నాకు. అందుకే పొలంలో తేనెటీగలను కూడా పెంచుతున్నా' అని చెప్పి వాళ్ళని 'ఓరి పిచ్చి దద్దమ్మల్లారా' అన్నట్టు చూశాడు. 'తేనెటీగలు పక్షులకు ప్రత్యామ్నాయ ఆహారం ఇచ్చి పంట జోలికి పోకుండా చూస్తాయి'. దీనికి జవాబు దొరక్క, ఏ పి.హెచ్.డి కి దీన్ని ఎవరూ సబ్జెక్టుగా తీసుకున్న దాఖలా కనిపించక శాస్త్రజ్ఞులంతా జుట్టు పీక్కొన్నారు. రైతు మాత్రం నాలుగు పంటలు, పొద్దు తిరుగుడుతో పాటు కావలసినంత తేనె కూడా 'పండించుకున్నాడు'.

అంతా శ్రమైకజీవన ఫలం. ఇలాంటి కథలు ఎన్నైనా చెప్పొచ్చు. కానీ ఆదిమ మానవుడు గుహాంతరాల నుంచి ప్రస్థానం ప్రారంభించి, సహస్రాబ్దాలనూ సముద్రాలనూ దాటి ఇంత దూరం ప్రయాణించడమంతా ఎలా జరిగింది? సామాన్య మానవుడి శ్రమైక జీవనం, అనుభవ పాండిత్యం, వ్యవహార విజ్ఞానం, ఆలోచనా శైలి, పని నైపుణ్యం, కళా కౌశలం కంటే శాస్త్రాన్నీ, చరిత్రనూ ఇంత దూరం నడిపించిన శక్తులేమున్నాయి? మన ఇతిహాస పురాణ కావ్యాల రచయితలుగా పండితులుగా కొందరిని మనం చెప్పుకోవచ్చు. కానీ వీటి మూలాలను మనం ఈ అనామక సామాన్య మానవ జీవన స్రవంతుల నుంచి గాక ఎక్కడ వెతకాలి? ఈ ప్రశ్నలు మనల్ని వెంటాడుతాయి.

నేడు ఆయుర్వేద ఔషధాలు ఏ మహానుభావుల పేర్లతోనైనా చలామణి కావచ్చు. కానీ వాటిని వెతికి పట్టుకున్నదీ, పరీక్షించిందీ మన 'అనాగరిక ఆటవికులే' కదా! చెకుముకి నుంచి నిప్పు రాజేసిన వాడు, కొయ్య దుంగల నుంచి చక్రాన్ని దొర్లించిన వాడు సగటు మనిషి గాక మరెవడని గదా మనం గుర్తించాల్సింది? సమిష్టి జీవన పోరాటం నుంచి గాక ఇవన్నీ ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయి అని గదా మనం తర్కించాల్సింది. శాస్త్రం రెక్కలు తొడిగాక, పరిశోధనా సంస్థలు వెలిశాక, విశ్వ రహస్యాలను ఛేదించే రోజు వచ్చాక శాస్త్రమూ సగటు మనిషీ ఎవరికి వారైపోతున్నారా? ఈ సహస్రాబ్దపు మహా మేధావులెవరు? తత్వవేత్తలెవరు? పరిశోధకులెవరు? కళాకారులెవరు అని మనం చేసే సర్వేలలో ఈ సామాన్యులకు స్థానం ఎక్కడైనా దొరుకుతోందా?

**/'జనవిజ్ఞానం' సౌజన్యంతో/**

జ్ఞాపకం

**సోషలిస్టు క్యూబాకు సంఘీభావంగా...**

# ఇంటికో కేజీ బియ్యం



ఫైడల్ కాస్ట్రో క్యూబా అధ్యక్షునిగా ఉన్న సమయమది. క్యూబాలో వరి పంట పండదు. దేశమంతా కేవలం చెరకు తోటలే. అందువల్ల అక్కడ పంచదార ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దాంతో క్యూబా ప్రభుత్వం ప్రతి సంవత్సరం తమ పంచదారను భారతదేశానికి పంపిస్తుంది. భారత్‌లో చెరకు తోటలకన్నా వరి పంట ఎక్కువ. దేశంలో ఎటు చూసినా వరి పొలాలే మనకు కనిపిస్తాయి. అందువల్ల క్యూబా, మన దేశం నుండి బియ్యం తీసుకెళ్లి, వాళ్ల పంచదార మనకు పంపిస్తుంది. అమెరికా ప్రభుత్వం, క్యూబా మీద కక్షతో...క్యూబాకి బియ్యం పంపిణీ ఆపేయాలని భారత ప్రభుత్వం మీద ఆంక్షలు విధించింది. దానికి మన ప్రధాని పి.వి.నరసింహారావు బియ్యం సప్లయి ఆపేశారు.

ఆ సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) దేశంలోని ప్రజా సంఘాలన్నిటికీ ఒక గొప్ప కార్యక్రమం ప్రకటించింది. అదేమిటంటే దేశవ్యాపితంగా అన్ని రాష్ట్రాలలోనూ, పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలందరూ... ఒకే ఒక రోజు ఇంటింటికి తిరిగి ...ఒక కేజి బియ్యం సేకరించాలి. ఆ కార్యక్రమం ఎంతో ఉత్సాహంతో జయప్రదమైంది. లక్షల క్వింటాళ్ల బియ్యం సేకరించింది కమ్యూనిస్టు పార్టీ.

పశ్చిమ గోదావరి జిల్లా మహిళాసంఘంగా మేం కూడా భీమవరంలో, మా మహిళా నాయకురాలు అమరజీవి సావిత్రమ్మ నాయకత్వాన నలభై మందిమి నాలుగు దళాలుగా ఏర్పడి ఒకే ఒక్క రోజు 40 క్వింటాళ్ల బియ్యం సేకరించాం. ఎంతో ఉత్సాహంగా ఆ కార్యక్రమం జరిగింది. అప్పుడు మా మహిళా సంఘానికి ఇన్‌ఛార్జి రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్.ఎస్) గారు. ఆయనే మాకు ప్లాన్ ఇచ్చి ఆ బియ్యం సేకరణ కార్యక్రమం చేయించారు.

అప్పుడు కలకత్తా ఓడరేవు నుంచి రెండు ఓడల నిండా బియ్యం బస్తాలు నింపి జ్యోతిబసు ప్రభుత్వం క్యూబా పంపింది.

సోషలిస్టు క్యూబా, ప్రపంచ దేశాలకే మార్గదర్శిగా, ఏ దేశంలో ఏ కష్టం వచ్చినా మాతృమూర్తిగా ఆదుకుంటుంది. మహనీయుడు కాస్ట్రో అస్తమించినా నేటికీ ఆయన అడుగు జాడలలోనే క్యూబన్ ప్రభుత్వం నడుస్తోంది. కరోనా మహమ్మారి వచ్చినప్పుడు, శత్రుదేశమైన అమెరికాతో సహా అన్ని దేశాలకు మందులను, తమ డాక్టర్లను పంపించి సహకరించింది. క్యూబాలో పదవ తరగతి వరకు విద్య, వైద్యం అందరికీ ఉచితమే. మార్క్స్ మహనీయుని కలల పంట క్యూబా. ఆ గొప్ప దేశానికి జేజేలు.

**- అల్లూరి మన్మోహిని**

# భయాందోళనలో సరిహద్దు ప్రజలు

- పెద్ద ఎత్తున తరలివెళ్తున్న వైనం
- సురక్షిత ప్రాంతాలకు పయనం

**న్యూఢిల్లీ :** భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. ముఖ్యంగా, సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లలో ఈ పరిస్థితులు ఉన్నాయి. దీంతో పాక్‌కు ఆనుకుని ఉన్న ఈ రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలలో ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. పాఠశాలలు మూత పడ్డాయి. విమానాలను నిలిపివేశారు. పాక్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే టార్గెట్‌గా భారత భద్రతా దళాలు ఆపరేషన్ సిందూర్‌ను జరిపిన విషయం విదితమే. దీని తర్వాత పాక్ నుంచి ప్రతి ఘటన ఎదురయ్యే అవకాశమున్నట్టు అంచనా నేపథ్యంలో భారత్‌లోని సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు తమ ఇండ్లను విడిచి ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

**పంజాబ్‌లో...**

పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో.. హజారా సింగ్ వాలా, గట్టి రాజో కే, తిండివాలా, తపు గ్రామాల నుంచి కుటుంబాలు.. వృద్ధులు, మహిళలు, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించటం ప్రారంభించాయి. "ఆపరేషన్ సిందూర్ తర్వాత మా గ్రామంలో పరిస్థితి క్లిష్టంగా మారింది. పాక్ ప్రతీకారం తీర్చుకుంటుందని మేం భయపడుతున్నాం" అని జగ్గీర్‌సింగ్ ఆందోళనను వ్యక్తం చేశారు. తన కుటుంబాన్ని ముక్తసర్‌కు మార్చిన దర్శన్ సింగ్.. ట్రాక్టర్-ట్రాలీలతో వస్తువులను లోడ్ చేస్తున్నట్టు వివరించారు. కాగా, స్థానిక యంత్రాంగం ఇంకా ఖాళీ చేయాలని చెప్పనప్పటికీ.. ఇక్కడి ప్రజలు తరలివెళ్లుతుండటం గమనార్హం. పరిస్థితి మరింత దిగజారితే.. మేము కూడా ఇక్కడి నుంచి వెళ్లిపోతామని మరొక స్థానికుడు అన్నాడు. అమృతసర్ వంటి నగరాల్లో నిత్యావసరాలను నిల్వ చేసుకోవటానికి నివాసితులు పెద్ద ఎత్తున రావటంతో కిరాణా దుకాణాలు, పెట్రోల్ బంకులు కిక్కిరిసిపోయాయి. అమృతసర్, గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్‌లలో పాఠశాలలు మూతపడ్డాయి. పాక్‌లోని గురుద్వారా దర్బార్ సాహిబ్‌కు యాత్రికుల ప్రయాణాన్ని నిలిపివేసి.. కర్తార్‌పూర్ కారిడార్‌ను కేంద్రం నిరవధికంగా మూసివేసింది.

ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న పంజాబ్ అమృతసర్ జిల్లా రాజతల్‌లో చెట్టుకింద కూర్చున్న రైతులు

**రాజస్థాన్‌లో...**

రాజస్థాన్ సరిహద్దు జిల్లాల్లోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. జైసల్మీర్, బికనీర్, బార్మర్, శ్రీగంగానగర్‌లలో హై అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో స్కూళ్లు మూసివేయబడ్డాయి. శ్రీగంగానగర్ సమీపంలోని రైతులు సరి హద్దు నుంచి దూరంగా ఉండాలని సూచనలను అధికారులు చేశారు. పెట్రోలింగ్ పెరిగిందని స్థానికుడు ఒకరు తెలిపారు. జైసల్మీర్‌లోని వైమానిక రక్షణ వ్యవస్థలు పూర్తిగా యాక్టివేట్ చేయబడ్డాయి. పశ్చిమ రాజస్థాన్‌పై ఐఎఎఫ్ గాలింపులు కొనసాగుతున్నాయి.

**గుజరాత్‌లో...**

గుజరాత్‌లోని కచ్, బనస్కాంత, పటాన్ వంటి తీర ప్రాంత జిల్లాల్లో మెరైన్, పారామిలిటరీ దళాలు గస్తీని ముమ్మరం చేశాయి. ఈ ఉద్రిక్త కాలంలో ఎలాంటి చొరబాట్లూ జరగకుండా తాము జాగ్రత్తలు తీసుకుంటున్నామని బీఎస్‌ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. సుయిగామ్‌లో గ్రామస్తులు రాత్రిపూట లైట్లు ఆపేయాలని సూచించారు. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనన్న తీవ్రమైన ఆందోళనలు ఇక్కడి ప్రజలలో కనిపిస్తున్నాయి.

## మార్కెట్లలో ఉద్రిక్తతల భయాలు

సెన్సెక్స్ 400 పాయింట్లు పతనం ● కుప్పకూలిన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజీ

**ముంబయి :** భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లలో ఆందోళనలను రేకెత్తించాయి. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు బదులుగా పాక్ భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు పాల్పడుతోందనే రిపోర్టులు మార్కెట్లలో ప్రతికూలతను పెంచాయి. మరోవైపు భారత సైన్యం దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాలు దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడిని పెంచాయి. ముఖ్యంగా చివరి గంటలో అమ్మకాల వెల్లువ చోటు చేసుకోవడంతో గురువారం బిఎస్ఇ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం పతనమై 80,334.81కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం నష్టంతో 24,273.80 వద్ద ముగిసింది. నిఫ్టీలో మిడ్‌క్యాప్ 100 సూచీ 1.95 శాతం, స్మాల్‌క్యాప్ 1.43 శాతం చొప్పున పతనమయ్యాయి.

నిఫ్టీలో ఐటి, మీడియా రంగాలు మినహా అన్ని ప్రతికూలతలను ఎదుర్కొన్నాయి. ఆటో, ఎనర్జీ, ఎఫ్ఎంసిజి, రియల్టీ, లోహ, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్ తదితర రంగాలు 1 శాతం పైగా నష్టపోయాయి. సెన్సెక్స్30లో 26 సూచీలు నేల చూపులు చూశాయి. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్ షేర్లు స్వల్పంగా పెరిగాయి. ఎటర్నల్ (జొమాటో) 3.97 శాతం, ఎంఅండ్ఎం 3.36 శాతం, బజాజ్ ఫిన్ 2.19 శాతం, మారుతి సుజుకి 2.04 శాతం, టాటా స్టీల్ 2.19 శాతం చొప్పున అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

## వేసవిలో తాగునీటి కోసం ప్రత్యేక ప్రణాళికలు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

వేసవిలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని, పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చే కథనాలను పరిశీలించి, ప్రజల ఫిర్యాదులుగా పరిగణిస్తూ తక్షణమే స్పందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగంపై మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాల వారీగా వాటర్ వార్ రూమ్స్ ఏర్పాటు చేసిన క్రమంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర చర్యల కోసం రూ.28 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. క్లిష్టమైన ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయడం, ప్రైవేటు నీటి వనరులను అద్దెకు తీసుకోవడం, తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేయడం, సమ్మర్ స్టోరేజి ట్యాంకులు ఎప్పటికప్పుడు నింపడం, నీటి సరఫరా వ్యవస్థలు, చేతి పంపులకు మరమ్మతులు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## గూగుల్‌లో మళ్లీ ఉద్వాసనలు

**శాన్‌ఫ్రాన్సిస్కో :** టెక్ దిగ్గజం గూగుల్ ఈ ఏడాదిలో వరుసగా రెండో సారి ఉద్యోగులపై కన్నెర్ర చేసింది. పునర్‌వ్యవస్థీకరణ చర్యలో భాగంగా సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపించినట్లు సమాచారం. తమ ఖాతాదారులకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఈ సర్దుబాట్లు తప్పడం లేదని గూగుల్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియాలో రిపోర్టులు వస్తోన్నాయి. గడిచిన ఏప్రిల్‌లోనే తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను కంపెనీ తొలగించింది. గతేడాది డిసెంబరులోనూ మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి ఉద్వాసన పలికింది. వరుస తొలగింపులు ఆ సంస్థలో పని చేస్తోన్న ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతోంది.

## కెనరా బ్యాంక్ లాభాల్లో 33 శాతం వృద్ధి

Canara Bank

**బెంగళూరు :** ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 33 శాతం వృద్ధితో రూ.5,002.66 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.3,757.23 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో బ్యాంక్ మొత్తం వడ్డీ ఆదాయం 28,807 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ4లో 7.62 శాతం పెరిగి రూ.31,002.04 కోట్లకు పెరిగింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు ఏకంగా 2.94 శాతానికి తగ్గాయి. 2024 మార్చి ముగింపు నాటికి జిఎన్‌పిఎ 4.23శాతంగా ఉంది. నికర ఎన్‌పిఎలు 1.27 శాతం నుంచి 0.70 శాతానికి దిగివచ్చాయి. గ్లోబల్ డిపాజిట్లు 11.01 శాతం పెరిగి రూ.14,56,883 కోట్లకు చేరినట్లు ఆ బ్యాంక్ వెల్లడించింది.

## కసిరెడ్డి రాజ్ రిమాండ్‌పై జోక్యానికి హైకోర్టు నిరాకరణ

**ప్రజాశక్తి-అమరావతి**

మద్యం కొనుగోళ్ల కేసులో తన కొడుకు కసిరెడ్డి రాజ్‌కు రిమాండ్ విధిస్తూ కింది కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ కసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఎసిబి ప్రత్యేక కోర్టు జారీ చేసిన రిమాండ్ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ కుంభజడల మన్మథరావు ధర్మాసనం గురువారం తీర్పు చెప్పింది.

## పిడబ్ల్యుసిలో 1500 మందిపై వేటు

**వాషింగ్టన్ :** ప్రముఖ ఆడిటింగ్ సంస్థ ప్రైస్ వాటర్‌హౌజ్ కూపర్స్ (పిడబ్ల్యుసి) తమ 1,500 మంది ఉద్యోగులపై వేటు వేసింది. ఈ ఉద్యోగుల తొలగింపు దాని మొత్తం సిబ్బందిలో 2 శాతంగా ఉంది.

## సామ్‌సంగ్ నుంచి నియో క్యూఎల్ఇడి టివిలు

**న్యూఢిల్లీ :** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా 2025 శ్రేణి నియో క్యూఎల్ఇడి 8కె, నియో క్యూఎల్ఇడి 4కె, ఒఎల్ఇడి, ది ఫ్రేమ్ టీవీలను మార్కెట్లోకి విడుదల చేసినట్లు వెల్లడించింది. వీటి ధరల శ్రేణి రూ.49,490-రూ.11 లక్షలుగా ఉందని పేర్కొంది. కొత్త తరం టివిల్లో ఎఐ సాంకేతికత సహా పలు అధునాతన ఫీచర్లున్నాయని ఆ కంపెనీ సీనియర్ డైరెక్టర్, హెడ్ (విడి విభాగం) విప్లేశ్ దంగ్ తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా 55 అంగుళాలు, అంతకంటే పెద్ద తెర టివిలపై దృష్టి పెట్టామన్నారు. ఈ ఏడాది అమ్మకాల్లో రెండంకెల వృద్ధిని అంచనా వేస్తున్నామన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**
**(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)**

**ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీత : 1ఎ)** మెస్సర్స్ జి.యం.కె. కాటన్ ట్రేడర్స్, కేరాఫ్, మెస్సర్స్. పార్వతి పరమేశ్వర కాటన్ ట్రేడర్స్, డి.నెం. 1141/1 & 2, ఇందిర ప్రియదర్శని కాలని, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా, ఎపి - 522003. **1 బి) మెస్సర్స్ జి.యం.కె. కాటన్ ట్రేడర్స్,** కేరాఫ్ : జై శ్రీ రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చింతపల్లిపాడు రోడ్డు, కుర్నూతల, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఎపి. **1సి) శ్రీ గండికోట మల్లిఖార్జున రావు,** (ప్రొప్రయిటర్), డి.నెం. 8-13-61, 11వ లైన్, నెహ్రూనగర్, గుంటూరు, ఎపి - 522001. **సహ-ఋణగ్రహీత / హామీదారులు : 2ఎ) శ్రీమతి కర్నాటి రమాదేవి,** భర్త : గండికోట మల్లిఖార్జునరావు, డి.నెం. 8-13-61, 11వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు - 522001. **2బి) శ్రీమతి గుత్తికొండ లింగమ్మ,** భర్త : మాల్యాద్రి, డి.నెం. 8-12-19/1, 9వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు - 522001. **2సి) శ్రీ గండికోట రమేష్‌బాబు,** తండ్రి : మాల్యాద్రి, డి.నెం. 8-12-19/1, 9వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు - 522001. **2డి) శ్రీ గండికోట సుబ్రహ్మణ్యం,** తండ్రి : మాల్యాద్రి : డి.నెం. 8-3-213/బి, బుచ్చయ్య తోట, 5వ లైన్, నెహ్రూనగర్, మసీదు వెనుక, గుంటూరు - 522001. **2ఇ) శ్రీ జయంతి లాల్** (హామీదారు) తండ్రి : తేజరాజ్ జై, డి.నెం. 24-9-114, 1వ అంతస్తు, రాయబహదూర్ మేడ, ఆర్.అగ్రహారం, గుంటూరు - 522004.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ జి.యం.కె. కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేదీ. 06-06-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 29-09-2020** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06-06-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

**షెడ్యూల్ ఆస్తి**

**తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి :**

1. ఆసికి యజమాని శ్రీ గండికోట లింగమ్మ గారి పేరిట పాత గుంటూరు, నెహ్రూనగర్, 9వ లైన్, కొత్త వార్డు నెం. 12, పాత వార్డు నెం. 5, పాత డోర్ నెం. 8-12-19/1, కొత్త డోర్ నెం. 39-6-525, డి.నెం. 421 వద్ద 244 చ॥గ॥ల విస్తీర్ణంలోని గల రెసిడెన్షియల్ ప్లాట్స్ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8719/1992, డీడ్ తేది : 16-09-1992) **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : బండ్ల సాంబయ్య గారి ఆస్తి, **తూర్పు** : మున్నంగి వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర** : పిట్టంశెట్టి లోకేశ్వరరావు గారి ఆస్తి.
2. ఆస్తికి యజమాని అయిన శ్రీ జి. మల్లిఖార్జునరావు గారి పేరిట గుంటూరు, నెహ్రూ నగర్, కొత్త గుంటూరు రైల్వే స్టేషన్ రోడ్డు, విదుటి డోర్ నెం. 39-3-208, డి.నెం. 415/బి వద్ద 270 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్స్. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9436/2002 & 9437/2002, డీడ్ తేది : 27-12-2002) **ఉత్తరం** : కె. వసంతరావు గారి ఆస్తి, **దక్షిణం** : మున్సిపల్ రోడ్డు, **తూర్పు** : పట్టీల తులసమ్మ గారి ఆస్తి, **పడమర** : పట్టీల తులసమ్మ గారి ఆస్తి.

తేది : 07-05-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**
**(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)**

**ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీమతి నేలకుదిటి నిర్మల,** భర్త: శంకరరావు, డోర్ నెం.6-95, ఉమా శంకర్ నగర్, 1వ లైన్, కామయ్య తోపు, కానూరు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా, ఏపి-520007. **2. శ్రీ. నేలకుదిటి శంకరరావు,** తండ్రి: తిరుమలయ్య, డోర్ నెం. 6-95, ఉమా శంకర్ నగర్, 1వ లైన్, కామయ్య తోపు, కానూరు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా, ఏపి-520007. **3. శ్రీమతి నేలకుదిటి నిర్మల,** భర్త: శంకరరావు, డోర్ నెం.2-105, ఫ్లాట్ నెం. 505, ఏ-బ్లాక్, జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, అభినవ్ ఎన్‌క్లేవ్ వెనుక, బల్లెం వారి వీధి, రామవరప్పాడు, విజయవాడ-521108. **4. శ్రీ. నేలకుదిటి శంకరరావు,** తండ్రి: తిరుమలయ్య, డోర్ నెం.2-105, ఫ్లాట్ నెం. 505, ఎ-బ్లాక్, జెపి ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, అభినవ్ ఎన్‌క్లేవ్ వెనుక, బల్లెం వారి వీధి, రామవరప్పాడు, విజయవాడ-521108. **5. శ్రీమతి నేలకుదిటి నిర్మల,** భర్త: శంకరరావు, డోర్ నెం. 54-16-3/8ఏ, సునోర్చిడ్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 44, 4వ క్రాస్ రోడ్డు, రోడ్డు నెం.3, లయోలా గార్డెన్స్, విజయవాడ, కృష్ణాజిల్లా-520008. **6. శ్రీ. నేలకుదిటి శంకరరావు,** తండ్రి: తిరుమలయ్య, డోర్ నెం. 54-16-3/8ఏ, సునోర్చిడ్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం 44, 4వ క్రాస్ రోడ్డు, రోడ్డు నెం.3, లయోలా గార్డెన్స్ గార్డెన్స్, విజయవాడ, కృష్ణాజిల్లా-520008.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి నేలకుదిటి నిర్మల కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.02-01-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.13-03-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

**షెడ్యూల్ ఆస్తి**

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

**షెడ్యూల్-ఎ:** విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామ పంచాయితీలోని ఆర్.ఎస్. నెం. 126/14 లోని మొత్తం 1573.87 చ.గ.లలో 20.17 చ.గ.ల విస్తీర్ణంలో గల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా భూమికి **హద్దులు: తూర్పు:** అభినవ ఎన్‌క్లేవ్ యొక్క ఆస్తి, **దక్షిణం:** శివకోటి వెంకట రమణ గారి ఆస్తి కొంతవరకు, పెరుగు వెంకటేశ్వర రావు గారి ఆస్తి కొంతవరకు మరియు ఉత్తర మరియు పడమర దిశలలో త్రిభుజాకారపు భాగం, **పడమర:** దావులూరు సుదర్శన రావు మరియు ఇతరుల యొక్క దారి, **ఉత్తరం:** తుమ్మల రాంబాబు గారి ఆస్తి. **షెడ్యూల్-బి:** షెడ్యూల్-ఎ ఆస్తిలో నిర్మించిన జెపి ట్విన్స్ అపార్ట్‌మెంట్స్‌లోని బ్లాక్-ఎ లో ప్లింత్ ఏరియా 925.00 చ.అ.లు కామన్ ఏరియా మరియు బాల్కనీతో సహా మరియు 22 చ.అ.ల పార్కింగ్ స్థలం, నీరు, డ్రైనేజీ, మార్గం మరియు మెట్లు మొదలైన సాధారణ సౌకర్యాలతో సహా గల ఫ్లాట్ నెం. 505కు **హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** లిఫ్ట్ మరియు శూన్యాకాశము, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 28-04-2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**
**(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)**

**ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: శ్రీ బాజీ షేక్,** తండ్రి: ఖాసిం, 2-20, ఇందిరా నగర్, పోరంకి, విజయవాడ, కృష్ణా-520007, ఆంధ్రప్రదేశ్.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ బాజీ షేక్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.04-12-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.26-02-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-12-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

**షెడ్యూల్ ఆస్తి**

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

**షెడ్యూల్-ఏ:** కృష్ణాజిల్లా, ఎస్.ఆర్.ఓ పటమట, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 122/1ఏ, ప్లాట్ నెం.9లో 288.88 చ.గ.ల విస్తీర్ణంలో 45.97 చ.గ.ల అవిభక్త, పేర్కొనబడని ఉమ్మడి స్థలంకు హద్దులు: **తూర్పు:** 30.0 అడుగుల వెడల్పు పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** చల్లగుళ్ళ హైమావతి గారి ఆస్తి, **పడమర:** కానూరు మధుసూదన్‌రావు గారి ఆస్తి, **ఉత్తరం:** అడుసుమిల్లి రమాదేవి గారి ఆస్తి. **షెడ్యూల్-బి:** కృష్ణాజిల్లా,ఎస్.ఆర్.ఓ పటమట, పెనమలూరు మండలం, కానూరు గ్రామపంచాయితీ, షెడ్యూల్-ఏ లో నిర్మించిన శారదా నిలయం, రెండవ అంతస్తు 120 చ.అడుగుల విస్తీర్ణం మరియు 100 చ.అడుగుల కార్ పార్కింగ్, 1100 చ.అడుగుల ప్లింత్ ఏరియా, బాల్కనీతో సహా గల ఫ్లాట్ నెం.ఎస్.ఎఫ్-1కు హద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 05-05-2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



AUTHUM
**ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 707, రాజేంద్ర సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్డు, నారీమణ్ పాయింట్, ముంబై-400 021.
శాఖ కార్యాలయం : 6-3-248/బి/1, ధృవ ఆర్కేడ్, 3వ అంతస్తు, రోడ్డు నం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(2) ప్రకారం) **స్వాధీనతా నోటీసు**

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఎన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్("ఎఐఐఎల్") (తేది : 10.05.2024 ఎఐఐఎల్ వైడ్ ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వుకు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఆర్‌సిఎఫ్‌ఎల్") నుండి రుణ వ్యాపారం యొక్క విభజనను అనుసరించి రిజల్టింగ్ కంపెనీ) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క (రూల్ 3) తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని దానిపై వడ్డీతో తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("ఎఐఐఎల్") కు మొత్తాన్ని దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతల పేరు లోన్ అకౌంట్ నం. | డిమాండ్ నోటీసుల తేది | స్వాధీనతా తేది/ స్వాధీనతా స్థితి | డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| 1. | లోన్ నం.: RHAHVIJ000061977<br>1. వేములపల్లి పవన్ కుమార్,<br>2. వేములపల్లి మాధవి | 20-08-2024 | 07.05.2025 లాంఛనప్రాయ స్వాధీనత | 31.07.2024 నాటికి రూ.43,68,386.00/- (నలభై మూడు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) |

ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్.ఆర్.ఓ. పరిధి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్లాట్ నం.304, 8వ లైన్ ఎన్.జి.ఓ'స్ కాలనీ (వేణుగోపాల్ నగర్) లో ఉన్న డో.నం.26-44-290 వద్ద, డో.నం.123, 124 లో "మహిత ఎన్‌క్లేవ్" పేరు మరియు శైలితో నిర్మించబడిన గ్రూప్ హౌసింగ్‌లోని 1వ అంతస్తులో ఫ్లాట్ నం.201 తో ప్లింత్ ఏరియా 979.0 చ.అ.లు. తోపాటు సాధారణ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో ఇతర ఉమ్మడి సౌలభ్య హక్కులు మరియు సౌకర్యాలతో నీటి పంపు కనెక్షన్, మెట్లకేస్ మొదలైనవి., అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు వాటా పరిధి 36.4 చ.గ.లు. లేదా 30.43 చ.మీ.లు. మొత్తం నిర్మాణ పరిధి 364 చ.గ.లు. లేదా 303.34 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లు.

తేది : 09.05.2025
ప్రదేశం : ఎన్.జి.ఓ'స్ కాలనీ
అధీకృత అధికారి
ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనికీయ వాల్ స్ట్రీట్, అంధేరి- కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబై-400093.

**డిమాండ్ నోటీసు**

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567 మా నమోదిత కార్యాలయం ఉంది మరియు వివిధ ప్రదేశాలలో దీని శాఖ కార్యాలయాలు ఉన్నాయి, కంపెనీల యాక్ట్ 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై యాక్ట్ గా సూచించబడుతుంది) యొక్క సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1) యొక్క క్లాజ్ (ఎమ్) యొక్క సబ్ క్లాజ్ (4) అర్థం ఆర్థిక సంస్థ నం.ఎస్.ఓ.3466 (ఇ)తో చదువుతూ నిర్మాణం మరియు / లేదా నివాస యూనిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది మరియు దిగువ కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీతలు ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ నుండి రుణం పొందినట్లు పేర్కొన్న చార్ట్ తేది 18 డిసెంబర్, 2015న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ద్వారా జారీ చేయబడింది మరియు ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ గా ఉన్న ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సర్ఫేసీ యాక్ట్ క్రింద, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 2తో చదువుతూ సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తంతో పాటు దానిపై తదుపరి వడ్డీతో చెల్లించమని రుణగ్రహీత/సహ రుణగ్రహీతలను పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే వివిధ కారణాల వల్ల కొందరికి నోటీసులు అందజేయలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కొరకు ఈ పబ్లిక్ నోటీసు ద్వారా పేర్కొన్న రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/ ఎల్ఎఎన్/శాఖ | సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీసు పంపిన తేది మరియు బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | నల్లమోతు నసీమ, నల్లమోతు చంటి/ MHL00310032201/ విజయవాడ | డో.నం.9-76, మూల్యాంకనం నం.1096, ఆర్.ఎస్.నం.493/2 విస్తీర్ణం 96.8 చ.గ.లు. వెల్వడం గ్రామం, వెల్వడం గ్రామ పంచాయతీ, మైలవరం మండలం, మైలవరం ఎస్ఆర్ఓ, పి.ఓ. మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ : 521230. తూర్పు : కోట జార్జి ఇంటి నుండి 5 అ.లు. వెడల్పు మార్గం, పడమర : ఆరేపల్లి గోపిరాజు ఇల్లు, దక్షిణం : నల్లమోతు నాగరాజు ఇల్లు, ఉత్తరం : పొన్నూరు బాబూరావు ఇల్లు. | 11-04-2025 | 16-04-2025 & Rs.428291/- |

గమనిక, ఈ నోటీసును ప్రచురించిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు వ్యతిరేకంగా ఇక్కడ చూపిన మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని పిలుస్తూ పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా చట్టం మరియు ఇక్కడ రూపొందించిన నియమాల క్రింద సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు ఆస్తులపై సెక్యూరిటీ ఇంట్రస్ట్ అమలు చేయడం కోసం ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సెక్షన్13(4) ని తీసుకోవలసి ఉంటుంది. సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8)లో వివరించిన విధంగా విక్రయం, పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రిడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/ లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోగలరు.

తేది : 09.05.2025, ప్రదేశం : విజయవాడ, ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్ చిరునామా: నెం. 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007, ఫోన్ నెం. 0863-2333064, మొబైల్: 7625079146,
ఇ-మెయిల్: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద

**వీరికి: 1) శ్రీ షేక్ మహబూబ్ సుబాని (ఋణగ్రహీత),** డి.నెం. 5-53, ప్రత్తిపాడు, గుంటూరు-522019, గుంటూరు జిల్లా, **2) శ్రీమతి నూర్ బాసా షేక్ ఇంతియా, (సహ-రుణగ్రహీత),** డి.నెం. 5-53, ప్రత్తిపాడు, గుంటూరు-522019, గుంటూరు జిల్లా.
మీ లోని నెం.2 చెందిన ఈ క్రింది తెలిపిన ఆస్తిని తనఖా ఉంచి మీలోని నం.1 & 2 అయిన మీరు మా శాఖ నుండి స్థలం కొనుగోలు కొరకు ఋణం పొందినారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి మీరు **రూ.7,50,579/- (రూపాయలు ఏడు లక్షల యాభై వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే)** లు బకాయి అయినారు మరియు తేది: 02-05-2025 నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

**తనఖా పెట్టిన ఆస్తి షెడ్యూలు:**

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, నల్లపాడు ప్రాంతంలో అంకిరెడ్డిపాలెం శివారు, చల్లావారిపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం వద్ద ఎ. 0-60 సెంట్ల భూమిలో 43 చ.గ.ల విస్తీర్ణం కలిగిన డి.నెం. 853 యావదాస్తి. సైట్ యొక్క సరిహద్దులు: **తూర్పు:** సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి మరియు జి సాంబి రెడ్డికి చెందిన ఆస్తి - 08'00", **దక్షిణం:** ఎస్. ఏడు కొండులకు చెందిన ఆస్తి 48'00", **పడమర:** గ్రామ పంచాయితీ బజారు - 08'00", **ఉత్తరం:** ఎస్. సాంబయ్యకు చెందిన ఆస్తి - 48'00". పై **సరిహద్దులలో 43 చ.గ.లు లేదా 36.12 చ.మీ.ల విస్తీర్ణం గల సైట్.**

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మీకు రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపబడినది, కానీ అది అందజేయబడకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీత/ల యొక్క తెలిపిన ఆఖరి చిరునామా ఆవరణములలో ఈ నోటీసులు అతికించడమైనది. కావున ఈ పత్రికా ప్రచురణ చేయడమైనది. మంజూరు నిబంధనలను పాటించుటలో మీరు విఫలమైనందున, ఖాతా ఎన్‌హెచ్‌బి మార్గదర్శకాల ప్రకారం **01-05-2025**న **నిరర్ధక ఆస్తిగా** వర్గీకరించడమైనది. ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై **02-05-2025** నుండి అంగీకరించిన రేటు వంతున వడ్డీతో తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది, విఫలమైనచో దిగువసంతకందారు పైన తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుటకు SARFAESI చట్టము క్రింద తగిన చర్యలు తీసుకొనుటకు ముందుకుసాగెదరు. తదుపరిగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

తేది: 08-05-2025,
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్



**లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు**
ICICI Bank — **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య | ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.) | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1. | గంధం ధాన్యలక్ష్మి/ గంధం లోకేష్ కుమార్/ LBVJW00005129243/ LBVJW00005129252 | షెడ్యూల్ : కృష్ణాజిల్లా అధికార పరిధిలోని విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట సబ్ రిజిస్ట్రార్, కానూరు గ్రామ పంచాయతీ ఏరియా, కానూరు గ్రామ పంచాయతీ కార్యాలయం, పైన పేర్కొన్న విధంగా నాకు బదిలీ చేయబడింది మరియు ఈ రోజు వరకు నా స్వంతం. తేది : 16.12.1998న కానూరు గ్రామ రీ సర్వే నం.213/4 ద్వారా ఆమోదించబడిన డిస్.నం.266/98, డో.నం.14-108, మూల్యాంకనం నం.2415 ప్రకారం స్థిరాస్తి వద్ద 246.66 చ.గ.లు. ఆర్.సి.సి. డాబా ఇల్లు సరిహద్దులు : తూర్పు : ఉయ్యూరు కృష్ణ ప్రసాద్ రెడ్డి ఆస్తి 37 అ.లు., దక్షిణం : గద్దె సుబ్బారావు ఆస్తి 60 అ.లు., పడమర : 33 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు 37 అ.లు., ఉత్తరం : ఆవిర్నేని లక్ష్మీ రాజ్యం ఆస్తి 60 అ.లు. ఈ సరిహద్దుల 246.66 చ.మీ.లు. 206.23 గ.లు. పేర్కొన్న ప్రదేశంలో నేను మీకు అమ్మిన స్థిరాస్తి సైట్ తో పాటు ఆర్.సి.సి. ఇల్లు, నాకు ఉన్న మరియు విక్రయించడానికి ఈ రోజు మీ పేరులో రాసి మరియు ఇవ్వబడిన ఈ డీడ్‌లోని అన్నీ సౌలభ్యాలు, ఐరన్, ఉడ్ మొదలైన వాటితో దానిపై ఫర్నీష్డ్, విద్యుత్ సర్వీస్, విద్యుత్ డిపాజిట్ మరియు అన్నీ సౌలభ్య హక్కులు./ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 06.05.2025 | 09.12.2024 Rs. 70,38,763.00/- | విజయవాడ |
| 2. | ధరావతు చిన్నారి/ వెంకటేశు ధరావతు/ ధరావతు వినయ్ కుమార్/ LBVJW00004906313/ LBVJW00004913173 | షెడ్యూల్ : కృష్ణాజిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియా, గొల్లపూడి గ్రామం రీ సర్వే నం.589/4 : 1వ అంశం : స్థలం వివరాలు : తూర్పు : కె.శివమ్మ ఆస్తి, దక్షిణం : ఒకటవ భాగంలో ఒకటవ వ్యక్తి ఆస్తి, పడమర : వి.వీరా రెడ్డి ఆస్తి, ఉత్తరం : 33 అ.లు. వెడల్పు రోడ్డు. ఈ సరిహద్దుల స్థలం మధ్య : 2567 చ.గ.లు. లేదా 2146.5 చ.మీ.లు. పేర్కొనబడని ఉమ్మడి హక్కులు 57.6 చ.గ.లు. లేదా 48.16 చ.మీ.లు. స్థలం మరియు 2వ అంశం నిర్మాణ వివరాలు : పై 1వ అంశంలోని మొత్తం స్థలంలో నిర్మించబడిన "సాయిరామ్ రెసిడెన్సీ" గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.జి-3 మరియు దీని సరిహద్దులు : తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల మధ్య 1062 చ.అ.లు. ఫ్లాట్ ప్లింత్ ఏరియా, 150 చ.అ.లు. సాధారణ ఏరియా తో పాటు 120 చ.అ.లు. 2 వీలర్ మరియు కార్ పార్కింగ్/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 06.05.2025 | 19.12.2024/ Rs. 39,74,388.84/- | విజయవాడ |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 09 మే, 2025, ప్రదేశం : విజయవాడ — సం. అధీకృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

# సీజన్ ముగుస్తున్నా దక్కని సాయం

- అయోమయంలో మిర్చి రైతులు
- ధర తగ్గినా కొరవడిన చేయూత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యార్డుకు తీసుకువచ్చి మిర్చిని విక్రయించే ప్రక్రియలో తొలి దశ దాదాపుగా ముగింపు దశకు వచ్చింది. వేసవి దృష్ట్యా ఈ నెల 12 నుంచి జూన్ 9 వరకు గుంటూరు మిర్చి యార్డుకు అధికారులు సెలవులు ప్రకటించారు. క్వింటాలు మిర్చి ధర రూ.11,781 కన్నా తగ్గితే కేంద్రం సాయం చేస్తుందని ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. గత నాలుగు నెలల కాలంలో రాష్ట్రంలో మిర్చి రైతులకు క్వింటాలుకు కనిష్టంగా రూ.తొమ్మిది వేలు, గరిష్టంగా రూ.13 వేలు వచ్చింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.11,781 కన్నా ధర తగ్గితే సంబంధిత తేడా సొమ్ము ఇస్తామని ప్రకటించినా ఒక్క రైతుకు కూడా సాయం అందించలేదు.

రోజుకు సగటున లక్ష టిక్కిలకు పైగా విక్రయించిన రైతుల్లో 60 శాతం మందికి రూ.10 వేల లోపు ధర లభించింది. మిగతా 40 శాతం మంది రైతులకు గరిష్టంగా రూ.13 వేల వరకు ధర లభించింది. రాష్ట్రంలో 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 4,32,500 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఎకరాకు సగటున 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఎకరాకు సగటున రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. సగటు ధర రూ.10 వేల నుంచి రూ.13 వేల వరకు వచ్చింది. పెట్టుబడిలోనే ఎకరాకు రూ.50 వేల నుంచి లక్ష వరకు నష్టం వాటిల్లింది. 2023-24 సీజన్‌లో డిసెంబరు నుంచి మే నెల వరకు 98.63 లక్షల బస్తాల మిర్చి యార్డుకు రాగా 2024 డిసెంబరు నుంచి 2025 ఏప్రిల్ 30 వరకు 1.05 కోట్ల మిర్చి బస్తాల సరుకు యార్డుకు వచ్చింది. కానీ గత ఏడాది సగటు ధర రూ.14 వేల నుంచి రూ.20 వేల వరకు ఉండగా ఈ ఏడాది రూ.9 వేలనుంచి రూ.13 వేల వరకు ఉండటంతో రైతులకు క్వింటాలుకు కనిష్టంగా రూ.ఐదు వేలు, గరిష్టంగా రూ.10 వేల వరకు నష్టం వాటిల్లింది. కానీ ప్రభుత్వం ప్రతిపాదించిన ధర రూ.11,781 కన్నా తక్కువ ధరకు వస్తే తాము ఈ ధరకు రైతుల నుంచి 25 శాతం దిగుబడులు కొంటామని ప్రభుత్వం చెప్పింది. కానీ ప్రభుత్వం రూపాయి సాయం చేయలేదు. క్వింటా మిర్చి కొనుగోలు చేయలేదు. ప్రకటించిన సాయం అందించకుండానే తొలి విడత సీజన్ ముగియడంతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రైతులు పలుమార్లు ఆందోళన చేసినా, రైతు సంఘాల వారు వినతులు వచ్చినా ప్రభుత్వం కనీసం స్పందించలేదు.

## కాకాణికి లభించని ఊరట

ప్రజాశక్తి-అమరావతి

ఎస్సి, ఎస్టి కేసుల్లో నిందితులు నేరుగా హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయవచ్చా? లేదా? అనే అంశంపై జూన్ 16న విచారణ జరుపుతామని హైకోర్టు ప్రకటించింది. ఈ విధంగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయవచ్చా? లేక ఎస్సి, ఎస్టి ప్రత్యేక కోర్టునే ఆశ్రయించాలా? అనేది తదుపరి విచారణలో తేల్చుతామని ప్రకటించింది. అప్పటి వరకు తనపై పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలన్న వైసిపి నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన వినతిని తిరస్కరించింది. నిర్దేశించిన అంశానికి విచారణ పరిమితం కావాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నాయని గుర్తు చేసింది. ఈ మేరకు జస్టిస్ కంచిరెడ్డి సురేష్‌రెడ్డి, జస్టిస్ వి. సుజాత ధర్మాసనం గురువారం ఆదేశాలిచ్చింది.

అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారంటూ నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసులు పెట్టిన ఎస్సి, ఎస్టి కేసులో కాకాణి, చిలకలూరిపేట టిడిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ పిల్లి కోటి ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట పట్టణ పోలీసులు నమోదు చేసిన ఎస్సి, ఎస్టి కేసులో మాజీ మంత్రి, వైసిపి నేత విడదల రజని, ఎస్‌ఎన్‌ఐయు నేత సంపత్ కుమార్ హత్య కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ న్యాయవాదులు కెసి కృష్ణారెడ్డి, గన్నవరం టిడిపి ఆఫీస్‌పై దాడి కేసులో మోహన్ రంగారావు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వ్యాజ్యాలు వేశారు. ఎస్సి, ఎస్టి కేసులో ముందస్తు బెయిల్ హైకోర్టు ఇవ్వవచ్చునో లేదో తేల్చాలని ఇటీవల సింగిల్ జడ్జి, ఆ కేసులను డివిజన్ బెంచ్‌కి నివేదించారు.

## నటి జత్వానీ ఫిర్యాదులో పోలీసు అధికారులకు ఊరట

ప్రజాశక్తి-అమరావతి

సినీనటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు పెట్టిన కేసులో ఐపిఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ, ఇతర పోలీసు అధికారులు హనుమంతరావు, సత్యనారాయణలకు హైకోర్టులో ఊరట లభించింది. వాళ్లపై ఉన్న కేసులో తదుపరి చర్యలను నిలిపివేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వాళ్లను విచారణ పిలవకూడదని, చార్జిషీట్ కూడా దాఖలు చేయకూడదని పోలీసులను తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ చెప్పడంతో పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను జూన్ 30కి వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. తమపై పోలీసులు పెట్టిన కేసును కొట్టేయాలంటూ టాటా, గున్నీ, హనుమంతరావు, సత్యనారాయణలు వేర్వేరుగా వేసిన వ్యాజ్యాలపై కొంతర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు.

## సజ్జల భార్గవ్‌రెడ్డి ఇతరులకు ఊరట

- ఎస్సి, ఎస్టి కేసుల్లో ఎదురుదెబ్బ

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన కేసులో వైసిపి సోషల్ మీడియా మాజీ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి సహా ఇతర సోషల్ మీడియా యాక్టివిస్టులకు హైకోర్టులో ఊరట లభించింది. బిఎన్ఎస్ సెక్షన్ 111 కింద వ్యవస్థీకృత నేరాభియోగాలపై కేసులు పెట్టడాన్ని తప్పుపట్టింది. సెక్షన్ 111 వర్తించాలంటే గత పదేళ్లలో కనీసం ఒకటికన్నా ఎక్కువ చార్జిషీట్ దాఖలు చేసి ఉండాలన్న నిబంధనను గుర్తు చేసింది. తమ ముందున్న కేసు నమోదు నాటికి వాళ్లపై ఒక్క చార్జిషీట్ దాఖలు కాలేదని చెప్పింది. కాబట్టి సెక్షన్ 111 కింద కేసు సరికాదని, బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించింది. సుప్రీంకోర్టు అర్నేష్ కుమార్ కేసులో ఇచ్చిన గైడ్‌లైన్స్ అమలు చేయాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు జస్టిస్ న్యాపతి విజయ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో సజ్జల భార్గవ్‌రెడ్డి, సిరిగిరెడ్డి అర్జున్‌రెడ్డి, తియ్యగూర సుమన్, రాహుల్ రెడ్డి, సత్తకూమార్ నాయుడు, సుగుణ శేఖర్ రావు ఇతరులపై పలు పిఎస్‌ల్లో కేసులు నమోదయ్యాయి. వీటిని సవాల్ చేసిన కేసులో న్యాయమూర్తి పైవిధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే సమయంలో ఎస్సి, ఎస్టి కేసులపై భార్గవ్‌రెడ్డి ఇతరులు వేసిన వ్యాజ్యాలను కొట్టివేశారు. ఎస్సి, ఎస్టి కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని వారికి తెలిపారు. కింది కోర్టును ఆశ్రయించేందుకు వీలుగా వారిపై రెండు వారాల పాటు పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించారు.

## పలు సమస్యలపై చంద్రబాబుకు సిపిఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కౌలు రైతుల సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని సిపిఐ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. సచివాలయంలో సిఎంను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ గురువారం కలిసి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. అకాల వర్షాల కారణంగా తడిసి రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, వర్షానికి దెబ్బతిన్న ఉద్యాన పంటలకు అందించే నష్టపరిహారాన్ని పెంచాలని కోరారు. ప్రభుత్వం త్వరలోనే అందించనున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు వర్తింపజేయాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆర్‌డిటికి విదేశీ నిధులకు సంబంధించిన అనుమతులను పునరుద్ధరించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## జెడ్ ప్లస్ భద్రత కల్పించండి ప్రాణహాని ఉంది

- హైకోర్టులో వైఎస్ జగన్ మరో పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను తిరిగి కల్పించేలా కేంద్ర, రాష్ట్రాలకు ఆదేశాలివ్వాలంటూ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. కేంద్ర భద్రతా సంస్థలైన సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్‌ఎస్‌ఓలతో భద్రత కల్పించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో తెలిపారు. తనకున్న ప్రాణహానిపై తాజాగా, స్వతంత్రంగా మదింపు చేయాలని, తనకు జెడ్ ప్లస్ భద్రతను పునరుద్ధరించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. వ్యక్తిగత భద్రతాధికారులు, జామర్లు, ఇల్లు, ఆఫీసు వద్ద భద్రత, పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనం కల్పించాలని, ఇవి కల్పించని పక్షంలో తన సొంత బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వాడుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. సిఎంగా ఉండగా జెడ్ ప్లస్ భద్రత ఉండేదని, అధికారం కోల్పోవడంతో ఆ భద్రతను అన్యాయంగా ఏకపక్షంగా కుదించారని, ప్రాణహానిని పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో తెలిపారు. అధికార కూటమి నుంచి భౌతికంగా హానిచేస్తామనే బెదిరింపులు కూడా వస్తున్నాయని చెప్పారు. ఇదే అంశంపై గతంలో వేసిన పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని, వైసిపి ఎంపీలు, సీనియర్ నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు వినతులు సమర్పించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ఫిబ్రవరిలో గుంటూరు మిర్చి యార్డ్‌లో రైతులను కలిసేందుకు వెళితే ఒక్క కానిస్టేబుల్ కూడా లేరని, శ్రీసత్యసాయి జిల్లా కుంటిమద్ది గ్రామం నుంచి తన తిరుగు ప్రయాణం సందర్భంగా తీవ్రమైన భద్రతా లోపాలను బట్టబయలయ్యాయని, హెలీప్యాడ్ వల్ల భద్రతా లోపాలు వెలుగులోకి వచ్చాయని పిటిషన్‌లో తెలిపారు. వైసిపి నేతలు, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారణ చేసే అవకాశముంది.

## యుక్త వయసు రాక ముందే లైంగిక వేధింపులు

- బాలికల పైనే అధికం
- దక్షిణాసియాలో భారత్‌దే మొదటి స్థానం
- లాన్సెట్ జర్నల్ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచంలో ప్రతి ఐదుగురు బాలికలలో ఒకరు, ప్రతి ఏడుగురు బాలురలో ఒకరు 18 సంవత్సరాల వయసు నిండకుండానే లైంగిక వేధింపులకు గురవుతున్నారు. 2023లో మన దేశంలో 30 శాతం మంది బాలికలు, 13 శాతం మంది బాలురు ఈ విధమైన లైంగిక వేధింపులకు గురయ్యారని లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ విశ్లేషణ తెలిపింది. 1990-2023 మధ్య కాలంలో 200కు పైగా దేశాలలో బాలలపై జరిగిన లైంగిక వేధింపులకు సంబంధించి ఈ అధ్యయనం అంచనాలు రూపొందించింది. బాలికలపై దక్షిణాసియాలో అధికంగా లైంగిక వేధింపులు నమోదయ్యాయని తెలిపింది. ఈ ప్రాంతానికి సంబంధించి బంగ్లాదేశ్‌లో బాలికలపై లైంగిక వేధింపులు 9.3 శాతం నమోదవగా భారత్‌లో అత్యధికంగా 30.8 శాతం రికార్డయ్యాయని వివరించింది.

అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలకు సంబంధించి సబ్-సహారన్ ఆఫ్రికాలో (సహారాకు దక్షిణంగా ఉన్న ఆఫ్రికా ఖండంలోని ప్రాంతాలు) లైంగిక వేధింపుల రేటు అధికంగా ఉన్నదని అధ్యయనంలో తేలింది. ఈ ప్రాంతంలోని జింబాబ్వేలో 8 శాతం రేటు నమోదవగా పశ్చిమ ఆఫ్రికాలోని ఐవరీ కోస్ట్‌లో అత్యధికంగా 28 శాతం రికార్డయింది.

### పరిమిత సమాచారంతోనే...

బాలలపై లైంగిక వేధింపులు అనేది తీవ్రమైన ప్రజారోగ్య, మానవ హక్కులకు సంబంధించిన అంశం. లైంగిక వేధింపులు జరిగినప్పుడు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. వారి మానసిక ఆరోగ్య పరిస్థితి కూడా దెబ్బతింటుంది. ఇలాంటి ఘటనలు జరకుండా ఉండాలంటే లైంగిక వేధింపులకు సంబంధించిన కచ్చితమైన అంచనాలు అవసరమని అధ్యయనం అభిప్రాయపడింది. అయితే ప్రస్తుతం కొన్ని పరిమిత దేశాలలో మాత్రమే సమాచారం అందుబాటులో ఉన్నదని, దానిలో కూడా సమగ్రత లోపించిందని, అంచనాలకు రావడంలో సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపింది. లైంగిక వేధింపులపై అంతర్జాతీయ అంచనాలు రూపొందించిన తొలి అధ్యయనం ఇదే కావడం గమనార్హం. అందుబాటులో ఉన్న డేటా ఆధారంగానే అందులో అంచనాలు వేయడం జరిగింది.

### అధ్యయనం ఏం చెప్పింది?

ప్రపంచవ్యాప్తంగా 2023లో వయసు-చిన్నారులపై లైంగిక హింస అనేది బాలికలలో 18.9 శాతం, బాలురలో 14.8 శాతంగా ఉన్నదని తాము అంచనా వేశామని అధ్యయన రచయితలు తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న యువతీ యువకులలో మొదటిసారి లైంగిక హింసకు గురికావడం అనేది సుమారు 70 శాతం మందిలో జరిగిందని వారు చెప్పారు. లైంగిక హింస నుండి బయటపడిన వారికి జీవితాంతం అండగా ఉండడానికి, చిన్నారులకు లైంగిక హింసకు తావు లేని బాల్యాన్ని అందించడానికి మరిన్ని సేవలు, వ్యవస్థలు అవసరమని వారు సూచించారు.

## క్యాజువల్ వర్కర్స్‌ను పనిలోకి తీసుకోవాలి

- ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ డివిజన్ (ఐఎల్‌టిడి) చీరాల బ్రాంచిలో లైన్ 2 ప్లాంట్‌లో క్యాజువల్ వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను క్లాస్ బి వర్కర్స్‌గా గుర్తించి వెంటనే పనిలోకి తీసుకోవాలని ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడలోని కార్మికశాఖ కమిషనర్‌ను గురువారం కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. చీరాల బ్రాంచి లైన్2 ప్లాంట్ పున్ణప్రారంభించినప్పుడు ఈ సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నెల రోజుల్లో వీరిని పనిలోకి తీసుకుంటామని చెప్పారని, నెలరోజులవుతున్నా ఎటువంటి ఫలితం లేదని తెలిపారు. కెవైసి పేరుతో విధులకు హాజరు కావద్దన్న కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్, సిఐటియు అనుబంధ సంఘం కార్మికులకు అండగా ఉంటుందని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో ఫెడరేషన్ అధ్యక్షులు గోసాల సుధాకర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి తదితరులు ఉన్నారు.

## జస్టిస్ పర్వతరావుకు నివాళి

ప్రజాశక్తి-అమరావతి

ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. పర్వతరావుకు హైకోర్టు నివాళులర్పించింది. చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అధ్యక్షతన న్యాయమూర్తులు గురువారం మొదటి కోర్టు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జస్టిస్ పర్వతరావు న్యాయవ్యవస్థకు అందించిన సేవలను సిజె కొనియాడారు. జస్టిస్ పర్వతరావు మరణం న్యాయవ్యవస్థకు తీరని లోటన్నారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కలిగినీడి చిదంబరం మాట్లాడుతూ జస్టిస్ పర్వతరావు సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## వాట్సప్‌కు నష్టపరిహారం చెల్లించండి

- ఇజ్రాయిల్ సంస్థకు అమెరికా కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : ఇజ్రాయిల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూపునకు అమెరికా న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ఈ గ్రూపుపై నమోదైన సైబర్ గూఢచర్యం కేసులో మెటా యాజమాన్యంలోని వాట్సప్‌కు సుమారు 168 మిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పింది. ఎన్ఎస్ఓ గ్రూపు పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగించి మెసేజింగ్ వేదికలోని వినియోగదారుల స్మార్ట్‌ఫోన్లను హ్యాక్ చేసిందంటూ 2019లో ఉత్తర కాలిఫోర్నియాలోని ఫెడరల్ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. యాప్ ద్వారా పాత్రికేయులు, న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు, ఇతరులను ఎన్ఎస్ఓ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపిస్తూ వాట్సప్ ఆ కేసు పెట్టింది.

ఎన్ఎస్ఓకు చెందిన నిఘా వ్యవస్థ ఎలా పనిచేస్తోందో విచారణలో బహిర్గతమైందని మెటా ఓ బ్లాగులో వ్యాఖ్యానించింది. పెగాసస్ స్పైవేర్ ఓ పరికరంలోని యాప్ నుండి రహస్యంగా డేటాను సేకరించి వినియోగదారులకు తెలియకుండానే ఫోన్ కెమేరా లేదా మైక్రోఫోన్‌ను రిమోట్‌గా యాక్టివేట్ చేయగలదని మెటా తెలిపింది. కేసును విచారించిన అమెరికా న్యాయస్థానం నష్టపరిహారంగా 444,719 డాలర్లు, శిక్షార్హమైన నష్టం కింద మరో 162,254,000 డాలర్లు వాట్సప్‌కు చెల్లించాలని తీర్పు చెప్పింది.

## జీవవైవిధ్యంపై అవార్డులు

- బయోడైవర్సిటీ చైర్మన్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జీవ వైవిధ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, మెంబర్ కార్యదర్శి పి రామకృష్ణ తెలిపారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఈ నెల 22న విజయవాడలో నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 'ప్రకృతితో సామరస్యం - స్థిరమైన అభివృద్ధి' అనే అంశంలో అవార్డులు, బహుమానాలు అందిస్తున్నామని తెలిపారు.

జీవవైవిధ్యంపై కృషి చేస్తున్న, ఎంపిక చేసిన వ్యక్తులకు వ్యక్తిగత విభాగంలో అవార్డులు అందిస్తామని చెప్పారు. ఈ అంశంపైనే విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, ఛాయాచిత్రాల పోటీలు కూడా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 22న జరిగే కార్యక్రమంలో స్టాళ్ల ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి కేటగిరీలో వచ్చిన వ్యాసాలను పరిశీలించి బహుమతి, మెమెంటో, సర్టిఫికెట్ అందిస్తామని పేర్కొన్నారు. గతంలో అవార్డు గ్రహీతలుగా ఎన్నికైనవారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ వివరాలను జత చేసి 2025biodiversity@gmail.com మెయిల్‌కు గానీ నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న రెయిన్‌ట్రీ పార్కులోని తమ కార్యాలయానికి గానీ ఈ నెల 13వ తేదీలోపు పంపాలని వెల్లడించారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ షారోన్ ప్రింటర్స్ తరపున యజమానురాలు : శ్రీమతి నందెపు సుభాషిణి, డి.నెం.2-191, కె.టి. రోడ్, వియస్ఆర్ కాలనీ రోడ్, జక్కంపూడి కాలనీ, గొల్లపూడి, విజయవాడ-521225, 2) శ్రీమతి నందెపు సుభాషిణి, భర్త : నందెపు బెంజిమెన్, డి.నెం.42-68-24, ప్లాట్ నెం.413, బ్లాక్ నెం.17, లూన సెంటర్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ-520015, 3) శ్రీ నందెపు బెంజిమెన్, డి.నెం.42-68-24, ప్లాట్ నెం.413, బ్లాక్ నెం.17, లూన సెంటర్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ-520015.

విషయం : బ్యాంక్ వారికి శ్రీమతి నందెపు సుభాషిణి ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద ది.10-10-2019 న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ముల ను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.27-02-2020 న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది. ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

**షెడ్యూల్ ఆస్తి**

విజయవాడ-520015, లూన సెంటర్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, ఆర్.యస్ నెం.17 పార్ట్, ప్లాట్ నెం.413, డోరు నెం.42-68-24 నందు గల 133.33 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్+2)కు సంబంధించిన యావదాస్తి. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.412 లోని ఆస్తి, పడమర: ప్లాట్ నెం.414 లోని ఆస్తి, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.396 లోని ఆస్తి.

స్థలం : విజయవాడ
తేది : 16-04-2025

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ పాద ప్రింటర్స్ తరపున యజమానురాలు : శ్రీమతి నందెపు సుభాషిణి, భర్త : నందెపు బెంజిమెన్, డి.నెం.16-25-7, బ్లాక్ నెం.28, గాంధీ నగర్, దుర్గా వాణి వీధి, విజయవాడ-520003, 2) శ్రీమతి నందెపు సుభాషిణి, డి.నెం.42-62-11, బ్లాక్ నెం.9, ప్లాట్ నెం.202, అజిత్ సింగ్ నగర్, లూన సెంటర్, విజయవాడ-520015, 3) శ్రీ నందెపు బెంజిమెన్, డి.నెం.42-62-11, బ్లాక్ నెం.9, ప్లాట్ నెం.202, అజిత్ సింగ్ నగర్, లూన సెంటర్, విజయవాడ-520015.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ నందెపు బెంజిమెన్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద ది.26-08-2018 న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ముల ను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.01-11-2019 న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది. ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు త దుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

**షెడ్యూల్ ఆస్తి**

విజయవాడ-520015, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, లూన సెంటర్, అజిత్ సింగ్ నగర్, ఆర్.యస్ నెం.17, అసెస్‌మెంట్ నెం.18737/9/4 (పాతది), 134173 (క్రొత్తది), మునిసిపల్ వార్డు నెం.21సి, బ్లాక్ నెం.9, ప్లాట్ నెం.202, డోరు నెం.42-62-11 నందు గల 133.33 చ॥గ॥లు (88.89 చ॥గ॥లు + 44.44 చ॥గ॥లు) విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.205, దక్షిణం: ప్లాట్ నెం.203, పడమర: మునిసిపల్ రోడ్డు, ఉత్తరం: పొట్లపాటి మార్తమ్మ యొక్క ఆస్తి.

స్థలం : విజయవాడ
తేది : 16-04-2025

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.



**Paper Publication**
[Substituted Service]
**FORM NO.14**
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.182 of 2017 in OA No.109 of 2015
Indian Overseas Bank, Krishna Nagar Branch, Near Old Check Post, Yanamalakuduru, Lakula Road, Krishna Nagar, Vijayawada
Versus
M/s. S D M Glass Traders

To
(CDR 1) **M/s. S D M Glass Traders, Rep. by iys Proprietor Kondaveeti Eswar Rao,** 49-16-11/51, Mahanadu Road, Nagarjuna Nagar, Vijayawada.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/109/2015** an amount of **Rs.17,32,054.23Ps. (Rupees Seventeen Lakhs Thirty Two Thousand Fifty Four And Paise Twenty Three Only)** along with pendentellite and future interest @12.50% p.a. compounded monthly rests w.e.f. 20/02/2015 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **12.02.2025** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

**Given under my hand and the seal of the Tribunal, on this date: 18.12.2024**
(B.N.S.V.S.K. Bangarraju)
Recovery Officer



కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

గన్నవరం బ్రాంచ్ (6082)
#1-183, మీ సేవ కేంద్రం ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, ఆంధ్రప్రదేశ్.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. శ్రీమతి మట్టా లీలా రాణి, భర్త: రఘురాం మట్టా, డి.నెం. 2-15, రామాలయం దగ్గర, మెయిన్ రోడ్డు, గనగరం బేతుపల్లి, ఖమ్మం-507303.
2. శ్రీమతి మట్టా లీలా రాణి, భర్త: రఘురాం మట్టా, (ఆదిత్య హైట్స్) ప్లాటినమ్ ఎంటిటీ, హెచ్. బ్లాక్, నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం. 409, చిన్నఅవుటపల్లి-521258.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, గన్నవరం బ్రాంచ్ నుండి శ్రీమతి మట్టా లీలారాణి గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు (కొనసాగుతున్న RLLR+2% జరిమానా వడ్డీ) |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160000433093 | రూ. 30,00,000/- తేది: 27.12.2021 | రూ. 25,66,010/- | 10.75% (per annum) |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 27.04.2025 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 25,66,010.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై ఆరు వేల పది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధి, జ్యూడిషియల్ గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, చిన్న అవుటపల్లి గ్రామ పంచాయితీ, చిన్న అవుటపల్లి గ్రామం, ఆర్.యస్. నెం.139/2ఎ, 139/2బి నందు APCRDA ఫైల్ నెం. RCC2-660/2014, బిపి. నెం. 111/2015 ద్వారా ఆమోదించిన ప్లాన్ ప్రకారం 14096.96 చ॥గ॥ల స్థలం. హద్దులు: తూర్పు: డొంకా & పార్క్, దక్షిణం: పొట్లూరి రాజారావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: పొట్లూరి రాజారావు, మంచినేని భవానీ & శ్రీనివాసరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం: రోడ్డు. పై హద్దులలో 14096.96 చ॥గ॥లు లేదా 11786.468 చ॥మీ॥ల స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 59 చ॥గ॥లు లేదా 49.33 చ॥మీ॥ల స్థలం.

ఐటమ్ నెం. 2: పై ఐటమ్ నెం. 1 లోని (ఆదిత్య హైట్స్) ప్లాటినమ్ ఎంటిటీ పేరున నిర్మించిన హెచ్.బ్లాక్, నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం. నాలుగు హద్దుల మధ్యలోని 983 చ॥అ॥ల ఫ్లాట్ ప్లింత్ ఏరియా, 246 చ॥అ॥ ఉమ్మడి ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని అనుషంగిక హక్కులతో. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి మట్టా లీలారాణి, భర్త: రఘురాం మట్టా.

తేది: 28.04.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**SWARNA SECURITIES LIMITED**
CIN:L52520AP1990PLC011031
Regd. Off:27-1-102, II Floor, Swarnalok Complex, Governorpet, Eluru Road, Vijayawada – 520 002, AP.Phone:+91-0866-2575928
E-Mail:swarnasecurities@rediffmail.com | Website: www.swarnasecurities.com

**35వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఎజిఎం"), ఇ-ఓటింగ్ వసతి మరియు పుస్తక ముగింపు సమాచార ప్రకటన**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల 35వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) శనివారం, 31 మే, 2025న ఉ.10.00 గం.లకు ఎం హోటల్, డోర్ నెం.54-15-3, శ్రీనగర్ కాలనీ, రింగ్ రోడ్, విజయవాడ-520008లో నిర్వహించబడును.

ఏజిఎం నోటీసు మరియు ఆ.సం.2024-25 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా ఎక్స్‌ప్లేనెటరీ స్టేట్‌మెంట్‌ను సభ్యులకు ఇమెయిల్ చేయబడినది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.swarnasecurities.comలో, సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ వెబ్‌సైట్: https://www.evotingindia. com/noticeResults.jsp మరియు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: https://www.bseindia.com లో కూడా లభించును.

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు దానిలో పేర్కొన్న రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని వర్తించు నియమాలను అనుసరించి, ఎజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయాన్ని అలాగే ఎజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ అందిస్తోంది. క్రింద ఇవ్వబడిన క్యాలెండర్ ప్రకారం సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") అందించిన రిమోట్ ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించి సభ్యులు తమ ఓట్లను వేయవచ్చు:

| | | |
|---|---|---|
| 1 | సభ్యులు ఓటు వేయడానికి కటాఫ్ తేదీ (కటాఫ్ తేదీగా నమోదుచేయబడిన సభ్యులు ఎజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేయడానికి అర్హులు) | శనివారం, 24 మే, 2025. |
| 2 | రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం | 28 మే, 2025 ఉ.09:00 గంటలకు (ఐఎస్టి) |
| 3 | రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు | 30 మే, 2025 సా.05:00 గంటలకు (ఐఎస్టి) |
| 4 | ఎజిఎం తేదీ మరియు ఆ సమయంలో ఇ-ఓటింగ్ కోసం ప్రారంభ సమయం | 31 మే 2025, ఉ.10:00 గంటలకు (ఐఎస్టి) |
| 5 | ఎజిఎం రోజు, తేదీ & సమయం | శనివారం, మే 31, 2025న ఉ.10.00 గం.లకు |
| 6 | ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారం & ఇ-ఎజిఎం కోసం సర్వీస్ ప్రొవైడర్ | సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా & లిమిటెడ్ (సిడిఎస్ఎల్) |
| 7 | ఇ-ఓటింగ్ కోసం సర్వీస్ ప్రొవైడర్ (సిడిఎస్ఎల్) వెబ్‌సైట్ | www.evotingindia.com |
| 8 | పుస్తక ముగింపు తేదీలు | 25.05.2025 నుండి 31.05.2025 వరకు (రెండు రోజులు కలుపుకొని). |
| 9 | ఇ-ఓటింగ్ సదుపాయానికి సంబంధించి ఫిర్యాదులను పరిష్కరించడానికి బాధ్యత వహించే వ్యక్తి పేరు, హోదా, ఇ-మెయిల్ ఐడి మరియు ఫోన్ నెంబరు | శ్రీ ఎం.అనిల్ కుమార్ కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్, స్వర్ణ సెక్యూరిటీస్ లిమిటెడ్, Tel: +91-0866-2575928 swarnasecurities@rediffmail.com సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్. Tel: 1800225533; email: helpdesk.evoting@cdslindia.com |

సభ్యులు తమ ఇమెయిల్ అడ్రస్‌లు, బ్యాంక్ వివరాలు మరియు మొబైల్‌నెంబర్ మొ॥నవి కంపెనీ/ఆర్‌టిఎ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో రిజిస్టర్ చేసుకోని/ నవీకరించని సభ్యులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో లేదా ఫిజికల్ విషయంలో "ఆర్తి కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("కంపెనీ యొక్కఆర్‌టిఏ")లో http:// www.aarthiconsultants.com/investors/register.php లింక్‌ని ఉపయోగించి రిజిస్టర్ చేయమని ఇందుమూలంగా అభ్యర్థించబడ్డారు. ఏజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా లేదా ఎజిఎం సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్ల(ల) వేయవచ్చును. సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్, పోలింగ్ పేపర్ ద్వారా ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్‌పై వివరణాత్మక ప్రక్రియ కోసం ఏజిఎం నోటీసును రిఫర్ చేసుకోవచ్చును.

గమనికలు:
1) ఎజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా రెండింటిని ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓటును వినియోగించుకునే సౌకర్యాన్ని కంపెనీ తన సభ్యులకు అందిస్తుంది. అన్ని వ్యాపారాలు ఏజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఎజిఎం సమయంలో ఇ-ఓటింగ్ మరియు పోలింగ్ పేపర్ ద్వారా మాత్రమే లావాదేవీలు నిర్వహించబడతాయి.
2) కటాఫ్ తేది నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహించబడే లబ్ధిదారుల యజమానుల రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే ఓటు వేయడానికి అర్హులు.
3) సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా అతని/ఆమె/వారి ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత కూడా ఎజిఎంలో పాల్గొనవచ్చు కానీ ఏజిఎంలో మళ్లీ ఓటు వేయడానికి అనుమతించబడరు.

డైరెక్టర్ల బోర్డు ఆదేశం మేరకు
స్వర్ణ సెక్యూరిటీస్ లిమిటెడ్ కోసం
సం/- మురళీ కృష్ణ
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 01889812

ప్రదేశం: విజయవాడ
తేదీ : 07-05-2025

# నిరంతర అప్రమత్తత, సన్నద్ధత అవశ్యం

- శాఖల సమన్వయంపై ప్రధాని మోడీ సమీక్ష

**న్యూఢిల్లీ :** జాతీయ భద్రతకు సంబంధించి ఇటీవల కొనసాగుతున్న పరిణామాల నేపథ్యంలో వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని, దేశ సన్నద్ధతను సమీక్షించేందుకు కేంద్ర కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశం చాలా సున్నితమైన దశలో పయనిస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా వుండడం, వ్యవస్థాగతంగా సమన్వయం, సహకారం పెంపొందించుకోవడం, స్పష్టమైన కమ్యూనికేషన్ యంత్రాంగాలు వుండాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. జాతీయ భద్రత, కార్యాచరణ సంసిద్ధత, పౌరుల భద్రతకు హామీ కల్పించడంలో కేంద్రం అచంచలమైన నిబద్ధతతో వుందని ఆయన పునరుద్ఘాటించారు. పహల్గాం ఉగ్ర దాడి అందుకు బుధవారం భారత సాయుధ బలగాలు జరిపిన ప్రతీకార దాడుల నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఇంకా కొనసాగుతున్న ఆపరేషన్ సిందూర్ కింద నిఘా కార్యకలాపాలను, సన్నద్ధతను భద్రతా సంస్థలు ఉధృతం చేశాయి. అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి తగిన విధంగా అన్ని మంత్రిత్వ శాఖలు పూర్తి సంసిద్ధంగా వున్నాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఘర్షణలకు సంబంధించి కార్యాచరణ చేపట్టాల్సిన అంశాలను మంత్రిత్వశాఖలు గుర్తించాయని ఆ ప్రకటన పేర్కొంది. ఇందుకు అనుగుణంగా వ్యవస్థాగత క్రమం కొనసాగుతోందని తెలిపింది. పౌర రక్షణ యంత్రాంగాలను బలోపేతం చేయడం, తప్పుడు సమాచారాన్ని, బూటకపు వార్తలను తిప్పికొట్టడం, కీలకమైన మౌలిక వసతులను కాపాడుకోవడంతో సహా పలు అంశాలను ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో, కిందిస్థాయి సంస్థలతో కలిసి సన్నిహిత సమన్వయంతో పనిచేయాల్సిందిగా శాఖలన్నింటికీ సూచించారు. అన్ని శాఖలు, విభాగాల మధ్య ఎలాంటి హద్దుల్లేని సహకారం వుండాల్సిన ప్రాముఖ్యతను ప్రధాని నొక్కి చెప్పారు. అప్పుడే నిర్వహణాపరమైన సంసిద్ధత కొనసాగుతుందని అన్నారు. తమ తమ శాఖలు లేదా విభాగాల పనితీరును ఎప్పటికప్పుడు కూలంకషంగా సమీక్షించుకోవాల్సిందిగా కార్యదర్శులను ఆదేశించారు. అంతర్గత కమ్యూనికేషన్ వ్యవస్థ అత్యంత బలంగా వుండాలని కోరారు. అత్యవసర సమయాల్లో అత్యంత వేగంగా ప్రతిస్పందించేలా వుండాలన్నారు. కాగా ప్రస్తుతం దేశంలో నెలకొన్న భద్రతా పరిస్థితుల నేపథ్యంలో తమ తమ ప్రణాళికల గురించి, తమ సన్నద్ధత గురించి కార్యదర్శులు కూడా వివరించారు. ఈ సమావేశానికి కేబినెట్ కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు, రక్షణ, హోం, విదేశాంగ, సమాచార, ప్రసార శాఖ, విద్యుత్, ఆరోగ్యం, టెలికమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు హాజరయ్యారు.

# రిలయన్స్ ఇండస్ట్రీస్ బరితెగింపు

- 'ఆపరేషన్ సిందూర్' పై ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తు
- ప్రజాగ్రహంతో నష్టనివారణ నాటకం

Reliance Industries Limited

**ముంబయి :** దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థ, బిజెపికి ప్రతి యేటా భారీగా విరాళాలు కుమ్మరించే రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బరితెగించింది. సైనికుల విజయోత్సవాన్ని సైతం సరుకుగా మార్చి సొమ్ము చేసుకోవాలని వినాశకర చర్యలకు పూనుకుంది. ఉగ్ర మూకలపై వీర జవాన్ల విజయగీతిక 'ఆపరేషన్ సిందూర్'పై ట్రేడ్ మార్క్ హక్కులు మంజూరు చేయాలంటూ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన జియో స్టూడియోస్ నిస్సిగ్గుగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన కంట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్ డిజైన్, ట్రేడ్ మార్క్స్‌కు ఈ నెల 7న దరఖాస్తు చేసుకుంది. ఇది కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన పారిశ్రామిక ప్రోత్సహకం, అంతర్గత వాణిజ్యం విభాగం కింద పనిచేస్తుంది. ట్రేడ్ మార్క్‌కు సంబంధించిన చట్టాల్లోని 'వస్తువులు, 'సేవలు' విభాగంలో విద్య, వినోదాత్మక (చలనచిత్రాలు..తదితరాలు) సేవల కింద రిలయన్స్ ఈ దరఖాస్తు చేసుకుంది. ఆపరేషన్ సిందూర్ గురించి సైన్యం ప్రకటన విడుదల చేసిన రోజునే దరఖాస్తు చేయడం గమనార్హం. రిలయన్స్‌తో పాటు ఢిల్లీకి చెందిన అలోక్ కొఠారి అనే న్యాయవాది, గ్రూపు కెప్టెన్ కమల్ సింగ్ అనే మాజీ ఆర్మీ అధికారి కూడా 'ఆపరేషన్ సిందూర్'పై ట్రేడ్ మార్క్‌కు దరఖాస్తు చేశారు.

దేశ వనరులను దోచుకుంటూ ఆసియాలోనే అత్యంత సంపన్నవంతుడిగా రికార్డులకెక్కిన ముఖేష్ అంబానీ డబ్బు కోసం ఎంతటి నీచానికైనా తెగిస్తాడంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రజలు దుమ్మెత్తిపోశారు. సరిహద్దు ప్రాంత ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చిగురుటాకులా వణికిపోతున్న పరిస్థితిలోనూ వారంతా సైన్యానికి సహకరిస్తుంటే ఆ త్యాగాలను సైతం సొమ్ము చేసుకోవాలనే నీచమైన వ్యాపార కుసంస్కృతి నశించాలంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ దిగొచ్చింది. నష్ట నివారణకు చర్యలు చేపట్టింది. ట్రేడ్‌మార్క్‌కు దరఖాస్తు చేయాలనే ఉద్దేశ్యమే తమకు లేదని, జూనియర్ ఉద్యోగి చేసిన తప్పిదమంటూ నష్ట నివారణ నాటకాలు ఆడింది. 'ఆపరేషన్ సిందూర్'పై ట్రేడ్‌మార్క్ దరఖాస్తును వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీకి 'ఏజెంట్‌గా ఉద్యోగి చేసే పనికి ప్రిన్సిపల్‌గా సంస్థ యజమానే బాధ్యత' అన్న సాధారణ వ్యాపార సిద్ధాంతం కూడా తెలియదా అంటూ నెటిజన్లు తప్పుబడుతున్నారు.

**తీవ్రంగా ఖండించిన సిపిఎం**

రిలయన్స్ తీరును సిపిఎం కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. పెద్ద ఎత్తున విమర్శలు, ఒత్తిళ్లు రావడంతోనే 'ఆపరేషన్ సిందూర్'పై ట్రేడ్ మార్క్ దరఖాస్తును రిలయన్స్ ఇండస్ట్రీస్ వెనక్కి తీసుకుందని పేర్కొంది. లాభాల కోసం ఇంతటి బరితెగింపు చర్యకు పాల్పడి ఆ తప్పిదాన్ని చిరుద్యోగిపైకి నెట్టేసేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని నిలదీసింది.

## పాక్ సంబంధిత కంటెంట్ తొలగించండి

- ఓటిటి ఫ్లాట్‌ఫామ్‌లకు కేంద్రం సూచన

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్‌తో ముడిపడిన కథాంశాలు, అంశాలు ఉన్న అన్ని రకాల కంటెంట్‌ను తొలగించాలని ఓటిటి ఫ్లాట్‌ఫామ్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రతా దృష్ట్యా వెబ్-సిరీస్‌లు, సినిమాలు, పాడ్‌కాస్టింగ్‌లలో పాక్ సంబంధిత కంటెంట్ నిలిపివేయాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోరింది.

## జై శంకర్‌తో సౌదీ, ఇరాన్ మంత్రుల భేటీ

**న్యూఢిల్లీ :** 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన గంటల వ్యవధిలోనే సౌదీ అరేబియా, ఇరాన్ మంత్రులు ఢిల్లీకి రావడం, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బుధవారం రాత్రే ఢిల్లీ చేరుకున్న సౌదీ అరేబియా విదేశాంగ శాఖ సహాయ మంత్రి అదెల్-జుబేదర్ గురువారం ఉదయం జైశంకర్‌తో భేటీయ్యారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని జుబేదర్‌కు వివరించినట్లు జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి కూడా జైశంకర్‌తో గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు సమావేశమయ్యారు.

## రాజీనామాకు జస్టిస్ యశ్వంత్ వర్మ నిరాకరణ

- రాష్ట్రపతి, ప్రధానికి సిజెఐ లేఖ

**న్యూఢిల్లీ :** జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా చేయటానికి నిరాకరించినట్లు అధికార వర్గాలు ధ్రువీకరించాయి. ఢిల్లీలో వర్మ అధికారిక నివాసం నుంచి నగదు రికవరీ విషయంపై రాష్ట్రపతి, ప్రధానమంత్రికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా లేఖ రాశారు. అప్పటి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి, ప్రస్తుత అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలను విచారిస్తున్న ముగ్గురు సభ్యుల కమిటీ నివేదిక , జస్టిస్ వర్మ స్పందనతో జతచేసింది. ఈ లేఖను 'ఇన్-హౌస్ ప్రొసీజర్' కింద పంపారు. కమిటీ నివేదిక ఆధారంగా, జస్టిస్ వర్మ రాజీనామా చేయాలని లేదా స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవాలని సిజెఐ సూచించారని వర్గాలు తెలిపాయి. కానీ జస్టిస్ వర్మ దానిని పూర్తిగా తిరస్కరించి, తన పదవిలో కొనసాగాలని నిర్ణయించారు. దీంతో సిజెఐ రాష్ట్రపతి, ప్రధాని మోడీకి లేఖ రాయాల్సి వచ్చిందని న్యాయ నిపుణులు తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో కూలిన హెలికాప్టర్

- ఆరుగురు మృతి
- మృతుల్లో ఎంపి లక్ష్మీనారాయణ సోదరి

**ప్రజాశక్తి - న్యూఢిల్లీ / గుంతకల్లు, హిందూపురం**

భగీరథ నది తీరాన కుప్పకూలిన హెలికాప్టర్

ఉత్తరాఖండ్‌లో గురువారం హెలికాప్టర్ కూలిన ప్రమాదంలో పైలెట్‌తో సహా ఆరుగురు మరణించారు. మృతుల్లో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారయణ సోదరి ముస్టూరు వేదవతి కుమారి (48) సహా ఐదుగురు మహిళలు ఉన్నారు. ఈ ఘోర ప్రమాదంలో వేదవతి భర్త ముస్టూరు భాస్కర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన రుషికేష్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం తెలిపిన వివరాల ప్రకారం.. ఛార్‌ధామ్ యాత్రలో భాగంగా గంగోత్రి వైపు వెళ్తున్న ప్రయివేటు హెలికాప్టర్ ఉత్తరకాశి జిల్లాలోని భాగీరథి నది సమీపాన ఉదయం 8:45 గంటలకు కూలిపోయింది. 200-250 మీటర్ల లోతైన లోయలో పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్నవారిలో ఐదుగురు మహిళలు అక్కడిక్కడే చనిపోయారు. వీరిని అనంతపురానికి చెందిన వేదవతి కుమారి (48), మహారాష్ట్రకు చెందిన విజయలక్ష్మి రెడ్డి (57), రుచి అగర్వాల్ (56), కళా చంద్రకాంత్ సోని (61), ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాధా అగర్వాల్ (79)గా గుర్తించారు. వేదవతి భర్త ముస్టూరు భాస్కర్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.

**గుంతకల్లులో విషాదఛాయలు**

వేదవతి కుమారి

వేదవతి కుమారి, భాస్కర్ స్వస్థలం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం. స్నేహితులతో కలిసి ఐదు రోజుల క్రితం వీరు ఛార్‌ధామ్ యాత్రకు వెళ్లారు. హెలికాప్టర్ ప్రమాదంలో వేదవతి కుమారి మరణించారన్న సమాచారంతో గుంతకల్లులో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. రిషికేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేదవతి భర్త భాస్కర్ త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. కాగా హెలీకాప్టర్ ప్రమాదం విషయం తెలుసుకున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఉత్తరాఖండ్‌లోని ఘటనాస్థలానికి బయల్దేరి వెళ్లారు.

## మళ్లీ వాయుసేనలోకి అజిత్ కృష్ణన్

- గగన్‌యాన్ నుంచి వెనక్కి పిలుపు

**న్యూఢిల్లీ :** గగన్‌యాన్ వ్యోమగామిగా ఎంపికైన అజిత్ కృష్ణన్‌ను భారత వాయుసేన వెనక్కి పిలిపించింది. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఆయనను తిరిగి వాయుసేనకు రప్పించడం గమనార్హం. న్యూఢిల్లీలో గురువారం జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ అజిత్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వాయుసేన నుంచి పిలుపొచ్చిందని ఆయన తెలిపారు. తన సహచర బృందాన్ని కలవడానికి తక్షణమే బయలుదేరుతున్నట్లు చెప్పారు. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం వాయుసేన నుంచి ఎంపికైన వారిలో అజిత్ కృష్ణన్ కూడా ఒకరు. వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా.. గగన్‌యాన్ యాత్రకు ఎంపికైన సంగతి తెలిసిందే. భారత్ గడ్డపై నుంచి స్వదేశీ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందం వీరే. 2027లో ఈ యాత్ర జరగనుంది. దీనికోసం అజిత్, అంగద్ ప్రస్తుతం భారత్‌లో శిక్షణ పొందుతుండగా.. శుభాంశు శుక్లా, నాయర్ అమెరికాలో శిక్షణ తీసుకుంటున్నారు. అజిత్.. 2003లో ఐఎఎఫ్‌లో చేరారు. వాయుసేనలో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా ఉన్నారు. 2900 గంటలకు పైగా పలురకాల యుద్ధ విమానాల్ని నడిపిన అనుభవం ఆయన సొంతం. ఇదిలాఉంటే.. మరో వ్యోమగామి ఈ నెల 29న శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనం కానున్నారు.

# విప్లవ వీరుల త్యాగాలను మరువలేం

- చైనా నేత జిన్‌పింగ్‌తో పుతిన్ చర్చలు

పుతిన్‌తో జిన్‌పింగ్

బోలివర్ స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న మదురో, కానెల్

**మాస్కో :** నయా నాజీవాదం, సైనికవాదానికి వ్యతిరేకంగా రష్యా, చైనాలు నిలిచాయని, రెండో ప్రపంచ యుద్ధంలో అశువులు బాసిన అనేకమంది విప్లవ వీరుల త్యాగాలను ఎన్నటికీ మర్చిపోలేమని రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. విక్టరీ డే పరేడ్ కోసం మాస్కో విచ్చేసిన చైనా అధ్యక్షులు జీ జిన్‌పింగ్‌తో గురువారం పుతిన్ చర్చలు జరిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం జరిగిన ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ 2.7 కోట్ల మందిని పోగొట్టుకుందని, చైనా 3.7 కోట్ల మందిని కోల్పోయిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ఈ విజయం సాధించామని చెప్పారు. ఫాసిజంపై సాధించిన విజయం ప్రాధాన్యతను ఈ సందర్భంగా పుతిన్ నొక్కి చెప్పారు. చారిత్రక వాస్తవాలను రష్యా, చైనాలు సమర్థిస్తాయని, నయా నాజీవాదానికి, సైనికీకరణ యొక్క ప్రస్తుత వ్యక్తీకరణలకు వ్యతిరేకంగా పోరాడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న చారిత్రక జ్ఞాపకాలను జిన్‌పింగ్ పంచుకున్నారు. వ్యూహాత్మక పొత్తు గురించి నొక్కి చెప్పారు. భారీ మూల్యాలు చెల్లించి, చైనా, రష్యా ప్రజలు ఈ మహత్తరమైన విజయాన్ని సాధించారని వ్యాఖ్యానించారు. తద్వారా ప్రపంచ శాంతికి, మానవాళి ప్రగతికి చారిత్రక సేవలందించారని కొనియాడారు.

**సైమన్ బొలీవర్‌కు వెనిజులా, క్యూబా నేతల నివాళి**

మాస్కోలో విముక్తి నేత సైమన్ బొలీవర్‌కు వెనిజులా, క్యూబా అధ్యక్షులు నికొలస్ మదురో, మిగ్యెల్ డియాజ్ కానెల్ ఘనంగా నివాళి అర్పించారు. నాజీ జర్మనీపై రష్యా సైన్యం సాధించిన విజయం 80వ వార్షికోత్సవ వేడుకలకు వారు మాస్కోకు వచ్చారు. విజయోత్సవ వేడుకల సందర్భంగా సైమన్ బొలీవర్ విగ్రహం వద్ద వెనిజులా విద్యార్థులు మదురో, డియాజ్ కానెల్‌లకు స్వాగతం పలికారు. బుధవారం ఈ ఇరువురు నేతలు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు. రష్యాతో సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై వారు చర్చలు జరిపారు. మంగళవారం రాత్రి మాస్కో వచ్చిన మదురో విమానాశ్రయం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా నాజీ ఫాసిజం, సామ్రాజ్యవాదంపై తమ ప్రజలు పోరాడుతునే వున్నారని వ్యాఖ్యానించారు.

# ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంపై నిరసనల వెల్లువ

- కొలంబియా వర్శిటీలో గ్రంథాలయ ముట్టడి
- పాలస్తీనాకు సంఘీభావంగా నినాదాల హోరు
- 75 మంది నిరసనకారుల అరెస్టు



**న్యూయార్క్ :** గాజాపై అమాయకులపై అమానవీయ దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ, దానికి అన్ని రకాల అండదండలను అందిస్తున్న అమెరికా దుర్మార్గాన్ని తప్పుబడుతూ అమెరికాలో వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తమవుతూనేవున్నాయి. కొలంబియా యూనివర్శిటీ కేంపస్‌లో బుధవారం మధ్యాహ్నం పాలస్తీనాకు సంఘీభావం తెలియజేస్తూ వర్శిటీలోని గ్రంథాలయాన్ని ముట్టడించారు. వంద మంది పైగా ఆందోళనకారులు గ్రంథాలయంలోకి లోపలికి వెళ్లి ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిరసించారు. ఇజ్రాయిల్‌కు, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో నిరసనకారులకు, యూనివర్శిటీ భద్రతా అధికారులకు ఘర్షణ చోటు చేసుకోవడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. లైబ్రరీ ప్రవేశ ద్వారం వైపునకు ఆందోళనకారులను నెట్టేస్తుండగా, జరిగిన ఘర్షణల్లో ఇద్దరు అధికారులు గాయపడ్డారు. 'పాలస్తీనాకు స్వేచ్ఛ కావాలి, నో కాప్స్, నో ఫాసిస్ట్ అమెరికా' అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ దశలో స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు న్యూయార్క్ పోలీసులు కొలబియా యూనివర్శిటీ ప్రధాన కేంపస్‌లోకి ప్రవేశించారు. దాదాపు 75మందిని అరెస్టు చేశారు. పాలస్తీనా అనుకూల నిరసనలకు కొలంబియా యూనివర్శిటీ కేంద్రంగా వుంది. గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగి, పెద్ద సంఖ్యలో అరెస్టులు చోటు చేసుకున్న తర్వాత మళ్లీ ఇంత భారీ స్థాయిలో కొలంబియా వర్శిటీలో నిరసనలు జరగడం ఇదే. ముగ్గురు అంతర్జాతీయ విద్యార్థులను అమెరికా హోం శాఖ నిర్బంధించడంపై ఈ వారం ప్రారంభంలో కొలంబియా యూనివర్శిటీ ఫ్యాకల్టీ, సిబ్బంది నిరసనలు తెలియచేశారు. నిర్బంధించిన వారందరినీ విడుదల చేసేంతవరకు ఈ నిరసనలు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. తమ విద్యా కార్యకలాపాలకు ఆటంకాలు కలిగితే సహించేది లేదని యూనివర్శిటీ తాత్కాలిక అధ్యక్షులు క్లారే షిప్‌మన్ స్పష్టం చేశారు.


**బహిరంగ ప్రకటన**
(దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 102 క్రింద)
మెసెర్స్.కనుర్తి సుజాత కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు, శ్రీమతి. కె.రాధిక క్రెడిటార్స్ దృష్టి కొరకు

| క్ర.సం. | సంబంధిత వివరాలు | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు (పిజి) పేరు | శ్రీమతి.కె. రాధిక |
| 2. | వ్యక్తిగత హామీదారు నమోదిత కార్యాలయం/ ప్రిన్సిపల్ కార్యాలయం/ నివాసం చిరునామా | నివాసం చిరునామా : హౌ.నం.2-83/4, వీధి నం.1, కాకతీయ నగర్, హబ్సిగూడ, హైదరాబాద్-500007, ఇక్కడ కూడా : డో.నం.1-97/2/భాగం, ఫ్లాట్ నం.175/భాగం, పి అండ్ టి కాలనీ, హబ్సిగూడ గ్రామం, ఉప్పల్ కలాన్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500007. |
| 3. | తీర్పు ఇచ్చే అధికారం ఉత్తర్వు వివరాలు | వ్యక్తిగత హామీదారునికి వ్యతిరేకంగా వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించడానికి ఎన్‌సిఎల్‌టి హైదరాబాద్ బెంచ్-2 ఆర్డరు తేది 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) [Case No. C.P. (IB) No. 62/95/HDB/2024] |
| 4. | ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ ప్రారంభ తేది | 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) |
| 5. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ నంబరు మరియు పేరు | కల్పన జి IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288 |
| 6. | బోర్డు తో రిజిస్టర్డ్‌గా రిసొల్యూషన్ ప్రొఫెషనల్ ఇ మెయిల్ మరియు చిరునామా | హౌ.నం.16-11-19/4, జి-1, శ్రీలక్ష్మి నిలయం, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్-500036. ఇ మెయిల్ : kalpanagonugunta1@gmail.com |
| 7. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ తో ప్రత్యుత్తరాల కొరకు ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ మెయిల్ | చిరునామా : ఫ్లాట్ నం.1209, ఎమ్ఎస్‌కెఎమ్ గ్రూప్, 11వ అంతస్తు, వాసవి ఎమ్‌పిఎమ్ గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్-500073. ఇ మెయిల్ : ipkscplpg@gmail.com |
| 8. | క్లయిమ్స్ సమర్పణ కొరకు చివరి తేది | 30 మే, 2025 |
| 9. | సంబంధిత ఫారములు ఇక్కడ అందుబాటు ఉన్నవి | వెబ్ లింక్ : https://ibbi.gov.in/en/home/downloads |

దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 100 క్రింద 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) న **శ్రీమతి.కె.రాధిక** యొక్క దివాలా తీర్మాన ప్రక్రియను ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి") తేది 22 ఏప్రిల్, 2025న ఆదేశించిందని నోటీసు ఇవ్వడమైనది.
శ్రీమతి. కె. రాధిక క్రెడిటార్స్ ఐబిబిఐ (కార్పొరేట్ డెబ్టార్స్‌కు వ్యక్తిగత హామీదారుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 లో సూచించిన విధంగా ఫారమ్ బి లో తమ క్లెయిమ్‌లను ఇమెయిల్, కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో పాటు పైన పేర్కొన్న పట్టికలోని ఎంట్రీ నంబర్ 7 ఎదురుగా ఉన్న చిరునామాకు సమర్పించాలని కోరుతున్నారు.
తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌ల రుజువులను సమర్పించడం జరిమానాలకు దారితీస్తుంది.

తేది : 09 మే, 2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- కల్పన జి., రిసొల్యూషన్ ప్రొఫెషినల్
IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288



**బహిరంగ ప్రకటన**
(దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 102 క్రింద)
మెసెర్స్.కసుర్తి సుజాత కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు, శ్రీమతి. కె.మౌనిక క్రెడిటార్స్ దృష్టి కొరకు

| క్ర.సం. | సంబంధిత వివరాలు | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు (పిజి) పేరు | శ్రీమతి.కె. మౌనిక |
| 2. | వ్యక్తిగత హామీదారు నమోదిత కార్యాలయం/ ప్రిన్సిపల్ కార్యాలయం/ నివాసం చిరునామా | నివాసం చిరునామా : హౌ.నం.2-83/4, వీధి నం.1, కాకతీయ నగర్, హబ్సిగూడ, హైదరాబాద్-500007, ఇక్కడ కూడా : డో.నం.1-97/2/భాగం, ఫ్లాట్ నం.175/భాగం, పి అండ్ టి కాలనీ, హబ్సిగూడ గ్రామం, ఉప్పల్ కలాన్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500007. |
| 3. | తీర్పు ఇచ్చే అధికారం ఉత్తర్వు వివరాలు | వ్యక్తిగత హామీదారునికి వ్యతిరేకంగా వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించడానికి ఎన్‌సిఎల్‌టి హైదరాబాద్ బెంచ్-2 ఆర్డరు తేది 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) [Case No. C.P. (IB) No. 61/95/HDB/2024] |
| 4. | ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ ప్రారంభ తేది | 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) |
| 5. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ నంబరు మరియు పేరు | కల్పన జి IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288 |
| 6. | బోర్డు తో రిజిస్టర్డ్‌గా రిసొల్యూషన్ ప్రొఫెషనల్ ఇ మెయిల్ మరియు చిరునామా | హౌ.నం.16-11-19/4, జి-1, శ్రీలక్ష్మి నిలయం, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్-500036. ఇ మెయిల్ : kalpanagonugunta1@gmail.com |
| 7. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ తో ప్రత్యుత్తరాల కొరకు ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఈ మెయిల్ | చిరునామా : ఫ్లాట్ నం.1209, ఎమ్ఎస్‌కెఎమ్ గ్రూప్, 11వ అంతస్తు, వాసవి ఎమ్‌పిఎమ్ గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్-500073. ఇ మెయిల్ : ipkscplpg@gmail.com |
| 8. | క్లయిమ్స్ సమర్పణ కొరకు చివరి తేది | 30 మే, 2025 |
| 9. | సంబంధిత ఫారములు ఇక్కడ అందుబాటు ఉన్నవి | వెబ్ లింక్ : https://ibbi.gov.in/en/home/downloads |

దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 100 క్రింద 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) న శ్రీమతి.కె.మౌనిక యొక్క దివాలా తీర్మాన ప్రక్రియను ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి") తేది 22 ఏప్రిల్, 2025న ఆదేశించిందని నోటీసు ఇవ్వడమైనది.
శ్రీమతి. కె. మౌనిక క్రెడిటార్స్ ఐబిబిఐ (కార్పొరేట్ డెబ్టార్స్‌కు వ్యక్తిగత హామీదారుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 లో సూచించిన విధంగా ఫారమ్ బి లో తమ క్లెయిమ్‌లను ఇమెయిల్, కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో పాటు పైన పేర్కొన్న పట్టికలోని ఎంట్రీ నంబర్ 7 ఎదురుగా ఉన్న చిరునామాకు సమర్పించాలని కోరుతున్నారు.
తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌ల రుజువులను సమర్పించడం జరిమానాలకు దారితీస్తుంది.

తేది : 09 మే, 2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- కల్పన జి., రిసొల్యూషన్ ప్రొఫెషినల్
IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288



**బహిరంగ ప్రకటన**
(దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 102 క్రింద)
మెసెర్స్.కసుర్తి సుజాత కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు, శ్రీ.కె.జగన్ మోహన్‌రావు క్రెడిటార్స్ దృష్టి కొరకు

| క్ర.సం. | సంబంధిత వివరాలు | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు (పిజి) పేరు | శ్రీ.కె. రాజేష్ |
| 2. | వ్యక్తిగత హామీదారు నమోదిత కార్యాలయం/ ప్రిన్సిపల్ కార్యాలయం/ నివాసం చిరునామా | నివాసం చిరునామా : హౌ.నం.2-83/4, వీధి నం.1, కాకతీయ నగర్, హబ్సిగూడ, హైదరాబాద్-500007, ఇక్కడ కూడా : డో.నం.1-97/2/భాగం, ఫ్లాట్ నం.175/భాగం, పి అండ్ టి కాలనీ, హబ్సిగూడ గ్రామం, ఉప్పల్ కలాన్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500007. |
| 3. | తీర్పు ఇచ్చే అధికారం ఉత్తర్వు వివరాలు | వ్యక్తిగత హామీదారునికి వ్యతిరేకంగా వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించడానికి ఎన్‌సిఎల్‌టి హైదరాబాద్ బెంచ్-2 ఆర్డరు తేది 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) [Case No. C.P. (IB) No. 60/95/HDB/2024] |
| 4. | ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ ప్రారంభ తేది | 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) |
| 5. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ నంబరు మరియు పేరు | కల్పన జి IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288 |
| 6. | బోర్డు తో రిజిస్టర్డ్‌గా రిసొల్యూషన్ ప్రొఫెషనల్ ఇ మెయిల్ మరియు చిరునామా | హౌ.నం.16-11-19/4, జి-1, శ్రీలక్ష్మి నిలయం, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్-500036. ఇ మెయిల్ : kalpanagonugunta1@gmail.com |
| 7. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ తో ప్రత్యుత్తరాల కొరకు ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఈ మెయిల్ | చిరునామా : ఫ్లాట్ నం.1209, ఎమ్ఎస్‌కెఎమ్ గ్రూప్, 11వ అంతస్తు, వాసవి ఎమ్‌పిఎమ్ గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్-500073. ఇ మెయిల్ : ipkscplpg@gmail.com |
| 8. | క్లయిమ్స్ సమర్పణ కొరకు చివరి తేది | 30 మే, 2025 |
| 9. | సంబంధిత ఫారములు ఇక్కడ అందుబాటు ఉన్నవి | వెబ్ లింక్ : https://ibbi.gov.in/en/home/downloads |

దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 100 క్రింద 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) న శ్రీ.కె.రాజేష్ యొక్క దివాలా తీర్మాన ప్రక్రియను ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి") తేది 22 ఏప్రిల్, 2025న ఆదేశించిందని నోటీసు ఇవ్వడమైనది.
**శ్రీ.కె.రాజేష్** క్రెడిటార్స్ ఐబిబిఐ (కార్పొరేట్ డెబ్టార్స్‌కు వ్యక్తిగత హామీదారుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 లో సూచించిన విధంగా ఫారమ్ బి లో తమ క్లెయిమ్‌లను ఇమెయిల్, కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో పాటు పైన పేర్కొన్న పట్టికలోని ఎంట్రీ నంబర్ 7 ఎదురుగా ఉన్న చిరునామాకు సమర్పించాలని కోరుతున్నారు.
తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌ల రుజువులను సమర్పించడం జరిమానాలకు దారితీస్తుంది.

తేది : 09 మే, 2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- కల్పన జి., రిసొల్యూషన్ ప్రొఫెషినల్
IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288



**బహిరంగ ప్రకటన**
(దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 102 క్రింద)
మెసెర్స్.కసుర్తి సుజాత కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు, శ్రీ.కె.జగన్ మోహన్‌రావు క్రెడిటార్స్ దృష్టి కొరకు

| క్ర.సం. | సంబంధిత వివరాలు | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు (పిజి) పేరు | శ్రీ.కె. జగన్ మోహన్‌రావు |
| 2. | వ్యక్తిగత హామీదారు నమోదిత కార్యాలయం/ ప్రిన్సిపల్ కార్యాలయం/ నివాసం చిరునామా | నివాసం చిరునామా : హౌ.నం.2-83/4, వీధి నం.1, కాకతీయ నగర్, హబ్సిగూడ, హైదరాబాద్-500007, ఇక్కడ కూడా : డో.నం.1-97/2/భాగం, ఫ్లాట్ నం.175/భాగం, పి అండ్ టి కాలనీ, హబ్సిగూడ గ్రామం, ఉప్పల్ కలాన్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500007. |
| 3. | తీర్పు ఇచ్చే అధికారం ఉత్తర్వు వివరాలు | వ్యక్తిగత హామీదారునికి వ్యతిరేకంగా వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించడానికి ఎన్‌సిఎల్‌టి హైదరాబాద్ బెంచ్-2 ఆర్డరు తేది 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) [Case No. C.P. (IB) No. 57/95/HDB/2024] |
| 4. | ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ ప్రారంభ తేది | 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) |
| 5. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ నంబరు మరియు పేరు | కల్పన జి IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288 |
| 6. | బోర్డు తో రిజిస్టర్డ్‌గా రిసొల్యూషన్ ప్రొఫెషనల్ ఇ మెయిల్ మరియు చిరునామా | హౌ.నం.16-11-19/4, జి-1, శ్రీలక్ష్మి నిలయం, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్-500036. ఇ మెయిల్ : kalpanagonugunta1@gmail.com |
| 7. | రిసొల్యూషన్ ప్రొఫెషనల్ తో ప్రత్యుత్తరాల కొరకు ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఈ మెయిల్ | చిరునామా : ఫ్లాట్ నం.1209, ఎమ్ఎస్‌కెఎమ్ గ్రూప్, 11వ అంతస్తు, వాసవి ఎమ్‌పిఎమ్ గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్-500073. ఇ మెయిల్ : ipkscplpg@gmail.com |
| 8. | క్లయిమ్స్ సమర్పణ కొరకు చివరి తేది | 30 మే, 2025 |
| 9. | సంబంధిత ఫారములు ఇక్కడ అందుబాటు ఉన్నవి | వెబ్ లింక్ : https://ibbi.gov.in/en/home/downloads |

దివాలా మరియు దివాలాకోడ్ 2016 యొక్క సెక్షన్ 100 క్రింద 22 ఏప్రిల్, 2025 (06 మే, 2025న సర్టిఫైడ్ ఆర్డరు కాపీ అందుబాటులోకి వచ్చింది) న శ్రీ.కె.జగన్ మోహనరావు యొక్క దివాలా తీర్మాన ప్రక్రియను ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి") తేది 22 ఏప్రిల్, 2025న ఆదేశించిందని నోటీసు ఇవ్వడమైనది.
**శ్రీ. కె. జగన్ మోహన్ రావు** క్రెడిటార్స్ ఐబిబిఐ (కార్పొరేట్ డెబ్టార్స్‌కు వ్యక్తిగత హామీదారుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 లో సూచించిన విధంగా ఫారమ్ బి లో తమ క్లెయిమ్‌లను ఇమెయిల్, కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో పాటు పైన పేర్కొన్న పట్టికలోని ఎంట్రీ నంబర్ 7 ఎదురుగా ఉన్న చిరునామాకు సమర్పించాలని కోరుతున్నారు.
తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌ల రుజువులను సమర్పించడం జరిమానాలకు దారితీస్తుంది.

తేది : 09 మే, 2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- కల్పన జి., రిసొల్యూషన్ ప్రొఫెషినల్
IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288

## ఎవరి టాలెంట్ వారిదే!

**తో**టపల్లి ఊరిలో రాజు, రమణ ఆరవ తరగతి చదువుతున్నారు. రాజు బాగా చదివి తరగతిలో ప్రథమ స్థానంలో ఉంటే, రమణ చదువుపై శ్రద్ధ పెట్టక చివరి స్థానంలో ఉండేవాడు. ఏ రోజు ఇచ్చిన పనిని ఆ రోజే పూర్తి చేసే రాజును ఉపాధ్యాయులు అందరూ మెచ్చుకునేవారు. రమణ మాత్రం ప్రతి రోజు ఉపాధ్యాయుల చేత తిట్లు తినేవాడు.

ఒక రోజు తరగతిలో టీచర్ పాఠం చెబుతుండగా, రాజు శ్రద్ధగా వింటున్నాడు. రమణ మాత్రం పేపర్‌పై ఏదో వ్రాస్తున్నాడు. రాజు అది చూసి 'పాఠం విను రమణ' అన్నాడు. 'మాస్టారు చెప్పేది నాకేమీ అర్థం కాదులేరా! నువ్వు విను చాలు' అని రమణ జవాబు ఇచ్చాడు. టీచర్ అది గమనించి రమణ దగ్గరికి వచ్చి చూశారు. రమణ ఒక బొమ్మను గీసాడు. అది చాలా బాగుంది.

టీచర్ రమణను దగ్గరికి తీసుకుని 'శభాష్ రమణా, అందరిలో ఈ టాలెంట్ ఉండదు. నీలో ఉంది కాని అంతకంటే చదువు ముఖ్యం. నువ్వు శ్రద్ధగా చదివితే డ్రాయింగ్ క్లాసులో నేను చేర్పిస్తాను' అని చెప్పారు. టీచర్ మాటలు రమణకు నచ్చాయి. రాజు సహాయంతో రమణ అప్పటినుండి శ్రద్ధగా చదవడం మొదలుపెట్టాడు. వేసవి సెలవుల్లో రమణను టీచర్ డ్రాయింగ్ క్లాసులకు పంపించారు. కొన్ని సంవత్సరాల తర్వాత రాజు స్కూల్ టీచరయ్యాడు.

**- బి.అఖిల, 7వ తరగతి,**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనంత సాగర్, సిద్ధిపేట జిల్లా.**

## కాకి - కోకిల

**ల**క్ష్మీపురం ఊరిలో ఒక పెద్ద మర్రి చెట్టు ఉంది. ఆ చెట్టు పైన ఒక కాకి, కోకిల ఉన్నాయి. ఒకరోజు కోకిల చెట్టుపై నుంచి కమ్మగా కూసింది. కాకి కూడా అదేవిధంగా కూయాలని ప్రయత్నించింది. కానీ కాకికి అలా కూయడం రాలేదు. కాకి ప్రయత్నం చూసి కోకిల బాగా నవ్వింది. 'నువ్వు నాలా ఎప్పటికీ కూయలేవు. ఎందుకంటే నువ్వు కాకివి. నేను కోకిలని' అని కాస్త గర్వంగా మాట్లాడింది.

మరుసటి రోజు ఒకతను గొర్రెలను, మేకలను తీసుకొని ఆ ప్రాంతానికి వచ్చాడు. సాయంత్రం అవుతుండగా కాకి, కోకిల ఉన్న చెట్టు దగ్గర విశ్రాంతి తీసుకున్నాడు. అదే సమయంలో కోకిల చక్కగా కూసింది. అది విని 'ఎలాగైనా కోకిలను తనతో తీసుకెళ్లాల'ని అతను అనుకున్నాడు. కోకిల కోసం ఓ వలని పన్నాడు. అమాయకంగా కోకిల అందులో చిక్కుకుంది. అదే సమయంలో కాకి అక్కడికి వచ్చింది. 'తనని రక్షించమ'ని కోకిల వేడుకుంది. కానీ కాకి 'నీకు ఇలా కావాల్సిందే' అని అక్కడి నుంచి వెళ్ళిపోయింది.

కాకి అలా అనడంతో కోకిల చాలా బాధపడింది. 'నా గర్వంతోనే ఇలా అయింది' అని మనసులో అనుకుంది. కాకి కూడా అక్కడి నుంచి వెళ్ళిన తర్వాత బాధపడింది. ఎలాగైనా కోకిలను రక్షించాలని తన మిగతా స్నేహితులను పిలిచి కాపాడింది. అప్పుడు కోకిల, కాకి మంచితనాన్ని గుర్తించి కాకితో స్నేహం చేసింది.

**- రాచకొండ సిరివల్లిక,**
**10వ తరగతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,**
**రామంచ, సిద్దిపేట జిల్లా.**

## బొమ్మల కొలువు



**జి. వేదశ్రీ,**
**8వ తరగతి,**
**ఎం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల,**
**మహానంది, నంద్యాల జిల్లా.**





**కె.రేయా చంద్,**
**4వ తరగతి,**
**లిటిల్ ఫ్లవర్ స్కూలు,**
**విద్యానగర్,**
**గుంటూరు జిల్లా.**

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com వాట్సాప్ : 83329 25496



**జీవన సౌరభం**

గెలవకపోవడం ఓటమి కాదు. మళ్లీ ప్రయత్నించకపోవడమే ఓటమి.

# ఉరుముతున్న యుద్ధ భయం!

**ఇప్పుడు దేశ ప్రజలు రెండు భిన్న భావోద్వేగాలకు గురవుతున్నారు. పహల్గామ్ దాడికి ప్రతిగా చేసిన 'ఆపరేషన్ సిందూర్'కి జయజయధ్వానాలు పలకడం ఒకటైతే, దేశంలో యుద్ధ మేఘాలు సృష్టిస్తున్న భయాందోళన రెండోది. ముఖ్యంగా సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడేం జరుగుతుందోనన్న భయాందోళనలు వెన్నాడుతున్నాయి.**

'**సిం**దూర్'కి ప్రతిగా ప్రత్యర్థి దేశం జనావాసాలపై దాడులు జరపటం దారుణం. వారి విచక్షణారహిత దాడికి కాశ్మీర్‌లోని కొండ ప్రాంతం పూంచ్ గ్రామం అతలాకుతలమైంది. ఆ ప్రాంతాన్ని కవర్ చేసిన ఓ అంతర్జాతీయ మీడియా ఆ దృశ్యాలను ప్రసారం చేస్తున్నప్పుడు ఓ మహిళ ఏడుస్తూ 'ఇది పెను విపత్తు' అని గట్టిగా అరవడం కనిపించింది.

కుప్పకూలిన భవనాలు, పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడిన గోడలు, దుమ్ము, ధూళితో.. రక్తంతో తడిసిన బట్టలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. 'నేను కూడబెట్టుకున్నదంతా నేలమట్టమైంది' అన్న రోదనలు అక్కడ వినిపిస్తున్నాయి. 'సిందూర్' జరిగిన గంటల వ్యవధిలోనే మే 7 బుధవారం అర్ధరాత్రి కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడి జరిగింది. ఉదయం 11:30 నిమిషాల వరకు బాంబుల మోత మోగింది. ఈ ఘటనలో 11 మంది అమాయక కాశ్మీరీ పౌరులు మరణించారు. వారిలో పిల్లలు కూడా ఉన్నారు. 40 మందికి పైగా పౌరులు గాయపడ్డారు.

ఈ దాడి గురించి పూంచ్ గ్రామ వాసి రమీజ్ చౌదరి ఇలా చెప్పారు. 'ఇప్పుడు జరిగిన దాడి 40 ఏళ్లల్లో మేము ఎప్పుడూ చూడలేదు' అని ఆయన చెబుతున్నప్పుడు భయంతో గొంతు వణికింది.

యుద్ధం తాలూకు ఈ భయానక పరిణామాలు ముందుగా కాశ్మీర్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో కనిపించాయి. అక్కడ జరిగిన బాంబు దాడులను ప్రత్యక్ష సాక్షులు ఇలా వివరించారు. 'మొదట మేము ఆ శబ్దాలను ఉరుములు అనుకున్నాం. ఆకాశం గర్జించినట్లు మాకు వినపడింది' అని పూంచ్‌లోని చందక్ గ్రామానికి చెందిన 22 ఏళ్ల అల్తాఫ్ అమీన్ చెప్పారు.

**మాకు యుద్ధం వద్దు..**

భారత్-పాక్ సరిహద్దు ప్రాంతం ఎల్‌ఓసీ నుండి పూంచ్ కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దాడి తరువాత అక్కడ రక్తం మడుగులో తడిసిన టీనేజ్ బాలుడి మృతదేహాన్ని వ్యాన్‌లో ఎక్కించడం వీడియోలో కనిపించింది. అతని ఒక చెయ్యి పూర్తిగా విరిగిపోయి ఉంది. అదే వీడియోలో విడివిడి భాగాలతో రక్తం ముద్దయిన ఓ బాలుడి శవం చూడడానికే భయంకరంగా ఉంది. బాంబు దాడిలో అతని తల పూర్తిగా ఛిద్రమైంది. ఈ పరిణామాలే ఆ ప్రజలను యుద్ధం నుండి దూరంగా ఉంచమని వేడుకుంటున్నాయి.

'మాకు బాంబు మోతలు కొత్తవి కాదు.. కానీ, 2003 కాల్పుల విరమణ తరువాత చోటుచేసుకున్న ఈ పరిణామాలు చాలా భయంకరంగా కనిపిస్తున్నాయి' అంటూ ఆ గ్రామస్తులు వేరే ప్రాంతాలకు గుంపులు గుంపులుగా తరలిపోతున్నారు.

పూంచ్ జిల్లా నుండి దాదాపు 260 కిలోమీటర్ల దూరంలో ఉత్తర కాశ్మీరంలో బారాముల్లా జిల్లా ఉంది. అక్కడి సరిహద్దు గ్రామం సలామాబాద్ ఉరి వాసులు ఈ దాడులతో భయాందోళనలకి గురై పిల్లాపాపలతో ఊరు వదిలి పోతున్నారు. పర్వత ప్రాంతమైన సలామాబాద్‌లో బాంబు దాడికి చాలా ఇళ్ల ఇంటిపైకప్పులు ఎగిరిపడ్డాయి. మంటలు ఎగిసిపడి చుట్టుపక్క గ్రామాలను కూడా శిథిలం చేశాయి. ఈ దాడితో తన ఇద్దరు కుమార్తెలతో ఊరి వదిలిపోతున్న అహ్మద్ ఇలా అన్నారు. 'మేము చాలా భయపడుతున్నాం. మేము చనిపోతామా? మాకు రక్షణ లేదా? ఎక్కడికి వెళ్లాలి. దిక్కుతోచడం లేదు' అని అతను రోదిస్తూ చెప్పాడు.

80 ఏళ్ల గులాం మహ్మద్ చోపాన్ మాట్లాడుతూ 'రాత్రి వేళ జరిగిన ఈ దాడికి తెల్లవారే సరికి ఊరు ఖాళీ అయిపోయింది. ఇప్పుడు నేను కూడా ఈ వయసులో ఇల్లు వదిలి పోవాల్సి వస్తోంది. ఇది నాకు చాలా బాధకరమైన సందర్భం. కానీ వేరే మార్గం లేదు' అని ఆ వృద్ధుడు వాపోయాడు.

కుంకుమ పువ్వు ఎక్కువగా పండే ఈ కొండ ప్రాంతం బుధవారం అర్ధరాత్రి బాంబు మోతలతో దద్దరిల్లింది. నిద్రలో ఉన్న గ్రామస్తులు పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో భయభయంగా మేల్కొన్నారు. రాత్రికి రాత్రే ఊరు దాటి పారిపోయారు' అని ఉరి వాసి మహ్మద్ చెప్పారు.

ఉరి గ్రామ నివాసి ఫరూఖ్ అహ్మద్ యుద్ధం గురించి ఇలా అన్నారు. 'యుద్ధాన్ని ఎప్పుడూ ఆహ్వానించకూడదు. ఎందుకంటే బాంబులు మీ గుర్తింపుని అడగవు. అవి అందరినీ నాశనం చేస్తాయి. యుద్ధానికి పిలుపునిచ్చే వారికి అర్ధరాత్రి నిద్రపోతున్న మీ పిల్లలపై బాంబులు పడినప్పుడు ఎలా ఉంటుందో తెలియదు' అంటూ కన్నీళ్ల పర్యంతమయ్యాడు.

## ధర్మశాలలో అర్ధాంతరంగా నిలిచిన ఐపిఎల్ మ్యాచ్

### పంజాబ్ 122/1

**ధర్మశాల:** పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరగాల్సిన ఐపిఎల్ మ్యాచ్ ఆట మధ్యలో అర్ధాంతరంగా నిలిచింది. భద్రతా కారణాలరీత్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మ్యాచ్‌ను మధ్యలోనే నిలిపివేస్తున్నట్లు ఐపిఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ధర్మశాలకు 200కి.మీ. దూరంలో జమ్మూలో పాకిస్తాన్ క్షిపణులు ప్రయోగిస్తుండడమే ఇందుకు ప్రధాన కారణంగా సమాచారం. దీంతో అక్కడ బ్లాక్ అవుట్‌గా ప్రకటించారు. వైమానిక దాడుల హెచ్చరికల దృష్ట్యా తొలుత మైదానంలోని ఫ్లడ్‌లైట్లను ఒక్కొక్కటిగా ఆపివేశారు.

ధర్మశాల స్టేడియంలో ఫ్లడ్‌లైట్లు నిలిపివేసిన దృశ్యం

చివరగా ఒక్క ఫ్లడ్‌లైట్ వెలుగు సాయంతో స్టేడియంలో ఉన్న ప్రేక్షకులందరినీ బయటకు పంపారు. ఆ తర్వాత పూర్తిగా ఫ్లడ్‌లైట్లను నిలిపివేసి మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. మ్యాచ్ నిలిచే సమయానికి పంజాబ్ కింగ్స్ జట్టు 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.

**11న పంజాబ్-ముంబయి మ్యాచ్ తరలింపు**

పంజాబ్ కింగ్స్-ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య 11న జరగాల్సిన ఐపిఎల్ మ్యాచ్ వేదికను మార్చారు. షెడ్యూల్ ప్రకారం ధర్మశాలలో జరగాల్సిన ఈ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు తరలిస్తున్నట్లు బిసిసిఐ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లాజిస్టిక్స్ కారణాల వల్ల వేదికను మార్చినట్లు పేర్కొన్నారు. గుజరాత్ క్రికెట్ సంఘం కార్యదర్శి అనిల్ పటేల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. బిసిసిఐ అభ్యర్థన మేరకు ఈ మ్యాచ్ నిర్వహణకు అంగీకరించామని తెలిపారు. ఉత్తర, పశ్చిమ నగరాల్లో ఉన్న విమానాశ్రయాలను మూసివేసిన కారణంగా ఈ మ్యాచ్‌ను తరలించినట్లు సమాచారం.

**వరుణ్ చక్రవర్తికి జరిమానా**

కోల్‌కతా నైట్ రైడర్స్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి జరిమానాకు గురయ్యాడు. అతడి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ ఐపిఎల్ కోడ్ ఉల్లంఘించడమే ఇందుకు కారణం. ఈడెన్ గార్డెన్స్‌లో చెన్నై బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను వరుణ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత బ్రెవిస్ వైపు చూస్తూ.. కుడిచేతి చూపుడు వేలిని తిప్పుతూ సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే.. అతడి చర్యను తప్పుబట్టిన రిఫరీ ఐపిఎల్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై వరుణ్ చక్రవర్తిని ప్రశ్నించగా అతడు తన నేరాన్ని అంగీకరించాడని, దాంతో, లెవల్-1 తప్పిదంగా గుర్తించిన కమిటీ వరుణ్‌పై కఠిన చర్యలు తీసుకుంది. అతడి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించడమే కాకుండా ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా కేటాయించింది.

**స్కోర్‌బోర్డు...**

**పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్:** ప్రియాన్ష్ ఆర్యా (సి)మాధవ్ తివారీ (బి)నటరాజన్ 70, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (నాటౌట్) 50, శ్రేయస్ అయ్యర్ (నాటౌట్) 0, అదనం 2. (10.1ఓవర్లలో వికెట్ నష్టానికి) 122పరుగులు. **వికెట్ల పతనం:** 1/122 **బౌలింగ్:** స్టార్క్ 2-0-21-0, ఛమీర 2-0-27-0, అక్షర్ పటేల్ 2-0-25-0, నటరాజన్ 1.1-0-4-1, కుల్దీప్ యాదవ్ 2-0-20-0, మాధవ్ తివారి 1-0-14-0.

## పాకిస్తాన్ సూపర్ లీగ్‌పై నీలి నీడలు

**లాహోర్:** పాకిస్తాన్ సూపర్ లీగ్(పిఎస్‌ఎల్)పై నీలినీడలు కమ్ముకున్నాయి. బుధవారం అర్ధరాత్రి రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో డ్రోన్ అటాక్ జరిగినట్లు సమాచారం. ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ- డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు సమాచారం. అలాగే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ఈ లీగ్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు.. భారత్-పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలాంటి సమయంలో పాకిస్తాన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూల్ ప్రకారం సాగుతుందా? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

## అలాంటి నటుడ్ని కాదు

**అ**మీర్‌ఖాన్ తన కలల ప్రాజెక్ట్ 'మహాభారతం' గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అందులో తను ఏ పాత్ర పోషించాలనుకుంటున్నారో వెల్లడించారు. 'మహాభారతం'ను తెరకెక్కించడం నా కల. దీనికోసం ఎంతో కష్టపడాలి. ఇందులో కృష్ణుడి పాత్ర నన్ను ఎంతో ప్రభావితం చేసింది. అది నాకు చాలా ఇష్టమైన పాత్ర. ఆ క్యారెక్టర్‌లో కనిపించాలనుకుంటున్నాను' అని చెప్పారు. ఇదే ఇంటర్వ్యూలో తాను నటించిన ఎన్నో సినిమాలకు రెమ్యూనరేషన్ తీసుకోలేదని అన్నారు. 'నా సినిమాలకు వచ్చే లాభాల్లో షేర్ తీసుకుంటాను. సినిమా హిట్ అయితేనే నాకు పేమెంట్ వస్తుంది. లేకపోతే ఉండదు. 'లాల్ సింగ్ చడ్డా'కు నాకు రూపాయి కూడా అందలేదు. అయినా ఆ విషయంలో బాధపడను. ఎందుకంటే ఇలా చేయడం సరైనదని నా అభిప్రాయం. సినిమా ఫ్లాప్ విషయంలో నేను కూడా బాధ్యత వహించాలి కదా అని నా ఆలోచన. 'షూటింగ్‌లో ఇన్ని రోజులు పాల్గొన్నాను కాబట్టి సినిమా ఫలితంతో నాకు సంబంధం లేదు.. నా పారితోషికం నాకు ఇవ్వండి' అని నిర్మాతలను అడగలేను. అలాంటి నటుడిని కాదు నేను' అని అమీర్ చెప్పారు.

## 'హరిహర వీరమల్లు'కు తుది మెరుగులు

**ప**వన్‌కళ్యాణ్ కథానాయకుడిగా, కథానాయికగా నిధి అగర్వాల్ నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు' జూన్ 12న విడుదల చేయటానికి చిత్ర యూనిట్ కృషిచేస్తోంది. ఇప్పటికే ఆఖరి షెడ్యూల్ లో మిగిలిపోయిన భాగాన్ని ఇటీవల విజయవాడ పరిసరాల్లో తెరకెక్కించా రు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, గ్రాఫిక్స్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈనెల 30న విడుదల చేయటానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. అయితే అదేరోజు విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్‌డమ్' విడుదల కానుంది. ఈ చిత్రాన్ని నాగవంశీతోపాటుగా త్రివిక్రమ్ బ్యానర్ నిర్మించింది. కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే వంటి విషయాలు ఎలా వచ్చాయనే విషయాన్ని పరిశీలించటానికి దర్శకుడు త్రివిక్రమ్‌కు చిత్ర యూనిట్ బాధ్యత అప్పగించినట్లుగా సమాచారం. ఆయన ఆ పనిలో బిజీగా ఉన్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఎఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఎఎం రత్నం సమర్పణలో మెగా సూర్యప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకరరావు నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం.

## డాక్టర్ బుర్రా సాయిమాధవ్‌కు 'ఆత్రేయ' పురస్కారం

**తె**లుగు సినిమా స్టార్ రైటర్ బుర్రా సాయిమాధవ్ మనసు కవి 'ఆత్రేయ రచనా పురస్కారం' అందుకున్నారు. తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో యువ కళావాహిని నిర్వహణలో ఆచార్య ఆత్రేయ 104వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ రాధా రాణి, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సిఎల్ఎన్ గాంధీ, సాహితీవేత్త పి.జ్యోతి, కళారత్న ఎస్‌వి రామారావు, యువ కళావాహిని ఉపాధ్యక్షులు ఎంఎ హమీద్, యువ కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ తదితరులు ఈ పురస్కారాన్ని డాక్టర్ బుర్రా సాయిమాధవ్‌కు అందజేశారు. తొలుత జరిగిన సభకు సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ముఖ్యఅతిథిగా తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జి.రాధారాణి మాట్లాడుతూ ఆత్రేయ మనస్సు, ప్రేమ అంశాలుగా ఎన్నో గీతాలు రాసి తెలుగు వారి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తుచేశారు. లంక లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. దర్శకుడు రాజా వన్నెంరెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. తొలుత అహో ఆంధ్ర భోజ ఆత్రేయ సినీ పాటలను సంధ్య వర్షిణి, రేవతి, పవన్ మధురంగా గానం చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68